Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 266 Issue No : 266 | శుక్రవారం Friday | ఫిబ్రవరి 20, 2026 20 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## విజన్ లక్ష్యాలకు అనుగుణంగా

# వీబీజీ రామ్‌జీ పనులు

- ఉపాధి హామీలో పెండింగ్ పనులు పూర్తి చేయండి
- వీబీజీ రామ్ జీ పథకంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వీబీజీ రామ్ జీ పథకం కింద పనులు చేపట్టేందుకు తగిన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు శ్రద్ధ పెట్టాలని సూచించారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎం ఛాంబరులో వీబీ జీ రామ్ జీ పథకంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.**



వచ్చే సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న ఈ పథకాన్ని గ్రామీణ స్థాయిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులతో అనుసంధానించాలని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి పోయిన పెండింగ్ పనులు తక్షణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వేజ్ కాంపోనెంట్ కింద రూ.4,619 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.1,962 కోట్లు వ్యయం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దేశవ్యాప్తంగా మెటీరియల్ కాంపోనెంట్ కింద వ్యయం చేసిన రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. డిమాండ్ డ్రివెన్ పథకంగా వీబీ జీ రామ్‌జీ కింద రాష్ట్రానికి అవసరమైన పనులు చేపట్టేలా కార్యాచరణ చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు, జల్ జీవన్ మిషన్ కింద మరమ్మత్తులు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు,

2 లో



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### ఐదుగురు మావోయిస్టులు మృతి

**రాయ్ పూర్ :**

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. తెలంగాణ సరిహద్దులోని దట్టమైన అటవీ ప్రాంతమైన కర్రెగుట్టలో గురువారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. మావోయిస్టు నేత దేవ్ జీ లక్ష్యంగా భద్రతా దళాలు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు కీలక నేతలు మరణించినట్లు సమాచారం.

## అట్టడుగున ఆంధ్రరాష్ట్ర

# పురోగతి

- వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు ప్రకటనలు
- రాష్ట్ర ఆదాయాలు పక్కదోవ పట్టాయి
- దోచుకో.. పంచుకో.. తినుకో
- ఇదే చంద్రబాబు విధానం అంటూ జగన్ విమర్శలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మన రాష్ట్ర పురోగతి అట్టడుగున ఉందని..కానీ వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు చంద్రబాబు చెప్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.. చంద్రబాబు ఎవరికి చెవిలో పూలు పెడుతున్నారు.. తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు. చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు పక్కదోవ పట్టాయన్నారు.. దోచుకో.. పంచుకో.. తినుకో అన్నట్లుగా టీడీపీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు.. వనరులు మొత్తం దోచేస్తున్నారన్నారు.. ఆయనకు ఒక విమానం.. దాంతో ఒక హెలికాప్టర్ ఉందని.. లోకేష్, పవన్‌కు కూడా సేమ్ అలాగే ఉన్నాయన్నారు.

వివరాలు 2లో..




## ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో పాల్గొనున్న సీఎం
- పారిశ్రామిక దిగ్గజాలస్త్రతో భేటీ కానున్న ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 కు ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు హాజరు కానున్నారు.

2 లో..



## అసెంబ్లీకి వచ్చే దమ్ము లేక... నాలుగు గోడల మధ్య డ్రామా

- హోం మంత్రి వంగలపూడి

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక ప్రజా ప్రతినిధిగా అసెంబ్లీకి వచ్చి చర్చించాల్సింది పోయి, ప్రజలను ఎదుర్కోలేక మీడియా వెనుక దాక్కుంటున్నారని ఆమె ఎద్దేవా చేశారు.

- మిగతా 2లో..

## త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం



- శాసన సభలో శుభవార్త చెప్పిన నారా లోకేశ్
- సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై చర్చిస్తామన్న మంత్రి
- తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలతో పోలిస్తే మన వద్ద వేతనాలు అధికంగా ఉన్నాయన్న మంత్రి
- సీజనల్ హాస్టల్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్న నారా లోకేశ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : త్వరలో డీఎస్సీని ప్రకటిస్తామని, అలాగే సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసన సభలో ఎమ్మెల్యేలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

2 లో



## హెరిటేజ్-ఇందాపూర్ లింకులు ప్రశ్నిస్తే తప్పా ?

- నా వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాను
- హెరిటేజ్-ఇందాపూర్ లింకుపై ప్రశ్నిస్తే ఉలుకెందుకు ?
- క్షమాపణ చెప్పాల్సింది చంద్రబాబే
- కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారు
- హెరిటేజ్-ఇందాపూర్ లింకుపై ప్రశ్నిస్తూనే ఉంటాం : మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : హెరిటేజ్ డెయిరీకీ, ఇందాపూర్ డెయిరీకి ఉన్న లింకులపై ప్రశ్నిస్తే ఉలుకెందుకని శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తన వ్యాఖ్యలపై నోటీసులిచ్చి క్షమాపణ అడుగుతున్నారని, మరి లడ్డూ నెయ్యిపై అబద్ధాలు చెప్పి కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాల్ని దెబ్బతీసినందుకు చంద్రబాబు కూడా క్షమాపణ ఎందుకు చెప్పరని బొత్స ప్రశ్నించారు. ఇది వ్యక్తిగత విషయం కాదని, ప్రజా సమస్య అని, అందుకే ఏం జరిగిందో ప్రజలకు చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. మీడియాతో మాట్లాడుతూ బొత్స సత్యనారాయణ ఇంకేమన్నారంటే..

**హెరిటేజ్-ఇందాపూర్ లింక్ పై ప్రశ్నిస్తే నోటీసులా ?**

మండలిలో అజెండా ప్రకారం కార్యకలాపాలు ముందుకు సాగాలి, బడ్జెట్ పై చర్చ జరగాలి. అదే సమయంలో లడ్డూ నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్ డెయిరీ మీద కూడా చర్చ జరగాలి. మా డిమాండ్లపై రాష్ట్ర ప్రజలే నిర్ణయించాలి. హెరిటేజ్ సంస్థ తమకు క్షమాపణలు చెప్పాలని నోటీసులు పంపింది. దేవదేవు డికి ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బ తీసిన చంద్రబాబు క్షమాపణలు చెప్పరా ?, నెయ్యిలో జంతుకొవ్వులు కలిశాయని చెప్పిన చంద్రబాబు ఇప్పటివరకూ భక్తులకు క్షమాపణలు చెప్పలేదు.

2 - పేజీలో..

## చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అంటారా?

- వైసీపీకి కనీస అవగాహన కూడా లేదు
- ఇందాపూర్,హెరిటేజ్‌కు సంబంధం లేదు... కావాలనే బద్నాం చేసే కుట్ర
- ఆర్థిక మూలాలపై దాడి చేయడం వైసీపీ ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనం
- హెరిటేజ్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం, ఆధారాలుంటే చూపాలని మండలిలో సవాలు విసిరిన మంత్రి అచ్చెన్నాయుడు
- ప్రతిరోజూ ఒకే అంశంతో వైసీపీ సభా సమయాన్ని వృథా చేస్తోంది - మంత్రి అచ్చెన్న తీవ్ర ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యవహారంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 పేజీలో..

## విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రసాదాల తయారీలో నూతన ఒరవడి

**అత్యాధునిక సాంకేతికతతో అన్నదానం, లడ్డూ పాటు అభివృద్ధి**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : కనకదుర్గమ్మ భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు మరియు రుచికరమైన అన్నప్రసాదాన్ని వేగవంతంగా అందించే లక్ష్యంతో ఇంద్రకీలాద్రిపై మార్పులకు శ్రీకారం చుట్టారు. దేవస్థానం ఈఓ వి.కె. సీనా నాయక్ పర్యవేక్షణలో మౌలిక సదుపాయాల ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) బృందం ఆలయాన్ని సందర్శించింది.

2 - పేజీలో..



ప్రజాభూమి
శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026


# సంపాదకీయం

## దూసుకు వస్తున్న ఎఐ.. అప్రమత్తతే ముఖ్యం !




ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

## విజన్ లక్ష్యాలకు అనుగుణంగా వీబీజీ రామ్ జీ పనులు

ఇతర ప్రజా భవనాల నిర్మాణం, ట్రాన్స్ పోర్టు షెడ్లు, పార్కింగ్ ప్రాంతాల అభివృద్ధి, కమ్యూనిటీ ఆస్తుల అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అలాగే నీటి భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రకృతి విపత్తులను ఎదుర్కోనేందుకు చేపట్టే పనులను కూడా ఈ పథకం కింద చేపట్టవచ్చని పేర్కొన్నారు.

## ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

ఏపీని సాంకేతిక హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో పాల్గొనున్న ముఖ్యమంత్రి అక్కడ ప్రముఖ పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్నారు. రేపు ఉదయం జైపూర్ నుంచి ఢిల్లీకి చేరుకోనున్న సీఎం భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ సమ్మిట్ వేదికకు వెళ్లనున్నారు. 9.30 గంటలకు ఏఐ యాక్సిలరేటర్స్, ఫ్యూయలింగ్ ఇండియాస్ ఎకనామిక్ గ్రోత్ అనే అంశంపై జరిగే ప్లీనరీ సెషన్‌లో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొనున్నారు. అనంతరం రాష్ట్రంలో ఏఐ మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కల్పనకు సంబంధించిన కొన్ని ఒప్పందాలు రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకోనుంది. ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఏపీలోని 10 లక్షల మంది యువతకు నైపుణ్యాలు కల్పించేలా ప్రతిష్టాత్మక ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. క్వాంటంతో పాటు ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రం ఏర్పాటు కోసం యూనిసీసీ సంస్థతోనూ ఒప్పందం జరగనుంది. ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ తోనూ రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ ఏర్పాటు కోసం ఐఐటీ మద్రాస్ కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రకటన చేయనున్నారు. అనంతరం క్వాంటెలా ఇంక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీధర్ గాంధీతోనూ ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించే రౌండ్ టేబుల్ కార్యక్రమంలో పాల్గోనున్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అనే అంశంపై నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సదస్సులో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండే తో కలిసి ముఖ్యమంత్రి చర్చించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ఏఐ సమ్మిట్ వేదిక వద్దే యునైటెడ్ కింగ్ డమ్ కు చెందిన ప్రతినిధి బృందంతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. బ్రిటన్ ఏఐ, ఆన్ లైన్ సేఫ్టీ విభాగం మంత్రి కనిష్క నారాయణ్, భారత్ లో యూకే హై కమిషనర్ లిండి కెమరాన్, వాతావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ మినిస్టర్ కౌన్సెలర్ శాలీ టేలర్ తదితరులతో ముఖ్యమంత్రి సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు అరామ్కో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ అయితుకైర్, అడోబ్ సీఈఓ శాంతనూ నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే తో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం కానున్నారు. అనంతరం ఢిల్లీ నుంచి బయల్దేరి రానున్నారు.

## త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

**ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తాం**

సమగ్రశిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి జీతాల పెంపుదలపై వచ్చే ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తామని, కేంద్రంతోను కూడా సంప్రదిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు.

శాసనసభలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడకుదిటి ఈశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్ల జీతాలు దక్షిణ భారతంలోని తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే ఏపీలోనే అత్యధికంగా ఉన్నాయని అన్నారు. గతంలో 3 నెలలకోసారి జీతాలు ఇవ్వగా, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీన వారికి జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పారు.సమగ్ర శిక్ష అనేది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ అని, ఇందులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వెల్లడించారు. అందువల్ల ఏ నిర్ణయం తీసుకున్నా కేంద్రప్రభుత్వ ఆమోదంతోనే తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**సీజన్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటాం**

కర్నూలు జిల్లాలో సీజనల్ హాస్టళ్లు పెంచాలన్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చేసిన విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, కర్నూలు జిల్లాలో అవసరమైన మేర నూటికి నూరు శాతం సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.యువగళం పాదయాత్ర సందర్భంగా ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో పర్యటించినపుడు ఆ ప్రాంతం ఎంత వెనుకబడి ఉందో ప్రత్యక్షంగా చూశానని అన్నారు. నంద్యాల, కర్నూలు పార్లమెంటు నడుమ ఎంతో వ్యత్యాసం కనిపించిందని తెలిపారు. నిన్న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో కర్నూలు పార్లమెంటు పరిధిలో వస్తున్న పరిశ్రమలకు అదనపు ఇన్సెంటివ్స్ ము కూడా ప్రజాప్రభుత్వం ఆమోదించిందని వెల్లడించారు.ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని అన్నారు. గత ఏడాది జరిగిన డీఎస్సీలో కూడా కర్నూలు జిల్లాకు ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ టీచర్ - స్టూడెంట్ రేషియో అక్కడ తక్కువగా ఉందని అన్నారు. త్వరలో మరో డీఎస్సీ ప్రకటించబోతున్నామని శుభవార్త చెప్పారు. అందులో కర్నూలు పార్లమెంటుపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని, ఆ ప్రాంతంలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు.

## హెరిటేజ్-ఇందాపూర్ లింకులు ప్రశ్నిస్తే తప్పా ?

సిట్ రిపోర్ట్ వచ్చిందంటూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ప్రెస్ మీట్ పెట్టారుగా?.. ఇప్పుడు జంతు కొవ్వు కలవలేదు కాబట్టి అలాగే ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణలు అడగండి. నేను మాట్లాడేది వాస్తవం. ఈ రోజుకీ నేను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నాను. ఇది వ్యక్తిగతం కాదు. ప్రజా సమస్య. ప్రజలకు ఏం జరిగిందో వాస్తవాలు తెలియాలి. అందుకే మండలిలో దీనిపై చర్చ జరగాలని కోరుకుంటున్నాం.

హెరిటేజ్ నెయ్యి ప్యాకెట్ మీద ఇందాపూర్ డెయిరీ పేరు కనిపిస్తుందనే నేను చెప్పాను. ఇందులో తప్పేముంది కూటమి నాయకులు ఎంత సేపూ డబ్బు గురించే మాట్లాడతారు, కానీ మేం లడ్డూకు ఉన్న పవిత్రత, కోట్లాది ప్రజలకు ఉన్న భక్తి, దాన్ని మీరు ఎలా దెబ్బతీసారన్నదే మాట్లాడుతున్నాం. మాకు హెరిటేజ్ షేర్ రేట్లు, వ్యాపారాలతో సంబంధం లేదు. ఈ ఎన్నికలకు ముందు రూ. 250-300 ఉన్న షేర్ ధర ఎన్నికల తర్వాత రూ.700కు పెరిగింది. దీనికి అవార్డులు ఇచ్చారా లేదా అన్నది మాకు అనవసరం అని స్పష్టం చేశారు.

**మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్సీ**

ఇందాపూర్ డెయిరీ, హెరిటేజ్ విషయంలో మేం రెండు విషయాలు అడుగుతున్నాం. ఒకటి శ్రీవారి లడ్డూ కల్తీ అంటూ చంద్రబాబు చేసిన ప్రకటనలు, మాటలకు ముందుగా క్షమాపణలు చెప్పాలి. భక్తుల మనోభావాలు దెబ్బతీసినందుకు క్షమాపణలు చెప్పాల్సిందే. రెండవది కల్తీ నెయ్యి సరఫరా విషయంలో హెరిటేజ్ కూ, ఇందాపూర్ డెయిరీకి ఉన్న సంబంధంపై సీబీఐ దర్యాప్తు జరగాలి. టీడీపీ హయాంలో ఈ అంశంపై జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరగాలి. రాష్ట్ర కేబినెట్ హెరిటేజ్ ఫుడ్స్ కు పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ద్వారా రూ.300 కోట్లు రాయితీగా ప్రకటించింది. 35 మందికి ఉపాధి కల్పించే హెరిటేజ్ ఫుడ్స్ కు రూ.295 రాయితీ ప్రకటనను వెనక్కి తీసుకోవాలి. లేకపోతే వైఎస్సార్సీపీ తరఫున పోరాటాలు తప్పవని హెచ్చరించారు.

ప్రజా సమస్యలు ప్రస్తావించాలి, బడ్జెట్ మీద ప్రజల అభిప్రాయాలు చెప్పాలని మండలికి వెళ్తే ఇవాళ కూడా నిరాశే మిగిలింది. ప్రభుత్వం సహకరించపోవడం వల్ల సభ ముందుకు సాగలేదు. ఆవులు, పశువుల అక్రమ రవాణా జరుగుతోందని ప్రశ్నిస్తే.. అవును, కేసులు పెట్టాం, ప్రత్యేక పహారా పెట్టామని హోంమంత్రి చెప్తున్నారు. కానీ అదంతా అబద్ధమే. క్షేత్రస్థాయిలో జరుగుతోంది వేరు. వీటి అక్రమ రవాణాపై ఎలాంటి నియంత్రణ లేదు. మెడికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా మూగజీవాల అక్రమ రవాణా సాగిపోతోంది. ఒక్క ఆర్టీవో కూడా వాహనాల్ని అడ్డుకుని కేసు పెట్టడం లేదు. ఇలా రవాణా చేయాల్సినప్పుడు ముందురోజు వెటర్నరీ డాక్టర్ ఇది పాలివ్వడం లేదు, పనికిరాదని సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో బ్రాహ్మణులకు ఇలాంటి ఆవుల్ని దానం చేసేవారు. కానీ ఇప్పుడు ఒక్క ఆవు కూడా కనిపించడం లేదు. పశ్చిమగోదావరి జిల్లా తేతలిలో లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ అనే పరిశ్రమ ఎన్నో అక్రమాలకు పాల్పడుతోంది. దీనిపై ప్రజలు నిరసనలకు దిగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోగా బాధితులపైనే ఎదురుకేసులు పెడుతోంది. బీఫ్ ఎగుమతుల్లో ఆవుమాంసం శకలాలు ఉన్నాయని వైజాగ్ లో కేసు నమోదైంది. ఇది తణుకు నుంచి ఎగుమతి అయిన మాంసంపైనే అనే అనుమానాలున్నాయి. పోలీసు, పశుసంవర్ధక, రవాణాశాఖలు ఉమ్మడిగా పనిచేస్తేనే దీనికి అడ్డుకట్ట పడుతుందని స్పష్టం చేశారు.

## అసెంబ్లీకి వచ్చే దమ్ము లేక... నాలుగు గోడల మధ్య డ్రామా

నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మూడు గంటల పాటు ఏకబిగిన అబద్ధాలు చెప్పడంలో జగన్ మోహన్ రెడ్డి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించవచ్చు. తన సొంత బ్లూ మీడియా (సాక్షి) లో పదే పదే అబద్ధాలు చూపిస్తే అవి నిజం అయిపోతాయనుకోవడం ఆయన అమాయకత్వం. పోలీసు పరిభాషలో చెప్పాలంటే ఆయనొక 'హ్యాబిచువల్ అఫెండర్' (అలవాటుగా నేరాలు చేసే వ్యక్తి) అని అర్థం. "35 ఏళ్లుగా ఎటువంటి మచ్చా లేకుండా నడుస్తున్న హెరిటేజ్ సంస్థపై జగన్ తన అక్కసును వెళ్లగక్కుతున్నారు. తిరుమల లడ్డు కల్తీ అన్న మహాపాపం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఢిల్లీ హైకోర్టు కూడా హెరిటేజ్ పై అసత్య ఆరోపణలు తొలగించాలని ఆదేశించిందన్న విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలన్నారు. "హెరిటేజ్ కన్నా రెట్టింపు పాలు సేకరించే ఇందాపూర్ డైరీని హెరిటేజ్ యూనిట్ అని జగన్ అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. హెరిటేజ్ ఎప్పుడూ ట్యాంకర్లతో నెయ్యిని సప్లై చేయదు, కేవలం కన్స్యూమర్ మార్కెటింగ్ మాత్రమే చేస్తుంది. ఇందాపూర్ నుంచి హెరిటేజ్ కేవలం చీజ్, పన్నీర్ వంటివి మాత్రమే కొనుగోలు చేస్తుంది తప్ప, నెయ్యి సరఫరాలో ఎటువంటి సంబంధం లేదు. "2015లో నెయ్యి ధరకి, ఇప్పటి ధరకి తేడా ఏంటని జగన్ ప్రశ్నిస్తున్నారు. భారతీ రెడ్డి గారిని అడగండి.. సాక్షి పేపర్ ధర అప్పట్లో ఎంత? ఇప్పుడు ఎంత? భారతీ సిమెంట్ ధర అప్పుడు ఎంత? ఇప్పుడు ఎంత? 2015లో పాల ప్యాకెట్ ధర ?19 ఉంటే, ఇప్పుడు ?40 ఉంది. పాలు ధర పెరిగినప్పుడు నెయ్యి ధర పెరగదా? పాలే లేకుండా నెయ్యి తీసే టెక్నాలజీ కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే సొంతం." "బోలే బాబా మిల్క్ ఫుడ్ ఇండస్ట్రీస్ వేరు, స్కామ్‌లో ఉన్న బోలే బాబా ఆర్గానిక్ మిల్క్ లిమిటెడ్ వేరు. కనీసం రిజిస్ట్రేషన్ నెంబర్లు, కంపెనీ స్థాపించిన సంవత్సరాలు (జ×చీ, చీ×జ కోడ్స్) చూసుకోకుండా బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారు. జగన్ రెడ్డికి 'మొహానికి మసి అంటుకుంటే అద్దాన్ని తుడుచుకుంటున్నారు' కానీ తన ముఖాన్ని తుడుచుకోవడం లేదు. ఆరు నెలలు సావాసం చేస్తే వీళ్లు వాళ్లవుతారన్నట్టు.. జగన్ రెడ్డి దగ్గర ఉండి బొత్స గారు కూడా అలాగే తయారయ్యారు. మీడియా ముందు చీజ్ ప్యాకెట్ చూపిస్తూ అది నెయ్యి అని చెప్పడం చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావట్లేదు. కనీసం ఆ రెండింటికీ తేడా తెలియని స్థితిలో ఉన్నారా?" అని ప్రశ్నించారు. బోలే బాబా పేరుతో ఉన్న రెండు కంపెనీలను ఒకటిగా చూపించి జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారు. బోలే బాబా మిల్క్ ఫుడ్ ఇండస్ట్రీస్ ఇది 2004లో స్థాపించబడింది. ఇది ఎప్పుడూ ఝణకి నెయ్యి సరఫరా చేయలేదు. బోలే బాబా ఆర్గానిక్ మిల్క్ లిమిటెడ్ ఇది 2020లో (వైసీపీ హయాంలో) స్థాపించబడింది. స్కామ్‌లో ఉన్నది, జఔ× చార్జ్ షీట్‌లో నిందితుడిగా ఉన్నది ఈ కంపెనీయే. జగన్ గారు.. కంపెనీల పేర్లు ఒకేలా ఉంటే అన్నీ ఒకటే అయిపోవు. హెరిటేజ్ ఏ ఊరిలో ఉన్నా దాని జజూ, డైరెక్టర్లు ఒకటే ఉంటారు. కానీ ఈ బోలే బాబా కంపెనీల రిజిస్ట్రేషన్ నెంబర్లు, చీ×జ కోడ్‌లు, చివరకు యజమానులు కూడా వేరు. స్కామ్ చేసిన వారు జైన్ అయితే, సరఫరా చేయని వారు అగర్వాల్స్. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి ఈ చిన్న లాజిక్, జ×చీ నెంబర్లు చూడటం తెలియకపోవడం విచారకరం. ఏదో వెంకటేశ్వర అని పేరు ఉంటే రాష్ట్రంలో ఉన్న వెంకటేశ్వర కంపెనీలన్నీ ఒకటేనా? సూట్ కేస్ కంపెనీలు నడిపే మీకు, సిస్టమాటిక్‌గా వ్యాపారం చేసే కంపెనీల విలువల గురించి ఏం తెలుస్తుంది? కేవలం ప్రజల దృష్టి మళ్లించడానికి నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం. మీరు ఏవో కాగితాలు పట్టుకుని ఆధారాలు అని గొప్పలు చెప్పుకున్నారు కదా.. అందుకే మేము ఈ క్లారిటీ ఇస్తున్నాం. నిజంగా మీకు దమ్ముంటే చర్చకు రండి, మీ అజ్ఞానాన్ని ప్రజల ముందు ఉంచుతాం.



తిరుమల లడ్డులో రసాయనాల ముద్ద కలిసింది నిజం అని సిట్ రిపోర్ట్, ఎన్.డి.డి.బి రిపోర్ట్ తేల్చి చెప్పాయి. సాక్షాత్తు మీ బాబాయి వై.వి. సుబ్బారెడ్డి గారే మీ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందని ఒప్పుకున్నారు. మరి కల్తీ జరిగిందని తెలిసినప్పుడు ఆ టెండర్లను ఎందుకు రద్దు చేయలేదు? టెండర్ నిబంధనలను ఎందుకు నీరుగార్చారు?" అని హోంమంత్రి ప్రశ్నించారు. నెయ్యి కావాలంటే పాలు ఉండాలి జగన్ రెడ్డి గారు! కానీ మీరు పాలు ప్రొక్యూర్మెంట్ అవసరం లేదనేలా టెండర్ కండిషన్లు మార్చేశారు. రూ. 250 కోట్ల టర్నోవర్ ఉండాలనే నిబంధనను రూ. 150 కోట్లకు ఎందుకు తగ్గించారు? మీ అనుకూల కంపెనీలకు దోచిపెట్టడానికే ఈ మార్పులు చేశారని స్పష్టంగా అర్థమవుతోంది. కల్తీ గురించి మాట్లాడమంటే.. హెరిటేజ్, ఇందాపూర్ అంటూ సంబంధం లేని విషయాలను లాగుతున్నారు. జగన్ రెడ్డి గారు.. ఆధారాలు లేవని పదే పదే అబద్ధాలు ఆడుతున్నారు. దమ్ముంటే ఒకసారి ూ×ు రిపోర్ట్ చదవండి. అది ఇంగ్లీష్‌లో ఉంటే ఎవరినైనా అడిగి తెలుగులో ట్రాన్స్‌లేట్ చేయించుకోండి. ?250 కోట్ల స్కామ్ జరిగిందని, రసాయనాల ముద్ద లడ్డులో కలిసిందని రిపోర్టులు క్లియర్ గా చెబుతున్నాయి. మీ బాబాయ్ వై.వి. సుబ్బారెడ్డి గారే కల్తీ జరిగిందని ఒప్పుకున్నాక కూడా మీకు ఇంకేం ఆధారాలు కావాలి?

ప్రపంచం గర్వించే బిల్ గేట్స్ మన రాష్ట్రానికి వస్తే అది మనందరికీ గర్వకారణం. కానీ మీ గ్యాంగ్ ఆ స్థాయిని మరిచిపోయి ఆయన తాగిన టీ ఖర్చు, తిన్న బిస్కట్ ఖర్చు గురించి మాట్లాడుతోంది. మీ స్థాయి ఏంటో అక్కడే అర్థమైపోయింది. టెర్రరిజాన్ని అరికట్టవచ్చు కానీ, మీలాంటి 'కల్తీ టెర్రరిస్టులను' అరికట్టడం ప్రజలకే సాధ్యం. నారా లోకేష్ తన సొంత డబ్బులతో ఫ్లైట్ టికెట్ కొనుక్కుని, తన సొంత ఖర్చులతో క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్తే మీకెందుకు అంత జలసీ? ఆయన నిన్న మ్యాచ్ చూసి, ఆ రోజు ఉదయాన్నే బిల్ గేట్స్ గారిని రిసీవ్ చేసుకుని, ఆయనతో కలిసి ఇన్నోవేషన్స్ గురించి చర్చించారు. యువ నాయకుడిగా ఆయన ఎదుగుతుంటే చూసి నేర్చుకోండి తప్ప, ఇలా బురద చల్లకండి. లోకేష్ గారికి క్రీడా స్ఫూర్తి ఉంది కాబట్టే.. వరల్డ్ కప్ సాధించిన మహిళా క్రికెటర్లను ఇంటికి పిలిచి, 2 కోట్ల నగదు, ఇంటి స్థలం, గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చి సత్కరించాం. మీరు జనాలు ఓడగొడితే ఇంట్లో కూర్చుని టీవీలో మ్యాచ్ చూస్తున్నారు, ఆయన జనాలు గెలిపిస్తే బయటకి వెళ్లి ప్రజల కోసం పని చేస్తూ సరదాగా మ్యాచ్ చూస్తున్నారు. ఆ తేడా గమనించండి. తప్పులు చేసిన వాళ్లు తమ మీద ఉన్న బురదని పది మందికి అంటించాలని చూస్తారు. జగన్ రెడ్డి గారు కూడా అదే చేస్తున్నారు. మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ధర్మం ఎప్పుడూ గెలుస్తుంది, మీ 'హ్యాబిచువల్ క్రిమినల్' మెంటాలిటీకి ప్రజలే బుద్ధి చెబుతారు. మేము చర్చకు సిద్ధమని మూడు రోజులుగా మొత్తుకుంటున్నాం. మీ వాళ్లు కౌన్సిల్ లో గొడవ చేసి బయటికి వచ్చి చర్చకు అవకాశం ఇవ్వడం లేదని డ్రామాలు ఆడుతున్నారు. అక్కడ కూర్చున్న చైర్మన్ మీ పార్టీ వ్యక్తి కాదా? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, సభకు వచ్చి మాట్లాడండి. ఆధారాలు లేకుండా థంబ్‌నైల్స్ రాజకీయాలు చేయడం మానుకోండి. మా పాలన ఎలా ఉందో ప్రజలను అడగండి. తల్లికి వందనం అందుతున్న తల్లులను అడగండి. దీపం పథకం కింద సిలిండర్లు పొందుతున్న గృహిణులను అడగండి. 16,000 ఖుూజ పోస్టులు, 5,700 కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన యువతను అడగండి. దేశంలోనే అత్యధికంగా ?4,000 పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. ఆదివారం వచ్చినా సరే ముందు రోజే పెన్షన్ అవ్వతాతల చేతిలో పెడుతున్న ప్రభుత్వం మాది. "జగన్ గారు మూడు గంటలు మాట్లాడినా అందులో ఒక్కటంటే ఒక్క నిజం కూడా లేదు. తప్పులు చేసి ఇతరులపై నెట్టేసే మీ 'హ్యాబిచువల్ క్రిమినల్' బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు మళ్ళీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అది మాకంటే మీకు బాగా తెలుసు కాబట్టే ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. ధర్మం ఎప్పుడూ గెలుస్తుందని, తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

## చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అంటారా?

హెరిటేజ్ సంస్థపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రతిష్ఠను దెబ్బతీయాలనే దురుద్దేశంతో వైసీపీ సభ్యులు ఆందోళనలు చేపడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్‌కు ఎక్కడా ఎలాంటి సంబంధం లేదని గత రెండు రోజులుగా స్పష్టంగా సమాధానం ఇచ్చినప్పటికీ, అదే అంశాన్ని మళ్లీ మళ్లీ తీసుకొచ్చి సభా సమయాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు.

**ఆధారాలుంటే చూపండి...లేదంటే బహిరంగ క్షమాపణ చెప్పాలి :** ఇందాపూర్‌కు హెరిటేజ్‌కు సంబంధం ఉందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు, ఒక్క చిన్న ఆధారం అయినా చూపించాలని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. కానీ ఆధారాలు చూపకపోగా, బయట ప్రెస్‌మీట్లు పెట్టి చీజ్ ప్యాకెట్లు చూపిస్తూ నెయ్యి ప్యాకెట్లు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. చీజ్,నెయ్యి మధ్య తేడా కూడా తెలియకుండా వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ మాట్లాడటం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఈ తప్పుడు ప్రచారంపై హెరిటేజ్ సంస్థ బొత్సకు లీగల్ నోటీసులు ఇచ్చిందని, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనకు ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఆధారాలుంటే చర్చిద్దాం, లేకపోతే అసత్య ప్రచారాన్ని ఆపాలని హెచ్చరించారు.

**ప్రభుత్వాల పేరుతో వ్యాపారాలు కాదు....హెరిటేజ్ చారిత్రాత్మక నిర్ణయం**

హెరిటేజ్ సంస్థ ప్రభుత్వాలను అడ్డం పెట్టుకుని వ్యాపార లావాదేవీలు జరపకూడదని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వాల పేరుతో డబ్బులు దోచుకునే సంస్కృతి హెరిటేజ్‌ది కాదని, గతంలో ప్రభుత్వ ధనాన్ని భారతి సిమెంట్ పేరుతో దోచుకున్న చరిత్ర వైసీపీకి మాత్రమే ఉందని తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ నేతల చర్యలు ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని, గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్‌ను ఎలా అరికట్టామో అలాగే ఇప్పుడు కూడా ప్రజల ఆర్థిక మూలాలను దెబ్బతీయా లనే ప్రయత్నాలను సహించబోమని మంత్రి అచ్చెన్నా యుడు స్పష్టం చేశారు. చీని తోటలు కట్ చేయడం, ఆస్తులు ధ్వంసం చేయడం వంటి పాత పద్ధతులే ఇప్పుడు సంస్థలపై బదనాం చేయడంగా మారాయని మండిపడ్డారు.

**సభను ఇబ్బందికి గురిచేయడం సరికాదు**

శాసనమండలిలో ప్రతిరోజూ ఒకే అంశాన్ని తీసుకొచ్చి వాయిదా తీర్మానాలతో సభను ఇబ్బందికి గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మంత్రి హెచ్చరించారు. ఆధారాలుంటే టేబుల్‌పై పెట్టండి, లేదంటే అసత్య ప్రచారం మానేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రసాదాల తయారీలో నూతన ఒరవడి

నూతనంగా నిర్మిస్తున్న అన్నదానం భవనం మరియు లడ్డూ పోటును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. నూతన కిచెన్ సెటప్, అత్యాధునిక బాయిలర్ పరికరాల ఏర్పాటుపై రూపొందించిన ప్రణాళికలను ఈ బృందం పరిశీలించింది. తమ పరిశీలన అనంతరం మూడు రోజుల్లోగా పూర్తిస్థాయి నివేదికను, ప్రణాళికలను సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఝణ బూందీ పోటు మరియు అన్నదానం బాయిలర్లకు విజయవంతంగా పరికరాలను సరఫరా చేసిన 'టెక్నాలజిక్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఆ సంస్థ డైరెక్టర్ జి. రఘునాథన్, డిజైన్ మేనేజర్ సి.హెచ్. పార్థసారధి, సేల్స్ మేనేజర్ ఎం. కోటేశ్వరరావు, మేనేజింగ్ పార్టనర్ హరి ప్రసాద్ బృందం ఈఓ వి.కె. సీనా నాయక్ గారితో భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు.

"ఈ కార్యక్రమంలో ఈఈ-1 (ఇఇ 1) కోటేశ్వరరావు, ఈఈ-2 (ఇన్‌ఛార్జ్) రవీంద్ర, డీఈఈ అశోక్ కుమార్ మరియు ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక పరికరాల ద్వారా అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదాల తయారీని మరింత వేగవంతం చేసేందుకు ఈఓ సీనా నాయక్ గారు నిరంతరం కృషి చేస్తున్నారు. త్వరలోనే ఇంద్రకీలాద్రిపై భక్తులకు మరిన్ని మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి."

## అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి



కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తాడు.. తర్వాత రోజు ఉదయాన్నే విజయవాడ వస్తారని విమర్శించారు. ప్రైవేట్ ఫ్లైట్‌లో కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తారు.. టీవీలో చూస్తే మ్యాచ్ కనిపించదా?.. నేను కూడా మ్యాచ్ టీవీలోనే చూశానన్నారు. అప్పులపై మళ్ళీ మళ్ళీ గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని.. ఎన్నిసార్లు సాక్ష్యాలు, ఆధారాలు చూపినా అదే అబద్దాలు ఆడుతున్నారన్నారు.. కుక్క తోక వంకర అన్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని తీవ్రంగా విమర్శించారు.. ప్రజలకు తెలిసిపోతుంది అని బ్జడెట్ పేపర్స్ లో అప్పుల టేబుల్ ఎత్తివేశారన్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఇక్కడ దాచిపెట్టవచ్చు కానీ ఇతర నివేదికల్లో ఏమీ చేయలేరని తెలిపారు.. ఎవరి హయాంలో ఎంత అప్పు అనేది కాగ్ విడుదల చేసిన లెక్కలు చూసినా కనిపిస్తుందని క్లియర్ గా ఉంటుందని మాజీ సీఎం జగన్ అన్నారు.. 2023-24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబాబు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు.. లెక్కలు ఎంత క్లియర్‌గా ఉన్నా చంద్రబాబు మాత్రం గ్లోబెల్స్ ప్రచారం ఆపరని.. తమకు రూ. 9 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లారని ఘోరంగా అబద్దాలు ఆడుతున్నారన్నారు? ఈ ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో చేసిన అప్పులు రూ. 3.17, 448 కోట్లు అని ఆరోపించారు.. వాస్తవాలు ఆధారాలతో కనిపిస్తున్నా బడ్జెట్ డాక్యుమెంట్స్‌తో గేమ్ ఆడుతూనే ఉంటారన్నారు..

# నిబంధనల మేరకు జర్నలిస్టులకు అక్రెడిటేషన్

**- జీవోఎంఎస్ నెం.84 ప్రకారం జిల్లాలో తొలి విడత 742 కార్డుల జారీ**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ప్రభుత్వ నిబంధనలను అనుసరించి జిల్లాలో అర్హత ప్రమాణాలున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, తొలి విడత 742 కార్డులను జారీచేసి, పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ) ఛైర్మన్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్లో కలెక్టర్ లక్ష్మీశ గురువారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు మంజూరైన అక్రెడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితి పూర్తయినందున నూతన అక్రెడిటేషన్ కార్డుల మంజూరుకు జీవోఎంఎస్



నెం.84లోని నిబంధనలు, మార్గదర్శకాల మేరకు జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్రెడిటేషన్ కార్డుల కోసం జర్నలిస్టులు చేసుకున్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తొలి విడతగా 742 అక్రెడిటేషన్ కార్డులు జారీకి డీఎంఏసీ ఆమోదం తెలిపిందన్నారు. అక్రెడిటేషన్ మంజూరైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులను పంపణీ చేస్తున్నామని 2027, డిసెంబర్ వరకు అమల్లో ఉంటాయన్నారు. ప్రతి దరఖాస్తును నిష్పాక్షికంగా పారదర్శకంగా పరిశీలించి, అర్హత ఉన్న వారికి కార్డులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరలోనే తదుపరి విడతలో కార్డులు జారీచేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమైందన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వ యంత్రాంగానికి సూచనలు సలహాలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో పారదర్శకమైన సేవలు అందించడంలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో డీఐపీఆర్వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ఆడియో విజువల్ పర్యవేక్షకులు వి.వి.ప్రసాద్, డీమ్యాక్ సభ్యులు, ఉప కార్మిక కమిషనర్ జి.ధనలక్ష్మి, పి.నాగమల్లేశ్వరరావు, కలిమిశ్రీ, యామినేని వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు



## కృష్ణారావుపాలెం సేంద్రియ మేళాకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఈ నెల 21న ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో భారీస్థాయిలో జిల్లాస్థాయి సేంద్రియ మేళా నిర్వహించనున్నామని.. ఈ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు.గురువారం జేసీ ఇలక్కియ.. తిరువూరు ఆర్డీవో కె.మాధురితో కలిసి మేళా జరిగే ప్రాంతంలో ఏర్పాట్లపై సమన్వయ శాఖల అధికారులు, భాగస్వామ్య పక్షాలతో సమావేశమయ్యారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, స్టాళ్ల ఏర్పాటు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన తదితరాలకు చేస్తున్న ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సేంద్రియ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సేంద్రియ సాగుపై రైతులకు సామర్థ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పాదితాలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ రైతులు, వినియోగదారులు, సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం వై.శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ మేళాకు పెద్దఎత్తున తరలిరండి

**- రైతులు, ఔత్సాహికులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి**
**- ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో సమష్టిగా భాగస్వాములవుదాం**
**- ఇటు రైతులు, అటు వినియోగదారులకు మేలు జరిగేలా ప్రభుత్వం కృషి**
**- రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఈ నెల 21న ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారీస్థాయి సేంద్రియ మేళాకు రైతులు, ప్రకృతి వ్యవసాయ ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావాలని.. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ పిలుపునిచ్చారు. శనివారం ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సేంద్రియ మేళా నిర్వహించనున్న నేపథ్యంలో ఇందుకు చేస్తున్న ఏర్పాట్లను గురువారం రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్.. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి సేంద్రియ సాగుకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని.. ఈ నేపథ్యంలో ప్రకృతిసాగులో రాష్ట్రాన్ని నెం.1గా నిలిపేందుకు, ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదామన్నారు. చిన్నసన్నకారు రైతులకు ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించి, సుస్థిర ఆదాయం వచ్చేలా చేయిపట్టి నడిపించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ మేళా సరికొత్త మైలురాయని పేర్కొన్నారు. తిరువూరు, మైలవరం నియోజకవర్గ ప్రజలు ఈ మేళాకు రావాలని సూచించారు. సేంద్రియ సాగుకు ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, అధిక దిగుబడులు సాధించేందుకు మెళకువలు.. ఇలా వివిధ అంశాలపై ఈ మేళాలో అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. అదేవిధంగా రైతులు తాము పండించిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర లభించేందుకు ఉన్న వేదికలు, మార్కెటింగ్ లింకేజీలపై అవగాహన కల్పించేందుకు అందరికీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు ఈ నెల 22న ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సేంద్రియ సాగును వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ లక్ష్మీశగారు మంచి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ అన్నారు.కార్యక్రమంలో డీపీఎం వై.శంకర్ నాయక్, స్థానిక అధికారులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ లో రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం

**వన్ టౌన్ సీఐ ఎం.నాగ దుర్గా రావు**

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ
మద్యం సేవించి వాహనాలునడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని, ఇలాంటి వారికి భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని కాకినాడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం .నాగ దుర్గా రావు గురువారం హెచ్చరించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు వన్ టౌన్ పరిధిలో రోడ్డు యాక్సిడెంట్లను తగ్గించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించి ఆరుగురు వ్యక్తులు పై కేస్ నమోదు నమోదు చేస్తున్నట్లు వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వారిని ఒకటవ ఎస్ జె ఎస్ సి ఎం కోర్టు ఆరుగురు పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు శిక్ష విధించడం అయ్యింది . ఇద్దరు వ్యక్తులకు 10 వేల రూపాయలు చొప్పున 20 వేల రూపాయలు వంతున జరిమానా విధించగా నలుగురికి రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం తమకే కాకుండా, ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని, ఇది ఒక సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్తపడాలి లని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న హైవే రోడ్డు క్రాసింగ్ పాయింటును క్లోజ్ చేయించిన పోలీస్



ప్రజాభూమి ప్రతినిధి అన్నవరం
కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఉత్తర్వుల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డి. శ్రీహరి రాజు సూచనలతో ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు అన్నవరం ఎస్ఐ శ్రీ హరి బాబు ల నేపథ్యంలో నేషనల్ హైవే 16 పై కత్తిపూడి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద అనధికారికంగా రోడ్డు క్రాసింగ్ పాయింట్ ఉండుట కారణంగా ఒక సంవత్సర కాలం లో నాలుగు యాక్సిడెంట్లు జరిగాయన్నారు . దీని లో మూడు మరణాలు మరియు ఇద్దరికీ గాయాలు తగలడం జరిగిందని తెలిపారు. దీనిని గుర్తించిన కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆ యొక్క రోడ్డు క్రాసింగ్ పాయింట్ ను గురువారం మూసివేయడం జరిగిందని ప్రతిపాడు సిఐ బి సూర్య అప్పారావు చెప్పారు. కాబట్టి ప్రజలందరికీ పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా అనధికారికంగా హైవేను క్రాసింగ్ చేయొద్దని దాని వలన ఎక్కువ ప్రమాదాలు జరుగు చున్నయని అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు విజ్ఞప్తి చేశారు.




# ఆశయ సాధన వైపు సాగిపోండి..




**- రైజ్ ఆసరాతో ఆర్థిక సాధికారత దిశగా దూసుకెళ్లండి**
**- ఔత్సాహిక మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఆర్థిక సాధికారతను సొంతం చేసు కుంటూ మహిళలు తమ కుటుం బాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు రైజ్ ఆసరాతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్) ఆధ్వ ర్యంలో రవాణా శాఖ సహకారంతో ఔత్సాహిక మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్ర మాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఇప్పటికే రవాణా శాఖ నుంచి లెర్నింగ్ లైసెన్సు పొం దిన మహిళలకు భవిష్యత్తులో సు స్థిర జీవనోపాధికి వీలుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మా ట్లాడుతూ మహిళలకు పూర్తిస్థా యిలో డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం జరుగు తుంద ని.. లైసెన్సు పొందిన అనంతరం ప్రభుత్వ పథకాలను అను సంధానం చేస్తూ వాహ నాలు సమకూర్చుకునేందుకు చేయూతనివ్వనున్నట్లు తెలిపారు. రైజ్ కేంద్రం ద్వారా నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు మార్గదర్శిగా నిలుస్తోంద న్నారు. స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలనుకునే మహిళలకు సరైన మార్గనిర్దేశంతో పాటు శిక్షణ, మార్కెటింగ్ సహకారం అందిస్తూ వారి ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు రైజ్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏ.ఎన్.వి. నాంచారరావు, ఆర్టీవో ప్రవీణ్, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస రావు, మేనేజర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# ఏవి జిసి - ఎక్స్ ఆర్ సమ్మిట్ 2026 విజయవంతంగా ముగింపు

**ఆర్ టి ఐ హెచ్ ద్వారా సృజనాత్మక గుర్తింపు - తగిన ప్రోత్సాహం**
**యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు**
**సృజనాత్మక యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాల**
**కలెక్టర్ కీర్తి చేకూరి**

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
రతన్ టాటా ఇన్నోవాషన్ హబ్ ( ఆర్.టి.ఐ హెచ్) ఆధ్వర్యంలో ఏపీ విఏజీఏ సంయుక్త సహకారంతో ఫిబ్రవరి 18, 19 తేదీలలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన AVGC–XR సమ్మిట్ 2026 గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ సంద ర్భం గా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ,



యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ మరియు ఎక్స్టెండెడ్ రియాలిటీ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపై చర్చించుకునే అవకాశాన్ని ఈ సమ్మిట్ కల్పించిందన్నారు. ఏవీజీసీ –ఎక్స్ ఆర్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. యువత తమ సృజనాత్మకతను పెంపొందించుకుని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అలవరుచుకోవాలని సూచించారు. ఉద్యోగా లను కోరుకునేవారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే వారిగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించేం దుకు సిద్ధంగా తాము ఉన్నామని తెలిపారు. యువతలో నైపుణ్యం గుర్తించి, నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించే దిశలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాజమహేంద్రవరం హబ్ కీలకం గా నిలనున్నట్లు పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ , రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ డైరెక్టర్ వై. మేఘ




స్వరూప్ మాట్లాడుతూ యువత తమ వినూత్న ఆలోచనలను కార్య రూపంలోకి తీసుకురావడానికి ఆర్ టి ఐ హెచ్ వంటి వేదిక లను వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాలు మేరకు ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంతో ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు వ్యాపార వేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఆర్.కే. రామచంద్ర విద్యార్థులు విద్యను నైపుణ్యాలతో అనుసంధానించి ఆధునిక సాంకేతిక రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండవ రోజు నిర్వహించిన సాంకేతిక సద స్సుల్లో పరిశ్రమ నిపుణులు , వి ఎఫ్ ఎక్స్ ఫిల్మ్ మేకింగ్,ఏ ఆర్ , వి.ఆర్, ఎక్స్ ఆర్ సాంకేతికతలపై సమగ్ర అవగాహన కల్పించారు. క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అంద జేయగా, కార్యక్రమం ఉత్సా హభరిత వాతావరణంలో ముగి సింది.ఈ సమ్మిట్ ద్వారా పాల్గొన్న విద్యార్థుల్లో సృజ నా త్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు ఉపాధి అవకాశాలపై కొత్త ఉత్సాహం నెలకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ హెచ్ హెడ్ ఇన్‌క్యుబేషన్ కామన చంద్ర ప్రకాష్, హెడ్ ల్యాబొరేటరీ,టెస్టింగ్ డా. జి. సౌజన్య, ఏపీ వి ఏ జి ఏ అధ్యక్షులు బాల బాలాజీ రుద్ర, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, సెక్రటరీ మేఘన తిరుమల శెట్టి, దేవ్ గాంధీ, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఆర్.కే. రామచంద్ర, ఇన్‌క్యుబేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డా. బేబీ నిర్మల, వివిధ కళాశాలల విద్యార్థులు మరియు పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ.



ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమాల అమలులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి చెత్త సేకరణను మరింత బలోపేతం చేసేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో (ఎలక్ట్రిక్ ఆటోలు) ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని, కాలుష్య నియంత్రణకు కూడా ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మ శ్రీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ఎలక్ట్రికల్ ఆటోలు ప్రవేశపెట్టడం ద్వారా చెత్త సేకరణ వేగంగా, సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి కుటుంబం తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మం గ్రామాల్లో ఆరోగ్యకర వాతావరణాన్ని ఏర్పరచేందుకు తోడ్పడుతుందని అన్నారు. అధికారులు వివరించినట్లు, ఏలూరు జిల్లాలో మొత్తం 7 గ్రామ పంచాయతీలకు ఎలక్ట్రికల్ ఆటోలు అందించడం జరిగింది. వీటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ఇంటికి చెత్త సేకర ణను క్రమబద్ధంగా నిర్వహించనున్నారు. ఈ ఎలక్ట్రికల్ ఆటోల ద్వారా గ్రామాల్లో చెత్త సేకరణ వ్యవస్థ మెరుగుపడటంతో పాటు, పొగ కాలుష్యం తగ్గడం, ఇంధన వినియోగం తగ్గడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు వంటి ప్రయోజనాలు కలుగుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాలు
## మహిళలు-చిన్నారులపై నేరాల నివారణపై అవగాహన




**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సైబర్ మోసాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, బాలల లైంగిక దాడుల నివారణ చట్టం, అత్యవసర సహాయ సంఖ్య 112పై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ ఫోన్ కాల్‌లు, సందేశాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు ఇతరులకు ఇవ్వకూడదని సూచించారు. అనుమానం వచ్చిన వెంటనే 112కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వేదాంతం యామిని మాట్లాడుతూ విద్యార్థుల్లో జాగ్రత్త భావన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆగిరిపల్లి మండల అధ్యక్షుడు ఎన్. వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల వీక్షణతో విద్యార్థుల్లో అవగాహన పెంపు



**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి, నూజివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అసెంబ్లీ సమావేశాల వీక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలల సమస్యలను తెలుసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలను వీక్షించడం ద్వారా ప్రజాస్వామ్యంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. అడవినెక్కలం పాఠశాలకు కాంపౌండ్ గోడ, ఎం.సూరవరం పాఠశాల ప్రాంగణం సమతలీకరణకు నిధులు, శోభనాపురం పాఠశాలకు శారీరక విద్యా ఉపాధ్యాయుని నియామకానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొవ్వలి ఆనంద్ కుమార్, మక్కే వేణుగోపాలరావు సహా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర కమిషనర్ భాను ప్రతాప్

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



నగరంలోని అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఇబ్బందులేమైనా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇండోర్ స్టేడియం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, ఆహారం నాణ్యత, రుచి, పరిమాణం, పరిశుభ్రత వంటి అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. చాలా మంది లబ్ధిదారులు భోజనం సంతృప్తికరంగా ఉందని, తక్కువ ధరకు మంచి ఆహారం అందుతుందని తెలిపారు. కమిషనర్ భాను ప్రతాప్ క్యాంటీన్ నిర్వహణ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆహారం నాణ్యతలో ఎటువంటి రాజీ పడకూడదని, పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, ప్రజలకు సమయానికి భోజనం అందేలా చూడాలని ఆదేశించారు. అలాగే, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ తనిఖీ ద్వారా అన్న క్యాంటీన్ల సేవలపై అధికారులు మరింత దృష్టి సారిస్తున్నారని, ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు.

## కొల్లేరు అభయారణ్య సరిహద్దుల సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా పరిధిలోని కొల్లేరు అభయారణ్య పరిధి సరిహద్దులను రెవిన్యూ, సర్వే, అటవీ శాఖల సిబ్బంది ఉమ్మడి తనిఖీ సర్వే చేసి పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం కొల్లేరు అభయారణ్య పరిధి సరిహద్దుల సర్వే పనుల పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో కొల్లేరు ప్రాంతంలోని 55 గ్రామాలలో జి.ఓ 120 ప్రకారం కొల్లేరు అభయారణ్య పరిధిలో సరిహద్దులను రెవిన్యూ, సర్వే, అటవీ శాఖల సిబ్బంది ఉమ్మడి తనిఖీ సర్వే త్వరితగతిన పూర్తిచేయాలని, సర్వే చేసిన అనంతరం ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. ఇప్పటికే దాదాపు 52 గ్రామాలలో సరిహద్దులను గుర్తించడం జరిగిందని, మిగిలిన గ్రామాలలో కూడా సర్వే పనులు పూర్తిచేయాలన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి సందీప్ రెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, సర్వే శాఖ ఏడి అన్సారీ, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలపాటి నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి అప్పలనాయుడు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, కేంద్ర నియంత్రణ కమిటీ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్, విజ్ఞాన కేంద్రం హేలాపురి బాలోత్సవాల అధ్యక్షులు కీ.శే. ఆలపాటి నాగేశ్వరరావు ఇటీవల స్వర్గస్తులైనందున గురువారం నాడు శాతవాహన నగర్ లోని శివ ఎస్టేట్స్ బి - బ్లాక్ లో ఉన్న వారి నివాసానికి వెళ్లి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలియజేసిన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న పలువురు నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సిఆర్ రెడ్డి ఫార్మాసి కాలేజీ విద్యార్థులకు సైబర్ నేరాలు పట్ల అవగాహన కార్యక్రమం




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు సి ఆర్ రెడ్డి ఫార్మసీ కాలేజ్ విద్యార్థులకు ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీయు రవిచంద్ర, ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీయు రవిచంద్ర శక్తి టీం సభ్యులు కలసి సి.ఆర్. రెడ్డి ఫార్మాసి కాలేజీ, ఏలూరు నందు విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ యు రవిచంద్ర, మాట్లాడుతూ టెక్నాలజీ వృద్ధి మన ప్రయోజనానికి ఉన్నప్పటికీ, దానిని దుర్వినియోగం చేసే వారికి చెక్ పెట్టాలంటే మేము చెప్పిన సూచనలు పాటించడం ఎంతో కీలకం.

ప్రతి యువతి, యువకుడు సైబర్ అవగాహన కలిగి ఉండా లి. మీరు సమస్యలో పడితే మేము పక్కన ఉన్నాం అని నిర్భయంగా ఫిర్యాదు చేయండి అని వెంటనే పోలీసు వారు సహాయ సహకా రాలు అందిస్తారని చెప్పారు. ఇలాంటి కార్యక్ర మాలు జిల్లా లోని మరిన్ని విద్యాసంస్థల్లో కూడా నిర్వహించాలని శక్తి టీం సభ్యులు ప్రతిరోజు స్కూలు కాలేజీల వద్ద సహాయంతో గస్తీ తిరుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ శాఖల అధికారులు నిర్మాణ పనులు ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలి

- బిల్లులు మార్చ్,15వ తేదీలోగా అప్లోడ్ చేయాలి
- ఆర్ డబ్ల్యు ఎస్ శాఖకు నిర్దేశించిన అంగన్వాడీ టాయిలెట్స్ నిర్మాణాలు నెలాఖరులోగా పూర్తి చేయాలి
- ప్రగతి చూపించని అధికారులను ఉపేక్షించేది లేదు చర్యలు తీసుకుంటాను
- ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పనితీరుపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆగ్రహం
- ఇంజనీరింగ్ శాఖల నిర్మాణ పనుల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

విధులపట్ల నిర్లక్ష్యంతో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయని అధికారులను ఉపేక్షించేదిలేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను హెచ్చరించారు. జిల్లాలో పంచాయతీ రాజ్, ఉపాధి హామీ, ఆర్ డబ్ల్యు ఎస్, సమగ్ర శిక్ష, హౌసింగ్, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, తదితర ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన నిర్మాణ పనుల ప్రగతిపై గురువారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ 45 అంగన్వాడీ కేంద్రాలలో ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ ద్వారా టాయిలెట్లు, పనులు, 108 త్రాగునీటి సరఫరా పనులు నిర్దేశించగా, ఇంకా 22 టాయిలెట్లు, 44 త్రాగునీటి సరఫరా పనులు, వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం, అంబెద్కర్ గురుకులాలకు మంజూరైన 49 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లు నిర్మాణం కేటాయించగా ఇంకా 16 పనులు ఇంకా ప్రారంభించకపోవడంపై ఆర్ డబ్ల్యు ఎస్ అధికారుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పనితీరును మెరుగుపరచుకోకపోతే శాఖాపరమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులు వారికి నిర్దేశించిన పనులు ఈనెలాఖరులోగా పూర్తిచేసి, మార్చ్, 15వ తేదీలోగా బిల్లులను అప్లోడ్ చేయాలనీ ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, త్రాగునీరు సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా సురక్షిత త్రాగునీటి ఆర్ఓ ప్లాంట్లు, టాయిలెట్లు ఉండాలని, వాటికి నీటి సరఫరా సౌకర్యం ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు దోమల నిర్మూలనకు దోమ తెరలు ఏర్పాటుచేయాలన్నారు. పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలన్నారు. ఐటిడిఏ పీడీ రాములు నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్ ఎస్ఈ లు జెడ్. రమేష్, త్రినాధ్ బాబు, దేవప్రకాష్ ఐసిడిఎస్ పీడీ శారద, హౌసింగ్ అధికారి సత్యనారాయణ, సంబంధిత శాఖల డివిజినల్, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం..

- రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి ప్రస్తుత బడ్జెట్..
- సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యం..
- కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించనుంది..
- బడ్జెట్ పై ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హర్షం..

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టికి నిదర్శనంగా నిలిచిందని ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్ర సాధనకు పూతమివ్వడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని జోడెడ్ల బండిల పరుగులు పెట్టించనుందని కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. మొన్న ఏపీ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ ప్రవేశపెట్టిన 2026-27 కు సంబంధించిన వార్షిక బడ్జెట్ పై సమావేశాన్ని ఏర్పాటు చేసి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విజన్ ను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనితీరుని కొనియాడారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి సామాన్యుల అవసరాలను తీర్చేందుకు దోహదం చేస్తుందని ఆయన తెలిపారు.. ఏపీ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా నిలవడంతో పాటు వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వనుండని చెప్పారు..

**బడ్జెట్ స్వరూపాన్ని పరిశీలిస్తే..**

2026-27 వార్షిక బడ్జెట్ రూ.3,32,25 కోట్లు కాగా, ఇందులో రెవిన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు అని పేర్కొన్నారు.. మూలధన వ్యయం రూ.53,915 కోట్లు, రెవెన్యూ లోటు రూ.22,0, 02 కోట్లు, కాగా ద్రవ్యలోటు రూ.75,8,68 కోట్లు అన్నారు..

**ఇక బడ్జెట్ కేటాయింపు వివరాలను పరిశీలిస్తే..**

రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,9,34 కోట్లు, రోడ్లు, ఎయిర్పోర్టులకు రూ.13,5,46 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు, సర్దుబాటు నిధికి రూ.1500 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్ కి రూ.1037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4000 కోట్లు, జల్ జీవన్ మిషన్ కు రూ.4000 కోట్లు కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందన్నారు..

**2026-27 రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం నీటి భద్రత కేటాయింపుల విషయానికొస్తే..**

మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6600 కోట్లు, పోలవరం రూ.6105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలు రూ.260 కోట్లు, పంటల భీమా రూ.250 కోట్లు, పియం కృషి యోజన రూ.190 కోట్ల రూపాయల కేటాయింపులు ఏపీ సీఎం చంద్రబాబు సమర్థతకు అద్దం పట్టేలా ఉన్నాయని కొనియాడారు..

**సంక్షేమ పథకాలు కార్యక్రమాల కేటాయింపులను పరిశీలిస్తే..**

ఎన్టీఆర్ భరోసా రూ.27,719 కోట్లు, దీపం 2.0 రూ.2601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు రూ.2320 కోట్లు, స్త్రీ శక్తికి రూ.1420కోట్లు, వీకర్ సెక్షన్లకు, సబ్సిడీ ఉచిత విద్యుత్ రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలకు రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.968 కోట్లు, స్త్రీ శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు, ఉపకార వేతనాలు రూ.3836 కోట్లు, సమగ్ర శిక్షణ రూ.2946 కోట్లు, ఉన్నత విద్య రూ.2566 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రూ.2161 కోట్లు, మనబడి మన భవిష్యత్తు రూ.1500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి రూ.1232 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర రూ.654 కోట్లు, యువత క్రీడలు రూ.438 కోట్లు కేటాయింపులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచిందన్నారు..




**శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపుల విషయానికి వస్తే..**

వ్యవసాయ అనుబంధ రంగాలు రూ.13,598 కోట్లు, పంచాయితీరాజ్ రూ.22,942 కోట్లు, మున్సిపల్ శాఖ రూ.14,539 కోట్లు, జల వనరుల శాఖ రూ.18224 కోట్లు, పాఠశాల విద్యాశాఖ రూ.3238 కోట్లు, ధన శాఖ రూ.13,934 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖ రూ.118 కోట్లు, కార్మిక శాఖ రూ.735 కోట్లు, గృహనిర్మాణ శాఖ రూ.6357 కోట్లు, రోడ్లు భవనాల నిర్మాణ శాఖ రూ.986 కోట్లు, హోం శాఖ రూ.9165 కోట్ల కేటాయింపులు ప్రభుత్వ శాఖలను బలోపేతం చేయడంలో కూటమి ప్రభుత్వం చూపుతున్న చొరవను తెలియజేస్తుందని తెలియజేశారు..

అసెంబ్లీకి పట్టుమని పది నిమిషాలు కూడా ఉండకుండా ఇంటి దగ్గర కూర్చుని బడ్జెట్ పై వైసీపీ నాయకులు ప్రేలాపనలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సంకల్పం ఉన్నచోట సాధనకు మార్గం ఉంటుందనే నినాదాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ నిజం చేసిందన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలనలో చితికిన రాష్ట్రానికి ఆశాదీపమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సంక్షేమాన్ని నిచ్చెనగ మార్చుకొని ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ రూపొందించారని ఆయన తెలిపారు. అమరావతి, పోలవరం రెండు కల్లుగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు, యువకుల నుంచి మహిళల వరకు, రైతుల నుంచి అన్ని వర్గాల ప్రజల వరకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. దేశంలోని పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం శుభ పరిణామం అని చెప్పారు.. మీడియా సమావేశంలో రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు వీరంకి పండు, నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు, బొత్స మధు, కూని శెట్టి మురళి కృష్ణ, కొండల ప్రసాద్, బెజవాడ నాగభూషణం కుమార్, జనసేన రవి, వాసా సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## వేదిరేశ్వరం జెడ్పీహెచ్ఎస్‌లో దివ్యాంగ విద్యార్థులకు ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం మండలం వేదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం దివ్యాంగ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3,000 చొప్పున మొత్తం రూ.15,000ను ఎంఈఓ–2 శ్రీనివాసరాజు చేతుల మీదుగా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. సహాయం పొందిన విద్యార్థులు సుధీర్, ప్రశాంత్, సాయి గణేష్, సిద్ధు విలాస్, సాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. మురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ద్వారా విద్యార్థుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ పథకాల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక సహాయం అందించడం అభినందనీయమన్నారు. స్కూల్ చైర్మన్ మారే సుబ్బాయమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎమ్ శ్రీ యోజన కింద రావులపాలెం మండలంలో ఈ పాఠశాలను ఎంపిక చేయడం గర్వకారణమన్నారు. ఈ పథకం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడి, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతాయని తెలిపారు. అలాగే ఈ పథకం ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సి.ఆర్.పి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఘనంగా వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

హిందూ సామ్రాజ్య స్థాపకుడు, మహారాష్ట్రకు చెందిన మహా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కొత్తపేటలో ఘనంగా నిర్వహించారు. గో రక్షకులు, ప్రముఖ హిందూ ధార్మిక నాయకులు కోటిపల్లి రఘురాం వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం హాజరయ్యారు. ముందుగా బోడి పాలెం వంతెన సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి వాడపాలెం పంచాయతీ సెంటర్ వద్ద ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి "జై భవానీ... వీర శివాజీ" అంటూ ఘనంగా స్మరించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ బౌద్ధ ప్రముఖ్ తొగరు సీతారామాంజనేయులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జీవిత విశేషాలను వివరించారు. 1630 ఫిబ్రవరి 19న శివనేరి కోటలో జన్మించిన శివాజీ మహారాజ్ చిన్న వయస్సులోనే ధైర్యసాహసాలు ప్రదర్శించి తోర్నా కోటను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గెరిల్లా యుద్ధతంత్రంలో నిష్ణాతుడైన ఆయన మొఘల్, బీజాపూర్ సుల్తానుల సైన్యాలను ఎదుర్కొని స్వరాజ్యాన్ని స్థాపించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ భారతీయ చరిత్రలో ధైర్యసాహసాలకు, స్వపరిపాలనకు, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, కోటిపల్లి దామోదర్, గంగారాం, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు బాలల భద్రతకు...పోక్సో చట్టం ఎంతో ప్రయోజనం.

### ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏలేశ్వరం మండల ఎంపీపీ మరియు కాకినాడ జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అవగాహన దిశగా ఒక మంచి అడుగు. ముఖ్యంగా మహిళలు మరియు బాలల భద్రతకు సంబంధించిన పోక్సో (పి ఓ సి ఎస్ ఓ ) చట్టం గురించి అవగాహన కల్పించడం ప్రస్తుత కాలంలో చాలా అవసరం అని గొల్లపల్లి బుజ్జి అన్నారు. పోక్సో ( పిఓసిఎస్ఓ ) చట్టం

చాలామందికి ఈ చట్టం గురించి సరైన అవగాహన ఉండదు. 18 ఏళ్ల లోపు పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నుండి వారిని రక్షించడం పిల్లలపై ఏదైనా నేరం జరిగినట్లు తెలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయడం తప్పనిసరి. ఈ చట్టం కింద నేరస్థులకు కఠినమైన శిక్షలు ఉంటాయి. అని గొల్లపల్లి బుజ్జి వివరించారు. సమాజ సేవలో నిమగ్నమైన పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్ సిబ్బంది, ఎన్డీఏ శ్రేణులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### వైసీపీ హయాంలో

## ఇళ్ల స్థలాల పంపిణీపై విచారణ జరిపించాలి

-కొత్తపేట నియోజకవర్గ టీడీపీ నేతల డిమాండ్.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు, పట్టాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని తెలుగు దేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో భూముల కొనుగోళ్లలో భారీ అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. మార్కెట్ ధర కంటే నాలుగు నుంచి ఐదు రెట్లు ఎక్కువ చెల్లించి భూములు కొనుగోలు చేసి పేదలకు పట్టాలు ఇచ్చినట్లు ప్రకటించినప్పటికీ, చాలా మందికి ఇప్పటికీ తమకు కేటాయించిన స్థలాలు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. పేదల చేతుల్లో ఉన్న పట్టాలు ఉపయోగం లేని కాగితాలుగా మారాయని విమర్శించారు. ఇళ్ల స్థలాల కొనుగోలు, మెరక పనుల పేరుతో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి విచారణ జరపాలని కోరారు. అర్హులైన పేదలకు నిజంగా ఇళ్ల స్థలాలు అందించడంతో పాటు, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి, మాజీ జిల్లా కార్యదర్శి యల్లమిల్లి జగన్మోహన్ రావు, పంచాయతీ సభ్యులు కాశి ధనరాజు మాట్లాడారు.

## క్రికెట్ క్రీడాకారులకు బహుమతి ప్రధానం




ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

మండలంలోని కారం గూడెం గ్రామంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో 45 జట్లు పాల్గొన్నాయి. చివరిగా చింతూరు రామన్న పాలెం జెట్లు తలపడ్డాయి. చింతూరు జట్టు రామపాలెం జట్టుపై 40 పరుగుల తేడాతో ఆల్ అవుట్ చేసి విన్నర్స్ గా నిలిచింది. రామన్న పాలెం కు చెందిన జట్టు రన్నర్స్ గా నిలిచింది. ఈ జట్టులో మేన్ అఫ్ ది డే మ్యాచ్ గా విజయ్ అనే క్రీడాకారుడు కు దక్కింది. ఈ సందర్భంగా జే కే సి చైర్మన్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు యువతను ఉత్తేజపరస్తాయని క్రీడల్లో విలువైన ఆరోగ్య విలువలు దాగి ఉన్నాయి అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఆటలను ఆడి ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఉన్న ఊరు కన్నవారి పేరు నిలబెట్టాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. విన్నర్స్ గా సత్తా చాటిన చింతూరు క్రీడాకారులకు జమాల్ ఖాన్ చేతుల మీదుగా తన ట్రస్ట్ నుండి 50 వేల రూపాయలు విన్నర్స్ కప్పును కూడా అందజేశారు. రన్నర్స్ గా పరుగుల పందెంలో విశిష్ట ప్రతిభను కనబరిచిన రామన్నపాలెం క్రీడా జట్టుకు జమాల్ ఖాన్ రెండవ నగదు బహుమతిగా 25వేల రూపాయలను అందజేసి ట్రోఫీ కప్పును కూడా తన చేతుల మీదుగా అందజేసి ఓటమి గెలుపుకు నాంది పరుకుతుందని ఓడిన ప్రతి వారు నిరాశ పడకుండా ప్రయత్నం చేయడమే గెలుపు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తమ న్యాయ మైన డిమాండ్లు సాధించే వరకూ పోరాటం

- పి ఎ సి ఎస్ ఉద్యోగులు డిమాండ్
- పలు ప్రజా సంఘాలు మద్దతు.



ప్రజా భూమి ప్రతినిధి–రామచంద్రపురం

తమ న్యాయపరమైన డిమాండ్లు సాధించే వరకూ పోరాట కొనసాగుతోందని పలువురు పి ఎ సి ఎస్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పి ఎ సి ఎస్ ఉద్యోగుల సమ్మె లో భాగంగా రామచంద్రాపురంలో సమ్మె శిబిరం ఏర్పాటు చేసారు. దీంతో సమ్మెబాట పుట్టిన వారికి పలు ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించారు. శిబిరాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, సహకారం సంఘాల యూనియన్ రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, జిల్లా కోశాధికారి బొబ్బ సుబ్రహ్మణ్యం చౌదరి మాట్లాడుతూ ఫిబ్రవరి 16 నుండి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో పనిచేస్తున్న ఉభయ యూనియన్ల ఆధ్వర్యంలో 8 వేల మంది ఉద్యోగులు తమ కోర్కెల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు గత 2 నెలలకు పైగా ఉద్యోగులు అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో ఉద్యోగులకు సమ్మె చేయడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఉద్యోగుల వేతనాలు , సర్వీసు కండీషన్ల అమలు కోసం జారీ చేసిన ఆపరేషన్ గైడ్‌లైన్స్‌లో మార్పులు చేయాలని ఉద్యోగులు కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్పందించాలని కోరారు. సహకార సంఘ జిల్లా నాయకులు వి రామకృష్ణ పోలిశెట్టి ఈశ్వరుడు గొడవర్తి సూర్యనారాయణ పిల్లి శ్రీనివాస్ చిక్కం సురేంద్ర డివిజన్లో గల అధిక సంఖ్యలో సీఈఓ లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్సీ గోపి మూర్తి



ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి సందర్శించారు. ఈసందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోపీ మూర్తి అధ్యాపకులని, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా తనని గెలిపించిన అధ్యాపక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. బుట్టాయిగూడెం ప్రభుత్వ కళాశాల నిర్మాణాన్ని విద్యాశాఖ మంత్రి, ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న అధ్యాపకుల బదిలీలు, గెస్ట్ లెక్చరర్ ల జీతాల పెంపు, కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీస్ రెగ్యులైజేషన్ వంటి విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. మానేంద్రరావు మాట్లాడుతూ కళాశాల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి, పరిష్కారానికి కృషి చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా జిసీజిటీఏ 2026 సం. రం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మ్రరి వెంకటేశ్వర రావు, సీనియర్ అధ్యాపకులు డా. ఎస్. అక్కులన్న, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపి శ్రేణులు ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు అనకాపల్లి బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు వాడ్రేవు వెంకటరావు తదితర బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ సనాతన ధర్మం కోసం చేసిన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ గోవధ యదేచ్ఛగా కొనసాగుతున్న ఆ రోజుల్లో ఛత్రపతి శివాజీ గోవులను రక్షించి, హిందూ దేవాలయలపై దాడుల నుండి ఆలయాలను పరిరక్షించారని, ప్రతీ స్త్రీని తల్లిగా భావించి సౌభాగ్య వస్తువులు బహుకరించి గౌరవవించేవారని శివాజీనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నేత వాసంశెట్టి రాజేశ్వరి, ఓ.బి.సి.నాయకులు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన కుంచే రమణారావు

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం



ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామ పంచాయతీ పరిధిలోని పేరాయిచెరువు కు చెందిన అయితాబత్తుల సుబ్బారావు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమలా పురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సుబ్బారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలి యజేసి, ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమం ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు,దంగేటి సుబ్బు, నేరేడుమెల్లి శ్రీనివాసరావు,పరమట రాజేష్ గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు అయితాసత్తుల సత్యనారా యణ, త్రిమూర్తులు,ముఖేంద్ర రావు, నాగబాబు, రమేష్ బాబు,పాల్గొన్నారు.

## కరుటూరి పట్టాభి రామారావు కుటుంబానికి రెడ్డి సుబ్రహ్మణ్యం పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఇటీవల గుండెపోటుతో కన్నుమూసిన అంకంపాలెం నివాసి కరుటూరి పట్టాభి రామారావు మృతి పట్ల టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మరణ వార్త తెలుసుకున్న ఆయన, మృతుని నివాసానికి చేరుకుని పట్టాభి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, వారి కుమారుడు రాష్ట్ర ఐటీడీపీ ఉపాధ్యక్షుడు కరుటూరి రఘునాథ్ చౌదరిని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన వెంట కరుటూరి నరసింహారావు, కుధప కృష్ణమూర్తి, కరుటూరి వరప్రసాద్, మద్దిపాటి రంగారావు తదితరులు ఉన్నారు.

## మోడరన్ జెఈఈ ర్యాంకర్స్, తల్లిదండ్రులతో ప్రత్యేక సమీక్షా సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

సోమవారం ప్రకటించిన ప్రతిష్టాత్మక జేఈఈ ఫలితాలలో మోడరన్ జి. ఆర్. సి.జూనియర్ కాలేజీ విద్యార్థులు 20 మంది అత్యుత్తమ పర్సంటైల్ సాధించి జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో గురువారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో, అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు ఆధ్వర్యంలో జేఈఈ ర్యాంకర్స్, వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే సెషన్ –2 కి ప్రిపరేషన్ విధానంతో పాటు, అడ్వాన్స్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే ప్రక్రియ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు ఈసందర్భంగా జి.వి.రావు పేర్కొన్నారు. సెషన్ 2 లో మరింత అత్యుత్తమ పర్సంటైల్ సాధించే దిశగా ఇప్పటికే పటిష్ట ప్రణాళిక సిద్ధం చేసినట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు స్పందిస్తూ తమ చిన్నారులకు కేవలం నామమాత్రపు ప్రోగ్రాం ఫీజు చెల్లించామని, జెఈఈ లో ఊహించని ఘన విజయం దక్కేలా మోడరన్ జూనియర్ కాలేజీ అధ్యాపక బృందం విశేషమైన కృషి చేసిందని కొనియాడారు. లక్ష్య సాధనకు లక్షల ఫీజు ప్రామాణికం కాదని మోడరన్ జూనియర్ కాలేజీ మరో సారి రుజువు చేసిందని పేరెంట్స్ అభినందించారు.

## మండల సమాఖ్యల వ్యాపారాభివృద్ధి శిక్షణ ముగింపు




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ఆధ్వర్యంలో మండల సమాఖ్యల ద్వారా వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రావులపాలెం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఫిబ్రవరి 17 నుండి 19 వరకు నిర్వహించారు. మండల సమాఖ్య ఈసీ సభ్యులకు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక, రెవెన్యూ మోడల్, వ్యాపార నియమ నిబంధనలు, అప్పులు తీసుకునే విధానం, వ్యాపార నిర్ణయాలు, మూలధన నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. రాంబాబు పాల్గొని మహిళలు వివిధ రంగాల్లో రాణించి ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని సూచించారు. అలాగే మహిళా సంఘాల సభ్యులు తమ ఇళ్ల వద్ద కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం పొందడంతో పాటు పెరుగుతున్న ధరలను నియంత్రించవచ్చని తెలిపారు. ఇదే రోజు డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐబి డిపిఎం గణేష్, హెచ్‌డీ ఎపిఎం ఎం.వి.ఎల్. కుమారి, ఎపిఎంలు అజయ్, విజయ్, ఎల్‌సి దుర్గాప్రసాద్, జిల్లా ఫైనాన్స్ డిపిఎం విజయ్ కుమార్, వివిధ మండలాల ఎపిఎంలు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 20 ఫిబ్రవరి 2025

# ఉండవల్లి లో ఆత్మీయ పండుగ, ఆత్మీయ విందు కార్యక్రమం



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆతిథ్యంతో ఉండవల్లి నివాసంలో నిర్వహించిన ఆత్మీయ విందు కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని కూటమి



ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కుటుంబాలతో సహా హాజరై ఈ కార్యక్రమాన్ని కుటుంబ వేడుకలా మార్చారన్నారు. నిత్యం ప్రజా కార్యక్రమాల్లో కలుసుకునే ప్రజాప్రతినిధులు, ఈ సాయంత్రం బాధ్యతలను పక్కనపెట్టి ఆత్మీయ పలకరింపులు, స్వచ్ఛమైన నవ్వులతో గంటలకొద్దీ సమయాన్ని గడిపారన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అనే భేదాలు లేకుండా అందరిని పేరుపేరునా స్నేహపూర్వక వాతావరణంలో సమావేశం కొనసాగిందన్నారు. గురువారం రాత్రి ఉండవల్లి నివాసంలో స్వయంగా మంత్రి లోకేష్ ప్రతి ఒక్కరిని ఆహ్వానించి, ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా పరిచయాలు చేసుకోవడం విశేషంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు ఫైల్‌ల రూపంలో నివేదికలను అందజేసి, వారు సమర్పించిన వినతుల్లో పరిష్కారమైనవి, ప్రగతిలో ఉన్నవి వంటి అంశాలను వివరించడం మంత్రి నారా లోకేష్ బాధ్యతాయుత నాయకత్వాన్ని ప్రతిబింబించిందన్నారు. అలాగే హాజరైన సోదరీమణులందరికీ మంగళగిరి వీవర్ శాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పట్టుచీరలను అందజేశారు. ఈ ఆత్మీయ విందు సమావేశం రాష్ట్ర రాజకీయాలలో కొత్త ఒరవడికి నాంది పలుకుతూ, పరస్పర అనుబంధాలను మరింత బలపరిచే కార్యక్రమంగా నిలిచిందన్నారు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ సకుటుంబంగా హాజరై ఆదిత్యం స్వీకరించారన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు సన్మానం



ప్రజాభూమి, ఎన్ పి కుంట

మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో "లీప్ టీచర్స్ క్రికెట్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో విజేత అయినటువంటి " సత్యసాయి జిల్లా క్రికెట్ టీం సభ్యులు అయిన మండలానికి చెందిన ఉపాధ్యాయులు కెప్టెన్ సందీప్, మహమ్మద్ రఫీ, ఆనంద నాయక్, రఘునాథ్ రెడ్డి,సుదర్శన్ లను పూలమాలలతో దుశ్యాలవాలతో మండల విద్యాధికారి గోపాల్ నాయక్ సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది అదేవిధంగా త్రో బాల్ లో రాష్ట్రస్థాయిలో పాల్గొన్న కమల, అరుణ, శ్రీలక్ష్మిలకు పూలమాలలు, దుశ్యాలవాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్,సుబ్బిరెడ్డి ఎన్ పి కుంట హై స్కూల్ హెచ్ఎం మోహన్ రెడ్డి, మాట్లాడుతూ మండలానికి రాష్ట్రస్థాయిలో మంచి పేరు సంపాదించారని తెలిపారు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సుభాషిని భాయ్ , యూనియన్ నాయకులు హరి ప్రసాద్ రెడ్డి,శివయ్య, రాజశేఖర్, జవహర్, శ్రీనివాసులు, అంజి నాయక్, మురళి మాట్లాడుతూ మంచి క్రీడా స్ఫూర్తితో ఆడినందుకు జట్టు సభ్యులందరినీ అభినందించారు ఉపాధ్యాయులు రామంజి, వెంకట్రామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి, రవిశంకర్, ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిషి విద్యాలయంలో జూనియర్ రెడ్ క్రాస్ యూనిట్ ప్రారంభం



ప్రజా భూమి, ధర్మవరం

ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖకు అనుబంధంగా జూనియర్ రెడ్ క్రాస్ యూనిట్‌ను ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయలో ప్రారంభించామని జిల్లా కోఆర్డినేటర్ బి. రమేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యూనిట్ రిజిస్ట్రేషన్‌ను డీన్ భాస్కర్ రెడ్డి , సీఏఓ రవీంద్ర పూర్తి చేయడం జరిగిందన్నారు. "నేను సేవ చేస్తాను" అనే నినాదంతో జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఆరోగ్యం, సేవాతత్పరత, స్నేహభావం పెంపొందించే కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా 192 దేశాలలో రెడ్ క్రాస్ సేవలు అందిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కట్టుబాటును ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప్ సింగ్ విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేస్తూ అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్న సత్య కుమార్ యాదవ్

### నిర్వాసితులకు న్యాయం... కదిరిగేట్ ఫ్లైఓవర్ పనులకు వేగం

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. కదిరి గేట్ ఫ్లై ఓవర్ నిర్మాణం గతంలో జరిగిన నిర్లక్ష్య పాలన కారణంగా నిలిచిపోయిందని, నిర్మాణ పనులు తీవ్రంగా ఆలస్యమయ్యాయని ఆయన విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తానని మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రజలకు హామీ ఇచ్చారని, గెలుపొందిన తరువాత ఆ హామీని నిలబెట్టుకుంటూ బాధితులకు పూర్తి న్యాయం చేయడం ప్రారంభించారని హరీష్ బాబు తెలిపారు. (2025--2026) రూ. 10,74,43,588 చెల్లింపులతో నిర్వాసితుల సమస్యలు పరిష్కార దిశగా అడుగులు పడగా, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పథంలో ధర్మవరం ను ముందుకు తీసుకెళ్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. అభివృద్ధి, న్యాయం, పారదర్శకత అనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, సోమ్లా నాయక్, భాస్కర్ రెడ్డి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# చావొచ్చినా కష్టాలే...!

## ఎన్.పి. కుంటలో స్మశాన వాటిక కరువు



ప్రజాభూమి, ఎన్ పి కుంట

"పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదు.. కానీ, మరణించిన తర్వాత ఆ దేహాన్ని గౌరవప్రదంగా సాగనంపేందుకు ఆరడుగుల జాగా కూడా లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం." సత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండల కేంద్రంలో స్మశాన వాటిక సమస్య ఇప్పుడు జఠిలంగా మారింది. దశాబ్దాలుగా వినియోగిస్తున్న ప్రాంతం జలమయం కావడంతో, అంత్యక్రియలు నిర్వహించేందుకు చోటు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి.

**హంద్రీ-నీవా జలాలతో మునిగిన స్మశానం :** గతంలో ఎన్.పి. కుంట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక భాగంలో, పెద్ద చెరువు పరివాహక ప్రాంతాన్ని స్మశాన వాటికగా ఉపయోగించేవారు. అయితే, హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా చెరువులోకి భారీగా జలాలు చేరడంతో ఆ ప్రదేశమంతా పూర్తిగా నీట మునిగిపోయింది. గతంలో పూడ్చిపెట్టిన సమాధులు సైతం ఇప్పుడు నీటి అడుగునే ఉన్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతం అంతా జలమయం కావడంతో, ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు ఎక్కడ నిర్వహించాలో తెలియక గ్రామస్థులు బిక్కుబిక్కుమంటున్నారు.

**ఆర్తనాదాలు వినేవారెవరు? :** చనిపోయిన వ్యక్తి కుటుంబం పుట్టెడు దుఃఖంలో ఉంటే, ఆ దేహాన్ని ఎక్కడ దహనం చేయాలి లేదా ఎక్కడ ఖననం చేయాలి అనే ఆలోచన వారిని మరింత వేధిస్తోంది. "బతికున్నప్పుడు కష్టాలు తప్పలేదు.. పోయాక కూడా ఈ తిప్పలేంటి?" అని బాధితులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. స్మశాన వాటిక లేకపోవడంతో సమీపంలోని పొలాల గట్ల వెంబడి లేదా ఇతర ప్రాంతాల్లో అంత్యక్రియలు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది.

**అధికారుల మౌనం.. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం?**

మండల కేంద్రం వంటి కీలక ప్రాంతంలో కనీసం స్మశాన వాటికకు స్థల సేకరణ చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను గాలికొదిలేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హంద్రీ-నీవా జలాలు రావడం సంతోషకరమే అయినా... దానికి ప్రత్యామ్నాయంగా మండల కేంద్రానికి సమీపంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండల కేంద్రానికి సమీపంలో స్మశాన వాటిక కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించాల్సిన అవసరం ఉంది. కేటాయించిన స్థలంలో నీరు నిలవకుండా ప్రహరీ గోడ, అంతర్గత రహదారులు, నీటి సౌకర్యం కల్పించాలని... బాధితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎన్.పి. కుంట ప్రజల కడచూపు కష్టాలను తీర్చాలని, మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. మండల కేంద్రంలో సోలార్ హబ్ కోసం వేల ఎకరాల ప్రభుత్వ భూమి సేకరించినప్పుడు కనీసం స్మశాన వాటికకు స్థలం కేటాయించకపోవడం చాలా బాధాకరమని ప్రజలు వాపోతున్నారు

# మేనిఫెస్టో హామీల అమలు మాటేమిటి ? - 25న ఛలో విజయవాడ




ప్రజాభూమి, ఎన్ పి కుంట

ప్రభుత్వం మేనిఫెస్టో సాక్షిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్టియు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ జవహర్ తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు నాడు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఇస్తామని నమ్మబలికి రెండున్నర సంవత్సరాలు పిఆర్సి ఆలస్యమవుతున్నా కనీసం పిఆర్సి కమిటీ కూడా వేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సకాలంలో పిఆర్సి ఇవ్వకపోవడంతో ప్రతి ఉద్యోగి నెల నెల వేళల్లో నష్టపోతున్నా, నష్ట నివారణ చర్యలో భాగంగా మధ్యంతర భృతి కూడా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే పిఆర్సి కమిటీని నియమించి, 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పిఆర్సి డిఏ బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని తక్షణం వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. జిపిఎస్, సిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల చూచికి అనుగుణంగా చెల్లించాల్సిన డిఏలు నాలుగు పెండింగ్లో ఉన్నాయని వెంటనే పెండింగ్లో ఉన్న డి ఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అందాల్సిన పదవీ విరమణ సౌలభ్యాలు నెలల తరబడి ఆలస్యం అవుతున్నాయని, పదవీ విరమణ చేసిన ఉద్యోగికి పదవీ విరమణ చేసిన మరుసటి రోజే పదవీ విరమణ సౌలభ్యాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న చలో విజయవాడ ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, మురళి, పర్వత రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,గంగాధర్ యాదవ్, శంకర్ రెడ్డి, పూర్ణానంద రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసులు, శంకర్, అంజి, షఫీ, ఆనంద రెడ్డి, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం డిటిసిలో ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ పి జగదీష్

- నూతన ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం శిక్షణార్థులతో కలిసి భోజనం సమస్యలపై నేరుగా స్పందన
- ఉత్తమ కానిస్టేబుళ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎస్పీ వెల్లడి





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా పోలీస్ డిటిసిలో శిక్షణ పొందుతున్న 101 మంది ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ పి జగదీష్ సమావేశమయ్యారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శిక్షణలో భాగం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ల్యాబ్ ద్వారా శిక్షణార్థులు సైబర్ అవగాహన, డిజిటల్ రికార్డులు, నూతన పోలీసింగ్ విధానాలపై ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందగలరని ఎస్పీ పేర్కొన్నారు. శిక్షణార్థుల వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎస్పీ వసతి గృహాలు, భోజనశాల, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, శిక్షణార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మీయతను పెంపొందించారు. భోజనం రుచి చూసి ఆహారం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత, పోషకాహారం ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. శిక్షణార్థుల ఆరోగ్యం శ్రేయస్సు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అనంతరం శిక్షణార్థులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఇండోర్ ఔట్‌డోర్ శిక్షణా కార్యక్రమాల పురోగతిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. తరగతుల నిర్వహణ, ఫిజికల్ ట్రైనింగ్, డ్రిల్, చట్టాలపై అవగాహన వంటి అంశాలపై శిక్షణార్థులతో చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా డిటిసి డీఎస్పీ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి అవకాశం కల్పించారు. శిక్షణతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాద, చట్టపరమైన అవగాహన వంటి అంశాలు ప్రతి కానిస్టేబుల్‌కు అత్యంత ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయడం పోలీస్ విభాగపు ప్రధాన బాధ్యత అని, చట్ట పరిధిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, సిఐ యువరాజు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్లూరు మండలంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో రక్తంలో వీరత్వం,శ్వాసలో స్వదేశ భక్తి నింపుకున్న మహా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పుట్లూరు బిజెపి నాయకులు నిర్వహించారు, శివాజీ తల్లి శివ పార్వతులు పూజించేది అందుకే శివాజీ పేరు పెట్టింది, శివాజీ స్థాపించిన స్వరాజ్యం అనేది నైతిక విలువ రాజ్యం, మొగలలు చేస్తున్న అన్యాయాలను 17 ఏళ్ల వయసులో యుద్ధము చేసి ఎదిరించి చమర గీతం పాడిన మహాయోధుడు ఛత్రపతి శివాజీ, మొగలల సామ్రాజ్యాలను జయిస్తూ జెండా పాతిన గొప్ప విప్లవకారుడు, శివాజీ పాలనలో రైతులకు విత్తనాలు, ఎద్దులకు రుణాలు అందించాడు, కరువు సమయంలో ప్రజలకు పన్నులను నిలిపి వేశాడు, చత్రపతి శివాజీ భారతీయ చరిత్రలో ధైర్య సాహసాలకు, స్వపరిపాలనకు హిందూ సనాతన ధర్మానికి ప్రతిగా ఉండేవాడు,శివాజీ వీరత్వం కేవలం యుద్ధ విజయంలో నే కాదు ఆయన ఆలోచనల్లో, పాలనలో ధర్మానిష్ట లో చాలా గొప్ప మహా యోధుడు, అందుకే ఆయన భారత జాతి గర్వించదగిన మహనీయుడు, యువతకు భారతీయులకు ఆయన చేసిన మంచి పనులు యుగయుగాలకు స్ఫూర్తిదాయకం ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్ పుట్లూరు బిజెపి మండల అధ్యక్షుడు గుజ్జూరి సుబ్బరాయుడు,మండల ఉపాధ్యక్షుడు హరి, బిజెపి సీనియర్ నాయకులు కె,చంద్ర శేఖర్ రెడ్డి,ఆంజనేయులు స్వామి,రాజశేఖర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సాంబ శివుడు, బిజెపి యువ మోర్చా నాయకులు కాయపాటి పవన్ కుమార్ యాదవ్, బాబు, శివగంగాధర్ యాదవ్,మైనార్టీ నాయకుడు హుస్సేన్ పీరా మరియు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## వైకాపా నాయకుడిని పరామర్శించిన దీపిక



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు మోతుకపల్లికి చెందిన వైకాపా నాయకులు నవీన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి గురువారం పరామర్శించారు. నవీన్ రెడ్డితో ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో నవీన్ రెడ్డి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ న్యాతరెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ మెంబర్ సువర్ణ, నాయకులు సతీష్ రెడ్డి, సోము, రామకృష్ణ, ఆటో తిమ్మయ్య, నరేష్, డైరీ గోపి, శ్రీరామ్ రెడ్డి, నాని తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

### -వినతిపత్రం అందజేసిన కార్యకర్తలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అంగన్వాడి కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తలు, సహాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్యకర్తలు సిడిపిఓకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి బాబు, సంపూర్ణమ్మ మాట్లాడుతూ, ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింప చేయాలని కోరడం జరిగిందన్నారు. అలాగే 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, 2023 డిసెంబర్ లో 42 రోజులు పాటు చారిత్రాత్మక సమ్మె చేపట్టడం జరిగిందని, 2024లో జులైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ప్రతులు ఇవ్వడం జరిగిందన్నారు. 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, చనిపోయిన అంగన్వాడీలకు ఎటువంటి బెనిఫిట్స్ కూడా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం పదవీ విరమణ ప్రయోజనాలను అమలు చేస్తామని జీవో నెంబర్ 8 జారీ చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు ప్రాజెక్టు జిల్లా స్థాయిల మార్చి రెండవ తేదీ విజయవాడలో మహా ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి హిందూపురం తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, ఏఐటియుసి నాయకులు సిద్ధగిరి సురేష్, అంగనవాడి యూనియన్ తాలూకా అధ్యక్షురాలు చంద్రకళ, జిల్లా కోశాధికారి దేవి తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం కూని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం కూనీ. అయిందని చెప్పడానికి ఇవే కారణాలు అని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సంఘం అధికారిక గణాంకాలలో జరిగిపోయిన నిజాలు. అర్ధరాత్రి మెరుపు వేగంతో పోలింగ్ వెనుక మాయాజాలం. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి రెండు గంటల వరకు మధ్య 51-83 లక్షల ఓట్లు జరిగాయని. ఒక్కో నియోజకవర్గంలో 29వేలకు పైగా ఓట్లు కలిశాయి అని. అద్భుతమైన ఫలితాలకు ఇదే కారణం అని . ప్రముఖ పరిశోధనాత్మక వెబ్సైట్" ద వైర్"విశ్లేషత్మక కథనం బయటపెట్టారు. మొదటినుండి ఈ ఎన్నికలపై. పార్టీలు. ప్రజలు. మేధావులు. అందరూ. అనుమానాలు వ్యక్తమౌతూ ఉన్నాయి. ఇప్పుడు ఆధారాలతో సహా బయట పెట్టడం జరిగింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు.68-04 శాతం. సాయంత్రం ఐదు గంటల నుంచి 8 గంటల వరకు.68-12 శాతం. రాత్రి 8 గంటల నుండి రాత్రి 11- 45 నిమిషాల వరకు 76-50 శాతం. రాత్రి 11 గంటల 45 నిమిషాలు నుండి రాత్రి రెండు గంటల వరకు.81-79 శాతం. పోలు కావడం జరిగింది. ఏ సమయంలో పడ్డాయి. సాయంత్రం 5 గంట ల నుండి 8 గంటల వరకు.33-064 శాతం. రాత్రి 8 గంటల నుండి 11:45 వరకు.34 -63 శాతం .రాత్రి 2 గంటల వరకు17.19 శాతం. పడ్డాయి. అర్ధరాత్రి తరువాత 17.19 లక్షల ఓట్లు ఎలా వచ్చాయి. ఈ.సీ .చెప్పిన ప్రకారం 17.19 482 మంది .రెండు బావు గంటల్లో ఓట్లు వేశారంటే ఒక్కొక్కరు 16.5 సెకండ్లలో నే . లోక్ సభ. అసెంబ్లీలకు రెండు ఓట్లు వేసి ఉంటారని అనుకోవాలి .మరి పోలింగ్ బూతుల్లో నిర్వహించవలసిన పనులన్నీ. ఆ 16.5 సెకండ్ లోనే పూర్తి చేశారా. అది సాధ్యమయ్యే పనేనా.? ఇది మోసపూరితంగా కనిపించడం లేదా? పోలింగ్ బూత్ లో ప్రతి ఒక ఓటరు కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. ఓటర్ల జాబితాలో పేరు ధ్రువీకరించుకోవాలి సంతకం చేయాలి . వేళ్ళపై ఇంకు వేయించుకోవాలి. ప్రతి ఓటు తర్వాత వి వి ప్యా టు.స్లిప్ రావడానికి ఒక కంపార్ట్మెంట్లో 7 సెకండ్లు పడుతుంది. అంటే మొత్తం 14 సెకండ్లు పడుతుంది. ఈ ప్రక్రియను పరిగణ లోకి తీసుకుంటే. కేవలం రెండు గంటలు 15 నిమిషాల్లో. 17.19.482 నమోదవడం అసాధ్యం. ఈయ సాధారణ విషయాలన్నీ ఎలా సాధ్యమయ్యేలా చేశారో ఎన్నికల సంఘం. మాత్రమే చెప్పాలి. ప్రజల్లో ఉన్న అనుమానాలకు. ఇలా ఎలక్షన్లను నడిపితే ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడుంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం.ఇప్పుడు ఆధారాలతో సహా ప్రచురించిన. పరకాల ప్రభాకర్ .గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు సలహాదారునిగా పనిచేయడం జరిగింది. ఇప్పుడు ఆయనే రుజువులతో సహా చెప్పడంతో. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొని దోషులను కఠినంగా శిక్షపడేలా చేసి. మళ్లీ ఎలక్షన్లలో నిర్వహించాలని. ఇప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ గౌరవం . పెరుగుతుందని. రాష్ట్రంలోని అన్ని బూతుల్లో ఆరు నుంచి ఏడు గంటల వరకే ఓటర్స్ పాల్గొన్నారు అని. దీన్ని బట్టి చూస్తే అర్ధరాత్రి రెండు గంటల వరకు పోలింగ్ జరిగిందని చెప్పడం అవాస్తమని. వి.వి.ఎం ల ద్వారా ఏమైనా చేయొచ్చు అనేది ఇప్పుడు స్పష్టంగా అర్థం అవుతున్నది. ప్రపంచంలోనే అమెరికా. యూరప్ దేశాలు. రష్యా జపాన్.అన్ని దేశాల్లో బ్యాలెట్ పేపర్ పై ఎన్నికలు నడుపుతూ ఉంటే మనదేశంలో వి.వి.ఎం. ద్వారా ఓట్లు నడపడం వల్ల ఇలా చేయొచ్చు అనేది ఇప్పుడు స్పష్టమవుతున్నది. ప్రజాస్వామ్యం నవ్వుల పాలు కావడం జరుగుతుందని ప్రజలు తిరుగుబాటు చేసే అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు.

## అలీనగర్‌లో పగిలిన పైప్‌లైనుకు మరమ్మతులు



ప్రజాభూమి, సిద్దవటం:
మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని అలీనగర్ గ్రామంలో గత ఐదు రోజులుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలోని ప్రధాన వీధి కుళాయి పైపు పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై గత మంగళవారం గ్రామస్థులు సర్పంచ్ అవ్వారు జానకిరామయ్యకు ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల విన్నపంపై తక్షణమే స్పందించిన సర్పంచ్, గురువారం ఉదయం సిబ్బందితో కలిసి మరమ్మత్తు పనులను పర్యవేక్షించారు. పగిలిన పైపులైన్లను తయారు చేయించారు. అదేవిధంగా ఏటినీళ్ళ పైపు లైను రంధ్రాలు పడి నీళ్ళు లీకు అవుతుండటంతో వాటన్నిటినీ వెల్డింగు ద్వారా లీకేజీలు అరికట్టి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎండల తీవ్రతను దృష్టిలో వుంచుకుని ప్రజలు నీటిని పొదుపుగా వినియట్లగించుకోవాలని సూచించారు. లోపాలను ఎప్పటికప్పుడు సరిచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి ఉత్సవం



ప్రజాభూమి పోరుమామిళ్ల :
చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి అభయాంజనేయ స్వామి గుడి వరకు హిందువులు భారీ శోభాయాత్ర నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం పోరుమామిళ్ల పట్టణంలోని ప్రధాన వీధి గుండా కోలాటాలు కులుకు భజనలతో పెద్ద ఎత్తున పోరుమామిళ్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాలలోని హిందూ బంధువులు హాజరై విజయవంతం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కొండా పనింద్రారెడ్డి చాలా చక్కగా చత్రపతి శివాజీ వేషధారణలో గుర్రంపై కత్తి పట్టుకుని ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు శోభాయాత్ర అనంతరం పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన సమావేశ కార్యక్రమంలో శ్రీ అభినవ శంకరానంద స్వామీజీ ప్రధాని వక్తగా మాట్లాడుతూ సనాతన భారతీయ ధర్మాన్ని దేశాన్ని కాపాడడం కోసం చత్రపతి శివాజీ ప్రాణాలను సైతం లెక్కచేయక తన యొక్క అద్భుతమైన వ్యూహాలతో మొగల్ రాజ్యాధినేతలను ఎదుర్కొని హిందూ సామ్రాట్టు గా నిలబడ్డారని అనంతరం చత్రపతిగా పట్టాభిషిక్తుడైనడని శివాజీ హిందువులందరికీ స్ఫూర్తివంతమైన నాయకుడని కొనియాడారు . ఈ కార్యక్రమంలో గాయక వాడ ప్రసాద్, శివాజీ, సాయి, పని రావు స్వామి, శ్రీనివాస్ రెడ్డి ,నారిసెట్టి సుప్రజ, నాగేంద్ర ,వెంకటసుబ్బయ్య బాలచంద్ర హిందుత్వ కార్యకర్తలు కోలాట బృందాలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు



ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను ఎం టి సి కేఫ్ యజమాని సాయి ఉవేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై హిందుస్థాన్ రాష్ట్ర అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, పులివెందుల యుూట్యూబ్ ఛానల్ హరి,మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , చిక్కని హరికుమార్ లు హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం శివాజీ విగ్రహానికి పాలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై,చత్రపతి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధైర్యానికి ప్రతిరూపం శివాజీ మహారాజ్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలన్నా రు. ఆనాడు హిందూ సమాజం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి శివాజీ అన్నారు ఆయన పోరాట ప్రతిమ వలన ఈనాడు హిందూ సమాజం సజీవంగా నిలిచిందన్నారు. యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. అనంతరం శివాజీ మహారాజ్ జయంతి పురస్కరిస్తూకొని స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నవీన్,టోనీ రఘురాం రెడ్డి,వెంకట మాధవ,బండి వికాస్, మణి,జయకృష్ణమ రాజు, రాజేష్,నరసింహులు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేపట్టాలి

### రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ పిలుపు



ప్రజాభూమి, రాజంపేట: పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నియోజకవర్గంలోని కొంతమంది ముఖ్య నాయకులు, కార్యకర్తలతో రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి ఇంటికి చేరవేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదును ఒక మహాయజ్ఞంలా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు పవణ్ కళ్యాణ్ గారు ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నుండి తొలి విడత ఉద్యమి సభ్యత్వ నమట్టదు కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమట్టదు కార్యక్రమం మట్నదలవుతున్న సందర్భంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వివరించి, ప్రజలను చురుగ్గా భాగస్వాములను చేయాలని నాయకులకు సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని, పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరికీ లభించే ప్రయోజనాలను వివరించాలని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసేలా వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా ఇప్పటికే భారీగా చేరికలు జరుగుతున్నాయని, సభ్యత్వ నమోదు ద్వారా పార్టీకి మరింత జవజీవాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయక్రిష్ణ, నరసింహ, గురివిగారి వాసు, నరసయ్య, కొరముట్ల హరి, అవ్వారు రవిశంకర్, అబ్బిగారి గోపాల్, బాబీ, గంగయ్య, షణ్ముఖ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తల్లితండ్రుల కష్టాన్ని గుర్తించి విద్యార్థులు కష్టపడి చదవాలి

### తపస్య జూనియర్ కళాశాలలో సరస్వతీ పూజ కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల
తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి విద్యార్థులు కష్టపడి చదవాలి అని తపస్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ చంద్ర ప్రసాద్ రెడ్డి, గురు స్వామి వెంకటరామిరెడ్డి లు అన్నారు. గురువారం స్థానిక తపస్య జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ చంద్ర ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో సరస్వతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను గురు స్వామి వెంకటరామిరెడ్డి చేతులమీదుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థుల హాల్ టికెట్లు,పరీక్ష సామాగ్రి పూజా కార్యక్రమంలో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లితండ్రులు తాము పడే కష్టాలను పిల్లలు పడకూడదని వాళ్లు కష్టం చేస్తూ అప్పులు చేసి పిల్లలను చదివిస్తారని వారన్నారు. ఈ కాలం పిల్లలు అంత చేసిన తల్లిదండ్రులను లెక్కచేయరన్నారు.అలా కాకుండా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, ఒక గోల్ సాధించాలని పట్టుదలతో ముందుకు వెళితే గమ్యాన్ని సాధించవచ్చు అన్నారు. ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు మొబైల్ ఫోన్ పక్కన పెట్టి చదువు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు నిర్లక్ష్యం వహిస్తే, భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. నిర్లక్ష్యంతో జీవితాలను పాడు చేసుకోకుండా గమ్య స్థలాలను అధిగమించి అటు తల్లిదండ్రులకు విద్య నేర్పించిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకు రావాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జయమ్మ మృత దేహానికి నివాళులు అర్పించిన అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, సిద్దవటం: మండల కేంద్రమైన సిద్ధవటంలోని బీసీ కాలనీకి చెందిన చిన్న వెల్లి జయమ్మ (65) అనారోగ్యంతో మృతి చెందడం పట్ల రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న జయమ్మ, బుధవారం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అతికారి క్రిష్ణ గురువారం జయమ్మ నివాసానికి చేరుకుని, ఆమె మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, జనసేన పార్టీ మండల నాయకుడు షేక్ మహబూబ్ బాషా, గంగయ్య మరియు ఇతర ముఖ్య నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## భారత జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజు

- శౌర్యం--ధర్మపాలనకు చిహ్నమైన మహావీరునికి ఘన నివాళులు
- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె
భారత జాతి గర్వకారణమైన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ..శౌర్యం, పరాక్రమం, ధర్మపాలనకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజు యువతరానికి స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు. తన మతాన్ని కాపాడుకుంటూనే పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక దృక్పథం గల మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. పటిష్ఠమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడిగా, రాజనీతిజ్ఞుడిగా శివాజీ మహారాజు దేశ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించారని తెలిపారు. ఆయన ఆలోచనలు, ఆచరణలు నేటి సమాజానికి మార్గదర్శకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లికార్జున, రమేష్ రెడ్డి, కృష్ణ, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చత్రపతి శివాజీ 396వ జయంతిని పురస్కరించుకుని చరిత్ర మరియు తెలుగు శాఖల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్, తెలుగు శాఖ అధ్యక్షులు డా. ఎల్. నాగలక్ష్మీ దేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చరిత్ర శాఖ అధ్యాపకులు బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ హిందూ సామ్రాజ్యాన్ని పునరుద్ధరించడంలో చత్రపతి శివాజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన 17వ శతాబ్దంలో హిందూ సంస్కృతి, నాగరికతను రక్షించడంలో చేసిన ప్రయత్నాలను కూడా ప్రస్తావించారు. ఆయన సైన్య నిర్వహణ మరియు పాలన విధానాలు నేటి పరిశోధనలకు ప్రేరణగా ఉంటాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డా. పొట్లన్నగారి మాధవరావు, డా. మల్లీశ్వరమ్మ, కిరణ్మయి, షఫీ షద్దీన్, తేజేంద్ర, రేష్మ, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### భారీ కేకు కట్ చేసిర్యాలీ నిర్వహించిన యువకులు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని శ్రీరామ థియేటర్ బైపాస్ రోడ్డులో చత్రపతి శివాజీ 396వ జయంతి ని పురస్కరించుకుని రాజేశ్వరి, కొంగనపల్లె మురళి,నాగచైతన్య ,కార్తీక్ ,బాలాజీ ,తేజ, కిరణ్, లిఖిత్, నా ఆధ్వర్యంలో వాన సంచాలు తెలుస్తూ చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేకులు కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ హిందూ సామ్రాజ్యాన్ని పునరుద్ధరించడంలో చత్రపతి శివాజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన 17వ శతాబ్దంలో హిందూ సంస్కృతి, నాగరికతను రక్షించడంలో చేసిన ప్రయత్నాలను కూడా ప్రస్తావించారు. ఆయన సైన్య నిర్వహణ , పాలన విధానాలు నేటి పరిశోధనలకు ప్రేరణగా ఉంటాయని గుర్తుచేశారు. యువత ఆయన అడుగుజాడలలో నడవాల న్నారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీని నిర్వహించి చత్రపతి శివరాజ్ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగింప జేశారు.ఈ కార్యక్రమంలో యువకులు ప్రజలు పాల్గొన్నారు.



## టిడిపి నేత మామిడి శ్రీనివాసులు చిత్రపటానికి అతికారి క్రిష్ణ నివాళులు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఒంటిమిట్ట మండల మాజీ టీడీపి అధ్యక్షుడు దివంగత మామిడి శ్రీనివాసులు దశదిన కర్మ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్నకొత్తపల్లిలోని శ్రీనివాసులు స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ పాల్గొన్నారు. ముందుగా మామిడి శ్రీనివాసులు చిత్రపటానికి అతికారి క్రిష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసులు గారు పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. వారి మరణం దురదృష్టకరమన్నారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల సింగిల్ విండో అధ్యక్షుడు జయకృష్ణ, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయినాథునికి ప్రత్యేక పూజలు

### ప్రత్యేక అలంకారంలో సాయినాథుడు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా కు విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినా ధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభి షేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. అనంతరంస్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# శ్రీవారి సేవలో పరిమళిస్తున్న పుష్పాలు

- ఏడాదికి 2.70 లక్షల కిలోల పుష్పాల వినియోగం
- శ్రీవారికి ప్రతిరోజూ 300 కిలోల పుష్పాలతో పుష్ప కైంకర్యం
- భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో 61 ఎకరాల్లో విస్తరించిన టీటీడీ ఉద్యానవనాలు
- శ్రీవారి పుష్ప కైంకర్యానికి వెన్నుముకగా టీటీడీ ఉద్యానవన విభాగం
- దాతల సహకారంతో పుష్పోత్పత్తి, ఉద్యానవన సంరక్షణ

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల: పురాణాల్లో పుష్ప మండపంగా పిలువబడిన కలియుగ వైకుంఠమైన తిరుమల క్షేత్రంలో శ్రీవారి పుష్ప కైంకర్యానికి విశేష ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా నభూతో న భవిష్యత్ అన్న చందంగా తిరుమల లో స్వామివారికి అనునిత్యం పుష్ప కైంకర్యాలు నిర్వహిస్తుంటారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన పుష్ప కైంకర్యాలకు నిర్విఘ్నంగా పుష్పాలను సరఫరా చేస్తూ స్వామివారి పుష్ప కైంకర్యాలకు టీటీడీ ఉద్యానవన విభాగం వెన్నుముకగా నిలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యానవన విభాగం 1991 నుండి తిరుమల, తిరుపతిలోని ఉద్యానవనాల అభివృద్ధి, సంరక్షణతో పాటు శ్రీవారి ఆలయానికి అవసరమైన పుష్పాల సరఫరాలో కీలక పాత్ర పోషిస్తోంది. తిరుమల, తిరుపతిలో కలిపి మొత్తం 61 ఎకరాల విస్తీర్ణంలో భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో టీటీడీ ఉద్యానవనాలు విస్తరించి ఉన్నాయి. ఇందులో 54 ఎకరాలు అలంకార ఉద్యానవనాలు, మిగిలిన 7 ఎకరాలు పుష్పోత్పత్తి తోటలుగా వినియోగంలో ఉన్నాయి. తిరుమలలో ఏడాదికి దాదాపు 450కు పైగా ఉత్సవాలు, వైదిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో, పుష్పాల అవసరం భారీ స్థాయిలో ఉంటుంది. శ్రీవారి ఆలయం, ఉప ఆలయాలకు సంవత్సరానికి సుమారు 2.60 లక్షల నుంచి 2.70 లక్షల కిలోల పుష్పాలు అవసరమవుతుండగా, ప్రతిరోజూ నిత్య ధూపదీప నైవేద్యాలకు సగటున 300 కిలోల పుష్పాలు వినియోగిస్తున్నారు. తిరుపతిలోని స్థానిక ఆలయాలు, బయటి దేవాలయాల అవసరాలకు అదనంగా సంవత్సరానికి సుమారు 3 లక్షల కిలోల పుష్పాలు సరఫరా అవుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశ, విదేశాల నుండి పుష్పాలను సేకరించడంతో పాటు ఎప్పటికప్పుడు పుష్పాలను సరఫరా చేసేందుకు శ్రీవారి పుష్ప కైంకర్యంలో టీటీడీ






ఉద్యానవన విభాగం విశేష కృషి చేస్తోంది. బ్యాంకాక్, మలేషియా, ఇంగ్లాండ్, అమెరికా వంటి దేశాల నుండి కూడా నాణ్యమైన పుష్పాలను సేకరిస్తూ టీటీడీ ఉద్యానవన విభాగం స్వామివారి కైంకర్యాల కు పుష్పాలను సరఫరా చేస్తోంది. ప్రతి ఏడాది కార్తీక మాసంలో వచ్చే శ్రీవారి జన్మ నక్షత్రమైన శ్రవణ నక్షత్రం రోజున నిర్వహించే పుష్పయాగ మహోత్సవానికి 16 నుండి 18 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను సేకరించడం జరుగుతోంది. ఆరోజున స్వామివారికి ప్రతిరోజూ సమర్పించే అన్ని రకాల పుష్పాలు, పత్రాలను దాదాపు 10 టన్నులు సేకరించి పుష్ప కైంకర్యం చేసేందుకు టీటీడీ ఉద్యానవన విభాగం కీలక పాత్ర పోషి స్తోంది. టీటీడీ మూడు మార్గాల్లో పుష్పాలను సమకూర్చుకుంటోంది. టీటీడీ సొంత పుష్ప తోటలు, భక్తుల విరాళాలు మరియు రిజిస్టర్డ్ రైతు సంఘాల ద్వారా కొనుగోలు చేసి పుష్పాల సరఫరా నిర్వహిస్తున్నారు. ఇదే విధంగా, తిరుమ ల, తిరుపతి పరిసరాల్లోని అలంకార ఉద్యానవ నాలు, సర్కిళ్ల సంరక్షణలో దాతల పాత్ర విశేషం గా ఉంది. మొత్తం 20 ప్రాంతాల్లో దాతల సహకారంతో ఉద్యానవనాల సంరక్షణ జరుగు తుండగా, ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో మరో 16 ప్రాంతాల్లో ప్రత్యక్షంగా నిర్వహణ చేపడుతున్నారు. గీతోపదేశం పార్క్, నామాల పార్క్, గరుడ సర్కిల్, లేపాక్షి సర్కిల్, శ్రీవారి పుష్ప ఉద్యానవనం వంటి ప్రాంతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. టీటీడీ ఉద్యా నవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రకృతి అందాలతో కూడిన ఉద్యాన వనాలను పరిరక్షిస్తూ, భక్తులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందిస్తూ టీటీడీ ఉద్యానవన విభాగం ఆదర్శంగా నిలుస్తోంది.

## గుడిమల్లం గుండ్లకండిగ టిడిపీ బూత్ లలో పార్టీ బలోపేతం



ప్రజా భూమి ప్రతినిధి :ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం గుండ్లకండ్రిగ బూత్ లలో టీడీపీ పార్టీ భలోపేతం చేయటం కోసం చర్చిచుకోవటం జరిగింది. ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ ఛైర్మన్ సదాశివమ్ గుడిమల్లం పరశురామేశ్వర స్వామి గుడి ఛైర్మన్ బత్తల గిరి నాయుడు హాజరైనారు ,గ్రామాలలో సూపర్ సిక్స్ గురించి మంచి స్పందన ఉన్నది అని పెద్దలు చెప్పడం జరిగింది, అదేవిదంగా బడ్జెట్ లో అందరికి న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయించటం జరిగింది అని చర్చిచుకోవటం జరిగింది, గ్రామాలలోని కొన్ని సమస్యలను కూడ నాయి బ్రాహ్మణ చైర్మన్ సదాశివామ్ కి వివరించటం జరిగింది, వారు మీ సమస్యలను పై స్థాయికి తీసుకొనివెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో క్లస్టర్ఇంచార్జెస్ కేశినేని సుబ్రహ్మణ్యండ బాబు నాయుడు, సురేష్, పద్మనాభనాయుడు, మస్తాన్, శ్రీధర్ నాయుడు,బత్తినాయుడు, దామునాయుడు, నాదముని నాయుడు, మునేశ్వర్ నాయుడు,శేఖర్ వై మనోహర్ నాయుడు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా శామ్యూల్ అరవింద్ నియామకం




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా జి.శామ్యూల్ అరవింద్ ను కళాశాల విద్యా కమిషన్ నియామకం చేసింది.ఇది వరకే పనిచేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డి.సుజాత గారి యాజమాన్య తీరును నిరసిస్తూ గతంలో అనేకమార్లు విద్యార్థులు ప్రజా సంఘాలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ క్రమంలో సత్యవేడు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి నాగరాజు గారికి పిటిషన్ సమర్పించారు.ఈ నేపథ్యంలో కళాశాల విద్యా కమిషన్ ప్రిన్సిపాల్ సుజాత గారిపై చర్లలో భాగంగా ఓడి పై పుంగనూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీ చేస్తూ, జి.శామ్యూల్ అరవిందున్ను నూతన ప్రిన్సిపాల్ గా నియామకం చేసింది.ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన జి.శామ్యూల్ అరవింద్ గారిని కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని,విద్యార్థులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని,విద్యార్థులు మాట్లాడుతూ మా శ్రేయస్సును మరియు కళాశాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమ సమస్యలను పరిష్కరించడానికి సహకరించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారికి సత్యవేడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి నాగరాజు కి, పాత్రికేయులకు, కళాశాల పూర్వ విద్యార్థి సంఘ నాయకులు రాజా (అడ్వకేట్),రవి మరియు ప్రజా సంఘ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలి- ఎమ్మెల్యే పులివర్తి నాని

### శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

ప్రజాభూమీ ప్రతినిధి,రామచంద్రపురం



విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు చంద్రగిరి కోట నుండి విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించినందున చంద్రగిరి కోటలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని ) డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కోరారు. గురువారం శాసనసభ సమావేశాలలో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలుకి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయముకు చాలా అనుబంధం ఉందని గుర్తు చేశారు. శ్రీకృష్ణదేవరాయలు తన ఇద్దరు భార్యలైన చిన్నాదేవి, తిరుమలదేవి లతో శ్రీనివాస మంగాపురంలో బస చేసి , కళ్యాణ వెంకన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి కృషి చేశారన్నారు. శ్రీవారి మెట్లు మార్గం ద్వారా కుటుంబ సభ్యులతో తిరుమలకు వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని ఏడు వారాలు దర్శించుకున్నట్లు, భారీగా వజ్ర వైఢూర్యాలను స్వామివారికి విరాళంగా అందించినట్లు శాసనాలు తెలుపుతున్నాయని డిప్యూటీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పందించి అలాంటి మహోన్నతమైన చక్రవర్తి విగ్రహం ఏర్పాటుకు మేము కూడా సహకరిస్తాం విగ్రహాన్ని సిద్ధం చేయండి..... ప్రభుత్వ అనుమతితో విగ్రహాన్ని నిర్మిద్దామని హామీ ఇచ్చారు. జనవరి 17న నిర్వహించే శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని శాసనసభలో ప్రసంగించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపడతామని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఎమ్మెల్యే పులివర్తి నానికి హామీ ఇచ్చారు. చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు, శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శాసనసభలో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ప్రస్తావించడంతో చంద్రగిరి నియోజకవర్గంలోని బలిజ, కాపులు, రాయల్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాజరాజేశ్వరి ఆలయంలో మహాచండీ హోమం



ప్రజాభూమి ప్రతినిధి: రేణిగుంట

శ్రీ రాజరాజేశ్వరీదేవి జ్ఞానపీఠంలో మహాచండీ హోమం, మహాశివలింగ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు 27 దేశాల నుంచి విదేశీయులు హాజరై హిందూ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా,చీర కట్టుబొట్టు ఆచరిస్తూ పాల్గొనడం విశేషం. రేపు ఉదయం జరిగే హోమపూజా కార్యక్రమాలకు భారీగా భక్తులు తరలిరానున్నారు. జ్ఞానపీఠ పీఠాధిపతి శ్రీ మూర్తి స్వామి, విదేశీయులకుఅపూర్వ స్వాగతం పలుకుతూ ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నారు ..

## చరణ్ తేజ భౌతిక కాయానికి చెవిరెడ్డి కుటుంబ సభ్యుల ఘన నివాళులు..!

- ఆయన మరణం పార్టీకి, తమకు ఎన్నటికీ తీరని లోటు
- ఆ కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటామని భరోసా
- చరణ్ తేజ పిల్లలను అక్కున చేర్చుకున్న మోహిత్ రెడ్డి
- ఆ కుటుంబాన్ని ఓదార్చిన చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చరణ్ తేజ మృతి పట్ల చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుదిపట్ల అరుంధతి వాడకు చెందిన చరణ్ తేజ భౌతిక కాయానికి గురువారం చెవిరెడ్డి కుటుంబ సభ్యులైన చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చరణ్ తేజ తమ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా పెరిగిన వ్యక్తని, ఆయన మరణం తాము జీర్ణించుకోలేక పోతున్నట్టు స్పష్టం చేశారు. అతి చిన్న వయస్సులో అయనను మృత్యువు కబళించడం దురదృష్టకరమన్నారు. అతని కుటుంబానికి తామంతా తోడుగా నిలబడి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చరణ్ తేజ ఇద్దరు కుమారులను తన దగ్గరకు తీసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ పిల్లల భవిష్యత్తుకు తన వంతు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు కుటుంబ సభ్యులు అందరినీ ఓదార్చి ధైర్యం చెప్పారు. చరణ్ తేజ మరణం తమకు ఎన్నటికీ తీరని లోటని ఆవేదన చెందారు. చరణ్ తేజ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి కుటుంబ సభ్యులతో పాటు తిరుపతి రూరల్, చంద్రగిరి మండలాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు.



## వృథా అవుతున్న పంచాయతీ నీరు: వేసవి ముంగిట ప్రజల ఆందోళన



ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట

వేసవి కాలం అప్పుడే సెగలు పుట్టిస్తోంది. చుక్క నీటిని కూడా పొదుపుగా వాడుకోవాల్సిన తరుణంలో, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేల లీటర్ల రక్షిత మంచినీరు వృథాగా డ్రైనేజీ పాలవుతోంది. రేణిగుంట పరిధిలోని పాంచాలి నగర్, ట్రాన్స్‌ఫార్మర్,వీధి ఏరియాలోనెలకొన్న ఈ సమస్యపై స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధిలోని పంచాయతీ నీటి కొళాయిలు దెబ్బతిని ఉండటంతో, నీరు వదిలిన ప్రతిసారీ భారీగా వృథా అవుతోంది. పంచాయతీ సిబ్బంది గంటల తరబడి నీటిని వదలడం వల్ల, కొళాయి కనెక్షన్ఉన్నఇళ్లలోని ట్యాంకులు నిండిపోయి నీరు వీధుల పాలవుతోంది. వేసవిలో నీటి ఎద్దడి రాబోతుందని తెలిసినా, లీకేజీలను అరికట్టడంలో అధికారులు చొరవ చూపకపోవడం గమనార్హం. ఒకవైపు నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తామనే అధికారులు, పాంచాలి నగర్లో వృథా అవుతున్న నీటిని మాత్రం పట్టించుకోవడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వేసవి ముదిరితే తాగునీటి కోసం అలమటించాల్సి వస్తుంది. అని స్థానిక నివాసితులు వాపోతున్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి పాంచాలి నగర్ వీధి కొళాయిలకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. నీటి సరఫరా సమయాన్ని క్రమబద్ధీకరించి, నీటి వృథాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్న విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

### బాధిత కుటుంబాలకు ఎల్వోసీ పత్రాలు అందజేసిన కూటమి నేతలు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో సీఎం సహాయనిధి కి సంబంధించిన రెండు లేఖలను లబ్ధిదారులకు అందచేశారు.. 56 వ డివిజన్ కు చెందిన తాడికొండ మహేష్ ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతున్నాడు.. చికిత్స చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను కలిసి పరిస్థితిని వివరించారు. ఆయన ఎమ్మెల్యే ను సంప్రదించగా మెరుగైన వైద్యం కోసం 4,06,000/- రూపాయల సాయం అందించాలని కోరుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం లేఖ రాసారు. అదేవిధంగా 40 వ డివిజన్ కు చెందిన నందికనుమ మహేంద్ర నరాలకు సంబంధించిన వ్యాధి తో బాధ పడుతూ ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించగా ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పందించి మెరుగైన వైద్యం కోసం 4,00,000/- రూపాయల సాయం కోరుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి లేఖ రాసారు.. వీటికి సంబంధించిన ఎల్వోసీ పత్రాలను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితుల కుటుంబ సభ్యులకు అంద చేశారు.. కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ నాయకులు మైలవరపు దుర్గారావు, మువ్వల వెంకట సుబ్బయ్య , కూటమి నాయకులు , సుజనా మిత్రలు పాల్గొన్నారు...

## బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధానకార్యదర్శిగా చిత్తూరు చిరంజీవి

### మండల ప్రధాన కార్యదర్శిగా వేమూరు గురుమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

తిరుపతి జిల్లా అధ్యక్షులు కంభం లోకనాదం ఆధ్వర్యంలో బీసీ సంఘం బలోపేతం దిశలో భాగంగా తిరుపతి బీసీ కార్యాలయ లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం చంద్రగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా రామచంద్రాపురం మండలం సొరకాయలపాలెం గ్రామానికి చెందిన చిత్తూరు చిరంజీవిని మరియు రామచంద్ర పురం మండల బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా వేమూరు గురుమూర్తి ని నియమిస్తూ ఉత్తర్వుల జారీ చేస్తూ వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు మధు మార్గచార్యులు, పి. జ్యోతి, జిల్లా ఐటీ విభాగం , మండల అధ్యక్షుడు కోటి యాదవ్ మరియు బీసీ సంఘ నేతలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతిని చత్రపతి శివాజీ ఘనంగా జరుపుకోవడం జరిగింది... చత్రపతి శివాజీ సనాతన ధర్మానికి చేసినటువంటి సేవా హిందువుల పట్ల ఆయన చూపినటువంటి మక్కువ భారతదేశన్ని అన్య మతాల నుండి కాపాడి వారిని తరిమికొట్టి హిందువులకు వెలనేని సేవను ఘటించిన సేవకుడు యోధుడు వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్... ఈ సందర్భంగా... ఆయన చేసినటువంటి సేవలను గుర్తు తెచ్చుకుంటూ ఆయన జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజు సర్కిల్ నందు ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి, స్వీట్లు పంచి వేడుకలు జరుపుకోవడం జరిగింది...ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్నవారు...భారత్ ఆర్గనైజేషన్ ఆఫ్ సోషల్ సర్వీస్ (బాస్) వ్యవస్థాపకులు శ్రీపురం సుధాకర్ ,మరాఠియూ ఆర్. ఎస్. ఎస్, హిందూ చైతన్య వేదిక, ఛత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు మంగి రెడ్డి ప్రబంధకారిని సరస్వతి శిశు మందిర్, సుబ్రహ్మణ్యం రెడ్డి శ్రీకాళహస్తి కండ కార్యవాహ ఆర్ఎస్ఎస్, సురేష్ ఖండకారికారిణి, హిందూ చైతన్య వేదిక సుమన్ ఖండ కార్యదర్శి, ప్రసాద్ కోశాధికారి భారత్ ఆర్గనైజషన్ ఆఫ్ సోషల్ సర్వీస్, కృష్ణ రెడ్డి, పసుపులేటి నవీన్, సతీష్ మహేష్ శేఖర్, రాజ శేఖర్, నేతాజీ, కిరణ్ మని, టైలర్ వేణు, పసుపులేటి గిరి, తదితరులు పాల్గొన్నారు...



# హౌసింగ్ బోర్డు రోడ్ - ప్రాణాల పయనం





- రైల్వే స్టేషన్ ఎయిర్ బైపాస్ వరకు రద్దీ
- వేగం పెరిగే రోడ్డు భద్రత పై ముప్పు
- భక్తుల రాకపోకల సమయంలో ప్రమాదాలకు అవకాశం
- పాఠశాల మార్గం పిల్లలకు ప్రాణాలకు ప్రమాదం
- నేషనల్ హైవే అధికారులు నిర్లక్ష్యం ప్రజల ఆగ్రహం

ఒకప్పుడు నిదానంగా నడిచే వాహనాలు, ఇప్పుడు గాలివేగంతో దూసుకెళ్తున్నాయి. హౌసింగ్ బోర్డు రోడ్డుపై నడుస్తున్న ప్రతి ఒక్కరికీ ఇప్పుడు ఒక భయం ఎదురుగా వచ్చే వాహనం వేగం తగ్గుతుందా?. అన్నదే. శ్రీకాళహస్తిలో స్పీడ్ బ్రేకర్లు లేని ఈ మార్గం, రోజురోజుకూ ప్రమాదకరంగా మారిపోతోంది... రండి వివరాలకు వెళ్దాం....

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి పట్టణంలోని హౌసింగ్ బోర్డు రోడ్ ఇప్పుడు రహదారి కంటే ప్రమాదాల మార్గంగా మారింది. గతంలో వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ఇప్పుడు చరిత్రలో కలిసిపోయాయి. ఫలితంగా ఈ రహదారి మీద వాహనాలు గంటకు 100 కిమీ వేగంతో పరుగులు పెడుతుండటంతో, ప్రమాదాలు పెరిగిపోతున్నాయి.

**హౌసింగ్ బోర్డు రోడ్ ప్రాణాల పయనం**

శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ నుంచి ఎయిర్ బైపాస్ వరకు ఉన్న ఈ రహదారి ఇప్పుడు అత్యంత రద్దీ మార్గంగా మారింది. హౌసింగ్ బోర్డు, ఏపీ సీడ్స్, ఎయిర్ బైపాస్ ప్రాంతాల గుండా ప్రయాణించే వాహనాల రద్దీ వల్ల ఈ మార్గం మీద రోజూ వందలాది వాహనాలు కిక్కిరిసి తిరుగుతున్నాయి. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు వేగాన్ని తగ్గించడం లేదు. ఫలితంగా ప్రమాదాలు పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**పిల్లల రాకపోకలకే ముప్పు**

హౌసింగ్ బోర్డు రోడ్డు వెంబడి పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ప్రతి ఉదయం, సాయంత్రం విద్యార్థులు ఈ రహదారిని దాటుతూ ప్రయాణిస్తారు. ఈ సమయంలో వాహనాలు వేగంగా దూసుకెళ్లడం వల్ల చిన్నపిల్లలు తరచూ ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది. తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ స్పీడ్ బ్రేకర్లు లేవు ట్రాఫిక్ నియంత్రణ లేదు, పిల్లల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయి అని మండిపడుతున్నారు.

**భక్తులకు ఇబ్బందులు... యాత్రికులకు ప్రమాదాలు**

ప్రతిరోజూ వేలాది మంది భక్తులు శ్రీకాళహస్తేశ్వర స్వామి దర్శనానికి వస్తుంటారు.

వారిలో చాలా మంది రైల్వే స్టేషన్ నుంచి నడుచు కుంటూ ఆలయానికి వెళ్తారు. ఈ రహదారిలో వాహనాలు వేగంగా పరిగెత్తడం వల్ల భక్తులు ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. భక్తుల రక్షణ కోసం సరైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**నేషనల్ హైవే అధికారులు నిర్లక్ష్యం... ప్రజల ఆగ్రహం...**

గతంలో హౌసింగ్ బోర్డు రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినప్పటికీ, మరమ్మతుల సమయంలో అవి తొలగిపోయాయి. తరువాత తిరిగి ఏర్పాటు చేయలేదు..రోడ్డు పనులు చేశారు కానీ భద్రతా చర్యలు మర్చిపోయారు అంటూ ప్రజలు నేషనల్ హైవే అధికారులపై తీవ్రంగా విమర్శ లు చేస్తున్నారు. ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నా, అధికారులు కళ్లుమూసుకుని కూర్చున్నారు.

**తక్షణ చర్యలు అవసరం**

ప్రజలు, యాత్రికులు, పాఠశాల తల్లిదండ్రులు ఏకగామిగా ప్రభుత్వం, నేషనల్ హైవే శాఖ అధికారులను కోరుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు తిరిగి ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు, భక్తుల రక్షణ కోసం ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలి. శ్రీకాళహస్తి పట్టణం రోజురోజుకీ విస్తరిస్తూ ఉండగా, రోడ్ల భద్రత కూడా అదే స్థాయిలో ఉండాలని ప్రజల డిమాండ్. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. అధికారులు వెంటనే స్పందించాలి అని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 25 లోగా యూనిఫైడ్ కుటుంబ సర్వేను పూర్తి చేయండి

- జిల్లా ఎస్ జి ఎస్ డబ్ల్యూ అధికారి జివి నారాయణరెడ్డి.
- స్వర్ణ గ్రామ కార్యాలయం, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే తనిఖీ.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



జిల్లాలో యూనిఫైడ్ కుటుంబ సర్వేను 25 లోగా పూర్తిచేయాలని జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి జీవి నారాయణరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండ లంలోని సి రామాపురం, నెన్నూరు స్వర్ణ గ్రామ కార్యాలయాలను స్థానిక ఎంపీడీవో పులిరాం సింగ్, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి లతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయ సిబ్బంది యూనిఫైడ్ కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం స్వర్ణ గ్రామం ద్వారా చేపడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర, ఈకేవైసీ మరియు ఇంటి పన్నులు వసూళ్ల మొదలగు అంశములపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్షరాంధ్ర వాలంటరీ రిజిస్ట్రేషన్, సీనియర్ సిటిజెన్ల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు మరియు స్వర్ణ గ్రామం సిబ్బంది ఇంటి పన్ను వసూలను నగదు రూపంలో కాకుండా ఆన్లైన్ ద్వారా, ఫోన్ పే ద్వారా వసూలు చేయాలన్నారు. ఇంటి యజమానులు ఇంటి పనులకు నగదు రూపంలో ఎవరికి చెల్లించరాదని కోరారు. ఇంటి పనులు చెల్లించిన వారికి రసీదులు అందజేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సి.రామాపురం గ్రామపంచాయతీలోని ఆర్ సి పురం ఎస్టి కాలనీ, నెన్నురూ గ్రామపంచాయతీలోని పాత కందులవారిపల్లి గ్రామాలలో నందు ఎస్ జి ఎస్ డబ్ల్యు అధికారి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను తనిఖీ చేసి సచివాలయం సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. యూనిఫైడ్ కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వేలో సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా....? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రబాబు, వీఆర్వో ఝాన్సీ రాణి, స్వర్ణ వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# మఠం భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం డిమాండ్

- మోసపోయిన పేదలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి, మంత్రులకు లేఖలు
- సమస్య పరిష్కారం కాకపోతే హతిరాంజీ మఠం ఆఫీసును ముట్టడి చేస్తాం సిపిఎం హెచ్చరిక

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి రూరల్




మఠం భూములు కాపాడాలని కోరుతూ మోసపోయిన 32 మంది పేదలకు న్యాయం చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో పోస్టు ఆఫీస్ నందు ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, రెవిన్యూ శాఖ మంత్రి అలగాని సత్యప్రసాద్ కి, హోం మంత్రి అనిత కి విద్యాశాఖ మంత్రులు నారా లోకేష్ కి లేఖలు వాటికి సంబంధించిన ఆధారాలతో పోస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ జయచంద్ర డాక్టర్ పి సాయి లక్ష్మి కమిటీ నాయకులు మహేష్ రమేష్ ఏలుమలై




కుమార్ రెడ్డి తదితరులు పోస్ట్ చేయడం జరిగింది.....తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ సర్వేనెంబర్ 13 లో ఒకటి తొమ్మిది ఎకరాల భూమిని 32 మంది కూలీనాలీ చేసుకున్న పేదలు కొనుక్కోవడం జరిగింది. అక్కడ కొన్న పేదలంతా కూలి పని మేస్త్రి పని పెయింటింగ్ పని ఆటోలు నడుపుతూ రూపాయి రూపాయి కూడా పెట్టి బంగారు నగలు తాకట్టు పెట్టి భార్యలో పుస్తెలు తాకట్టు పెట్టి అప్పులు చేసి 2014లో కొనుగోలు చేయడం జరిగింది... 2014 నుంచి కొనుగోలు చేసిన అప్పటివరకు రామసుబ్బారెడ్డి ఆ భూమి నాది అని చెప్పి అక్కడికి రాలేదు. ఆ తర్వాత 2023లో కొచ్చి శేషగిరిరావు ఇది మొత్తం భూమి మాది టైటిల్ నా పేరుతో ఉందని నాకు డిక్లేర్ అయిందని ఆ భూమి మీదికి రావడం జరిగింది. అప్పటికే తమ మోసపోయినామని గ్రహించిన కొంతమంది పెద్ద మనుషులతో ఏర్పాటు చేసుకొని శేషగిరిరావు 54 లక్షల డబ్బులు చెల్లించి డాక్యుమెంట్ రాసుకోవడం జరిగింది . ఆ తర్వాత రామ సుబ్బారెడ్డి సంవత్సర రోజుల క్రితం భూమిలోకి వచ్చి నిర్మాణంలో ఉన్న ఇళ్లను జెసిబి తో కూల్చివేశాడు. వందల మంది రౌడీలు ఏర్పాటు చేసుకొని ఆ స్థలంలోకి వెళ్లిన ప్రతి ఒక్కరిని గాయపరచడం జరిగింది. అధికార పార్టీ అండదండలతో ఆ పేదలను భయ భ్రాంతులకు గురిచేశారు. రామ సుబ్బారెడ్డి ని అరెస్ట్ చేయాలని కోరుతూ ఆర్డిఓ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగిం ది..... ఇప్పటి వరకుఅధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో ముఖ్యమంత్రులకు మంత్రులకు లెటర్ రాయడం జరిగింది. కాబట్టి ఈ సమస్యను మట్టం అధికారులు మరియు ప్రభుత్వం జోక్యం చేసుకొని మోసపోయిన పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్ర మంలో రమేష్, ఎలుమలై, కుమార్ రెడ్డి,శేఖర్, కోటయ్య, వరముని,నరసింహ,సతీష్, ధరణి లక్ష్మి సుగుణ కొండయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రతిరైతు రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి -మండల వ్యవసాయ అధికారి ప్రపూర్ణ

ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.



యర్రావారిపాలెం మండల వ్యవసాయ అధికారి ప్రపూర్ణ మాట్లాడుతూ మండలంలో దాదాపు 932 మంది రైతులు రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోలేదు కావున పెండింగ్ ఉన్న రైతుల వివరాలు రైతు సేవా కేంద్రం నందు ఉన్నాయి రైతులు అందరు మీ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి మీరైతు విశిష్ట సంఖ్య తప్పకుండా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ప్రపూర్ణ తెలిపారు..పీఎం కిసాన్ అమౌంట్,అన్నదాత సుఖీభవ డబ్బులు, వ్యవసాయ సంబంధిత పథకాలు రావాలంటే. రైతు కు ఈ గుర్తింపు సంఖ్య తప్పకుండా ఉండాలన్నారు. కావున ప్రతి రైతు ,రైతు సేవా కేంద్రం లో మీ వివరాలు చెప్పి రైతు విశిష్ట సంఖ్య చేసుకోవాలని తెలిపారు.

# గర్జించిన అనుపల్లి మారుమోగిన స్వరాజ్య నినాదం

- ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు
- 200 బైక్‌లతో భారీ ర్యాలీ, కేతనం ఎగురవేసిన యువత
- 100 కేజీల భారీ కేక్ కట్, హోరెత్తిన జై శివాజీ నినాదాలు







ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

అతడు కేవలం కిరీటం ధరించిన రాజు మాత్రమే కాదు, బానిస సంకెళ్లను తెంచుకున్న అజేయ శక్తి. అన్యాయంపై ఎక్కుపెట్టిన అస్త్రం, తరతరాలకు తరగని స్ఫూర్తి ప్రదాత. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా రామచంద్రపురం మండలంలోని అనుపల్లి గ్రామంలో గురువారం అపూర్వ దృశ్యం ఆవిష్కృతమైంది. దేశభక్తి విస్ఫోటనాన్ని తలపిస్తూ యువత నిర్వహించిన వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.

**కాషాయమయమైన వీధులు** :శివాజీ జయంతిని పురస్కరించుకుని స్థానిక యువత భారీ ఎత్తున కదం తొక్కారు. సుమారు 200 బైక్‌లతో చేపట్టిన మెగా ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. చేతిలో కాషాయ కేతనాలు పట్టుకుని యువత చేసిన నినాదాలతో అనుపల్లి వీధులు మారుమోగాయి. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం బాణసంచా పేలుస్తూ, 100 కేజీల భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో శివాజీ మహారాజ్ జీవితం ఒక గొప్ప మేనేజ్‌మెంట్ పాఠం అని పలువురు వక్తలు కొనియాడారు. ఎటువంటి వనరులు లేని కాలంలోనే సామాన్యులను సైనికులుగా మార్చి, స్వరాజ్యాన్ని స్థాపించిన ఆయన ధైర్యం సాహసాల నిఘంటువని పేర్కొన్నారు. ఎదురుదెబ్బలకు కుంగిపోకుండా కొత్త దారి వెతుక్కోవడమే శివాజీ నేర్పిన పాఠం. నేటి యువతకు ఆయన ఆశయాలే అసలైన మార్గదర్శమని యువత చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, పెద్దసంఖ్యలో యువతీ, యువకులు పాల్గొన్నారు.

# అబాకస్ పోటీల్లో చంద్రగిరి విద్యార్థుల జోరు- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి




స్థానిక బ్లూమింగ్ బడ్స్ పాఠశాల విద్యార్థులు అబాకస్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో పాఠశాల విద్యార్థులు గ్రేడ్ వారీగా అగ్రస్థానాలు సాధించి సత్తా చాటారు. పోటీలలో గ్రేడ్--1 విభాగంలో తోషిణి ప్రథమ, హర్షిత ద్వితీయ, చంద్రహాస్ రాజు తృతీయ స్థానాలు సాధించారు. గ్రేడ్--2లో కార్తిక్, హాసిని, చాతుర్య రెడ్డి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. గ్రేడ్--3 విభాగంలో కె. మోక్షిత్ రెడ్డి ప్రథమ స్థానం పొందగా, ఎస్. చాతుర్య యాదవ్ ద్వితీయ, టి. నిత్య తృతీయ స్థానాలను దక్కించుకున్నారు. అదేవిధంగా గ్రేడ్--4లో పి. రుషాంక్ రెడ్డి, వి. కుషల్, ఎస్. స్వీకృతి రెడ్డి ప్రతిభ చాటారు. గ్రేడ్--5లో పి. తనుశ్రీ ప్రథమ, భువనచంద్రా రెడ్డి ద్వితీయ, అల్తాజ్ తృతీయ స్థానాల్లో నిలిచారు. త్వరలో కడపలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలోనూ విద్యార్థులు రాణించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది. విద్యార్థుల గెలుపుకు సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను పాఠశాల నిర్వాహకులు అభినందించారు.

# బిజెపి కిషన్ మోర్చ జిల్లా కార్యదర్శిగా పొన్నా శంకర్ రెడ్డి

### పలువురు బిజెపి నాయకులు అభినందనలు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



తిరుపతి జిల్లా రామచం ద్రాపురం మండలం సి.రామాపురానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు పొన్నా శంకర్ రెడ్డిని ని బిజెపి కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా బుధవారం నియమించారు. ఈ మేరకు ఆయనకు ఉత్తర్వులను అందజేశారు. కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులైన శంకర్ రెడ్డి ని పలువు రు బిజెపి నాయకులు, కూటమి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తామని తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి పదవిని ఇచ్చిన పెద్దలకు జిల్లా అధ్యక్షులు సామాంచి శ్రీనివాసులు, చంద్రగిరి నియోజకవర్గ బిజెపి నేత మేడసాని పురుషోత్తం నాయుడు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులకు అందే విధంగా పనిచేస్తామని తెలిపారు. జిల్లాలో పార్టీ నాయకులు కలుపుకొని పార్టీ బలోపేతానికి పని చేస్తామని చెప్పారు.సుబ్రహ్మణ్యం యాదవ్, దుర్గం ప్రసాద్, దామినేటి శివ, మోహన్ రెడ్డి, బి లక్ష్మణ్ రెడ్డి, తులసి రామ్ రెడ్డి, జగదీష్ రెడ్డి లు పాల్గొన్నారు

# అవిలాల శానప్ప కాలనీలో 33 కె.వి విద్యుత్ తీగలు తొలగించాలి - గ్రామస్తుల వినతి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం అవిలాల శానప్ప కాలనీలో గుండా వెళ్లే 33 కె.వి విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని గ్రామస్తులు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక విద్యుత్ అదాలత్ స్పెషల్ బెంచ్ న్యాయమూర్తిని కోరారు.గురువారం ఈ మేరకు గ్రామ ప్రజల తరఫున వినతిపత్రం



సమర్పించారు. గ్రామంలో మధ్యగా వెళ్లే ఈ హైటెన్షన్ విద్యుత్ లైన్లు ప్రజలకు ప్రాణహానికరంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన ఘటనలను గుర్తు చేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు అన్నారు. ప్రస్తుతం కూడా తీగలు ప్రమాదకర స్థితిలో ఉ ండటంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకుని 33 కె.వి విద్యుత్ లైన్లను తొలగించాలన్నారు. సాధ్యంకాకపోతే భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు చేయాలని కోరారు.ఈ వినతిపత్రాన్ని వైఎస్సార్సీపీ తిరుపతి రూరల్ మండలం ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు శివ ఆధ్వర్యంలో గ్రామస్తులు సమర్పించారు.

# తిరుపతి జిల్లా అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం

**టీడీపీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ తిరుపతి పార్లమెంట్ కో ఆర్డినేటర్ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో "తిరుపతి జిల్లా అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుపై సమీక్షా సమావేశం" నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి మరియు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి "తుడా చైర్మన్, టీడీపీ తిరుపతి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి" పాల్గొన్నారు.ఈ సమావేశంలో తిరుపతి జిల్లాలో అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధాన పార్టీ కమిటీతో పాటు అనుబంధ విభాగాలు కూడా ఎంతో కీలకమని, తెలుగు మహిళ, తెలుగు యువత, బిసి, ఎస్సీ, ఎస్టీ సెల్, వాణిజ్య విభాగం. ఇలా మరిన్ని అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసి, పార్టీకి ఎప్పటినుండో కష్టపడి పనిచేసిన వారికి ఈ కమిటీల్లో సముచిత స్థానం కల్పించడంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం వస్తుందని, దీనిద్వారా తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని తెలియజేశారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 20 ఫిబ్రవరి 2025

# రాయలసీమ ప్రాజెక్టు ద్వారా అధిక ఆదాయాన్ని ఇచ్చే ఉద్యాన పంటల సాగు వైపు రైతుల దృష్టి సారించాలి -జిల్లాఉద్యాన అధికారి శ్రీ. బి.దశరథరామిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి: యర్రావారిపాలెం



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రాయలసీమ, ప్రకాశం జిల్లాల ఉద్యాన పంటల సాగు పెంపు పై 2026-27 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికపై గురువారం చిన్నగొట్టిగలు, ఎర్రావారిపాలెం ఉద్యాన అధికారి పరిధిలోని రైతు సేవా కేంద్రాల వ్యవసాయ ఉద్యాన సహాయకులు, ఎం.పీ.ఈ.ఓ లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి బి. దశరథామి రెడ్డి హాజరై 2026 - 27 సంవత్సరంలో రాయలసీమ ప్రకాశం జిల్లాల ప్రాజెక్టు కార్యాచరణ ప్రణాళిక పై రైతు సేవ కేంద్రాల సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో ప్రస్తుతం ఉన్న ఉద్యాన పంటల విస్తీర్ణానికి అదనంగా తక్కువ ఆదాయాన్ని ఇచ్చే సాంప్రదాయ వ్యవసాయ పంటల నుంచి అధిక స్థూల విలువ జోడింపు ఆదాయం వచ్చే ఉద్యాన పంటలు మామిడి, డ్రాగన్ ఫ్రూట్,పూలు,అరటి ,బొప్పాయి, కొబ్బరి,ఇతర తీగజాతి కూరగాయ పంటలు,వెదురు సాగు వైపు రైతులను ప్రోత్సహించవలసిందిగా రైతు సేవ కేంద్రాల సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగును ఉద్యాన సమగ్ర అభివృద్ధి మిషన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన , కొబ్బరి అభివృద్ధి మండలి పథకాల రైతులను ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. వీటి పై రైతులకు అవగాహన కల్పించి, ఆయా రైతులను కృషిమప్పేర్ యాప్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అనంతరం రైతులు ఉద్యాన అధికారుల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి ఆసియా సంబంధిత వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, ఎంపీఈవోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాపులూరు ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్ నిర్మాణం

ప్రజాభూమి ప్రతినిధి : నాయుడుపేట



నాయుడుపేట మండలంలోని కాపులూరు ఎస్టీ కాలనీలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి సుమారు పది లక్షల రూపాయల వ్యయం తో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. గత అనేక ఏళ్లుగా కాపులూరు ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు లేకపోవడంతో చిరుజల్లులకే వీధి రోడ్లు బురదమయంగా తయారై తాము ఇబ్బందులు పడేవారమని కాలనీవాసులు తెలియజేశారు. తమ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తోపాటు సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయించిన స్థానిక టిడిపి నేతకాపులూరు చక్రపాణి కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతన్నకు అండగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం

**-బీమాల భాస్కర్ - చిల్లకూరు మణి**

ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు



గత వైసిపి ప్రభుత్వంలో ఎదురైన చేదు అనుభవాలు మళ్ళీ పునరావృతం కాకూడదని, రైతన్నకు అండగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నదని తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ మరియు తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి కొనియాడారు.రైతును రాజుగా చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇందులో పంచ సూత్రాలు అయిన "(1) నీటి భద్రత, (2)డిమాండ్ ఆధారిత పంటలు, (3) అగ్రిటెక్, (4) ఫుడ్ ప్రాసెసింగ్, (5) ప్రభుత్వం నుంచి మద్దతు" అనే అంశాలకి అధిక ప్రాధాన్యత కల్పించి రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని గుర్తు చేశారు.వ్యవసాయం అనుబంధరంగాల కోసం 2026-27 బడ్జెట్‌లో లో రూ.13,598 కోట్లనుహొకేటాయిస్తూ ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి ఇరవై వేల చొప్పున "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన" పథకం క్రింద, 2025-26లో రెండవ విడత వరకు 46.86 లక్షల మంది రైతు కుటుంబాలకు 6,309.44 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని, అలాగే 2026-27కు గాను 6,600 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ప్రతిపాదించారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం బకాయి పెట్టిన ధాన్యం సేకరణకు సంబంధించిన పాత బకాయిలు 1,674.47 కోట్ల రూపాయలను చెల్లించి రైతులను ఆదుకున్న ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు దే అని కొనియాడారు.గత ప్రభుత్వం పాలనాకాలంలో రైతులు ఎదుర్కొన్న చేదు అనుభవాలను తొలగించి, 2025-26 సీజన్లో 51 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా చేసుకొని, దానిని పూర్తి పని చేసి రైతులకు అండగా నిలిచామని కొనియాడారు.గత 20 నెలల్లో రాష్ట్రంలో ఏ పంట ధర తగ్గినా..ఏ ఒక్క రైతూ నష్టపోకూడదన్న లక్ష్యంతో ధరల స్థిరీకరణకు గత బడ్జెట్‌లో 300 కోట్ల రూపాయలు పెట్టినప్పటికీ, దాదాపు రెట్టింపుగా 588 కోట్ల రూపాయలు ఖర్చుచేసి సుమారు లక్ష మంది రైతులను ప్రభుత్వం ఆదుకున్నదని తెలిపారు. ఇందులో తోతాపూరి మామిడి రైతులకు 190 కోట్ల రూపాయలు, కడప కర్నూలు ఉల్లి రైతుల నుంచి ఉల్లి కొనుగోలుకు 17.56 కోట్ల రూపాయలు, ఉల్లి పంట నష్ట పరిహారం కింద హెక్టారుకు రూ.25 వేలు ఉన్న పరిహారాన్ని 50 వేల రూపాయలకు పెంచి ఉల్లి రైతులకు 128.33 కోట్ల రూపాయలు చెల్లించారని, అలాగే, పొగాకు రైతులకు 240 కోట్ల రూపాయలు, కోకో రైతులకు 12 కోట్ల రూపాయలు చెల్లించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు నాగరాజు, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తెలుగు యువత తొట్టంబేడు మండల అధ్యక్షుడు బీమాల చంద్రబాబు ఏ చందు, సీనియర్ బిసి నాయకులు బీమాల వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నారయ్య మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు -గాలి మురళి నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు.



తిరుపతి పార్లమెంట్ శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని గుండెలుగుంట పంచాయతీ కొత్త కండ్రిగ హరిజనవాడకు చెందిన మెరిమి నారయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆయన భౌతికాయానికి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి మురళి నాయుడు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు సాలి రాజా,తొండు రమణయ్య,పోలి గురునాథం,తొన్నాటి సుబ్రహ్మణ్యం,మెరిమి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించిన 2026- 27 ఆర్థిక సంవత్సరమునకు గాను 11 కోట్లు ఆమోదం - జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించిన 2026- 27 ఆర్థిక సంవత్సరమునకు గాను 11 కోట్లు ఆమోదించడం జరిగిందని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రెడ్డి వారి గురువారెడ్డి పేర్కొన్నారు, గురువారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఆమోదంపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్ వి ఆర్ ఎస్ ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న నూతన భవనానికి సంబందించి త్వరగతిన పనులు, తొట్టంబేడు వరదయ్యపాలెం గ్రంథాలయాల పనులు పూర్తిచేయాలని ఇంజీనీరింగ్ అధికారులను ఆదేశించారు, సెస్స్ వసూలను వేగవంతం చేయాలని అధికారులను కోరుతూ, పుస్తక నిక్షిప్త కేంద్రాల సంఖ్య పెంపుదల చేయమని ఆదేశించారు, జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విధంగా వివిధ పోటీ పరీక్షలు సంబంధించిన ప్రత్యేక రిఫరెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నామని వివరించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బండారుపల్లి లో భాషోత్సవాలు 2026



ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండారుపల్లిలో లాంగ్వేజ్ ఫెస్టివల్స్ 2026 ఘనంగా జరిగాయి భాషోత్సవంలో భాగంగా ఈరోజు ఆంగ్ల భాష పైన మరియు హిందీ భాష పైన తెలుగు భాష పైన ప్రాము ఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి రాజ వేలు క్షుణ్ణంగా వివరించడం జరిగినది ప్రతి ఒక్కరూ భాషలపైన పట్టు సాధించే విధముగా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని తెలుగు భాషను తెలుగు రాష్ట్రాలలో, దేశవ్యాప్తంగా హిందీ భాష ను ఎలా ఉపయోగించాలో ఇంగ్లీషు భాషను ఎక్కడ ఎప్పుడు ఉపయోగించాలో వివరించడం జరిగినది. ప్రతి ఒక్కరూ భాష ల పైన పట్టు సాధించాలని కోరారు.ఆంగ్ల ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం విద్యార్థులకు వకృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు ఇంగ్లీష్ భాష పైన నిర్వహించి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రధానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, ద్వారకనాథరెడ్డి, సురేష్ బాబు, రాధా కుమారి, వెంకటేశులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాస్ - డిఎన్ఆర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం




రాష్ట్రీయ సేవ సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం రాస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటరత్నం గారు మరియు డైరెక్టర్ శ్రీ నాగరాజు గారు ఆదేశాలనుసారం నేడు కేవీబీ పురం మండలం ఓలూరు గ్రామం నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. డిఎన్ఆర్ హాస్పిటల్, తిరుపతి. వారు అందరికి , బిపి షుగర్ ఈసీజీ పరీక్షలు నిర్వహించి సమస్యలు వున్నవారికి జనరల్, ఆర్థో మరియు గైనకాలజిస్ట్ డాక్టర్లు వారికి సంబంధించిన సమస్యల మీద అవగాహన కల్పించడం జరిగింది. అందరికీ ఓపిగ్గా చూసి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ. కరుణాకర్ నాయుడు మాట్లాడుతూ సంఘ సభ్యులు కేవలం పొదుపు అప్పులే కాకుండా వారి ఆరోగ్యం, అభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని మాట్లాడుతూ రాస్ సేవలు గర్వించదగినది అని , వైద్య పరీక్షలు, కంటి ఆపరేషన్, వృత్తి శిక్షణలు , ఆటో శిక్షణ మహిళలు ఆర్థికంగా బలపడడానికి వారికి అవసరమైన శిక్షణలను అందించడంలో రాస్ ప్రముఖ స్థానాన్ని కలిగి ఉన్నది. సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం వంటివి తరుచు నిర్వహిస్తునారని కొనియాడారు. మహిళకు ప్రత్యేకించి ఎన్నో రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తుండడం దీని గమనించి రాస్ సంస్థ వారు ప్రతి నెలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరం అని తెలియజేశారు. రాస్ సంఘాలు సభ్యులు కు మాత్రమే కాకుండా వారి కుటుంబాలకి కూడా ఉపయోగపడడం చాలా ఆనందదాయకం అని శ్రీకాళహస్తి పరిసరాలలో ఈ విధమైన ఆరోగ్య మరియు అవగాహన కార్యక్రమాలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి గ్రామస్థాయిలో అనేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది మహిళలు , పురుషులు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. జెన్నీఫర్,స్వప్న , వీణా కుమారి, శోభా, సురేష్, మోహన్ రెడ్డి, హరి బాబు మొదలగు హాస్పిటల్ సిబ్బంది, పొదుపు సంఘాల ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ. కరుణాకర్ నాయుడు, ఫీల్డ్ అధికారులు ముకేశ్, వినోద్, స్వరూప, క్లస్టర్ లీడర్ తిలకవతి మహిళా సంఘ సభ్యులు పాల్గొనారు.

# భక్తులకు మజ్జిగ సేవ: ముందడుగు వేసిన ఏపీ గ్రామీణ బ్యాంక్

**-ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవా కార్యక్రమం**



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తీశ్వరుని శివరాత్రి బ్రహ్మోత్స వాలలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రం యొక్క కైలాస గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తుల సేవార్థం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ ఎన్ కామేశ్వరరావు ఆదేశాల మేరకు పట్టణంలో గల శ్రీకాళహస్తి, పానగల్, తొట్టంబేడు బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించబడింది. భక్తులకు ఉచితంగా 10,000 చల్లని మజ్జిగ పాకెట్స్ ను, 5,000 వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేస్తూ సిబ్బంది సేవచేసారు.ఉదయం నుంచే భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల, గిరిప్రదక్షిణ మార్గంలో ఈ సేవ భక్తులకు ఎంతో ఉపశమనం కలిగించింది.వేడిలో నడిచే భక్తులకు దాహార్తి నివారణ కోసం మజ్జిగ పంపిణీ చేయడం పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాలు తమ సంస్థ యొక్క సమాజశీ పట్ల ఉన్న బాధ్యతలో భాగమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్లు ఎం.వి. రమణయ్య, ప్రతాప్ కుమార్,బి.నరేష్ అసిస్టెంట్ మేనేజర్లు అశోక్ గాంధీ, పవన్,సోనిక బ్యాంకు సిబ్బంది శ్రీనివాస ప్రసాద్, రమేష్,అప్రైజర్ కదూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన నృత్య ప్రదర్శన తన్మయత్వంలో భక్తులు



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాజగోపురం వెనుక స్వర్ణముఖి నది ఒడ్డున ఏర్పాటు చేసిన ధూర్జటి కళా ప్రాంగణం లో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరిస్తున్నాయి. ఈనేపథ్యంలో దేవస్థానం కూడా స్థానికులకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరాం నగర్ కాలనీకి చెందిన ఎం.ఆర్. ప్రభాకర్,ఎం.ఆర్. దేవిల కుమార్తె యం.మౌనిషా బిటెక్ చదువుతోంది.ఆషా నాట్య కళా నిలయంలో ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మౌనిష ధూర్జటి కళా ప్రాంగణంలో మౌనిషా పౌర్ణమి చిత్రంలోని 'భరత వేదముగ,డమరుకం చిత్రంలోని 'శివ శివ శంకర', భరత నాట్యం,పాటలకు ఎంతో చక్కగా నృత్యం చేయడంతో పలువురు భక్తులను ఆకట్టుకుంది.చిన్నారి ప్రదర్శనకు భక్తులు మంత్రముగ్ధులయ్యారు.అనంతరం చిన్నారి మౌనిషాకు ధూర్జటి కళాప్రాంగణం ఇన్చార్జి ఆధ్వర్యంలో మెమెంటోతో పాటు ప్రశంసాపత్రంను అందించి దేవస్థానం కండువాతో సత్కరించారు.

# అసెంబ్లీ ప్రాంగణంలో భావి భారత పౌరుల సందడి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో ఈరోజు భావి భారత పౌరుల సందడి నెలకొంది. చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలు మరియు చట్టాల రూపకల్పనపై ప్రత్యక్ష అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మంది విద్యార్థులు సభను సందర్శించారు. గత ఏడు రోజులలో దాదాపు 1500 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించడం విశేషంగా నిలిచింది. సభా విరామ సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గారు మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి హోం మంత్రి అనిత చిన్నారులతో ముచ్చటించారు. విద్యార్థుల కళ్లలో కనిపించిన కుతూహలం, దేశం పట్ల వారికి ఉన్న బాధ్యతాయుతమైన ఆలోచనలు ఎంతో ముచ్చట కలిగించాయని మంత్రి అనిత తెలిపారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థపై భావి తరానికి గౌరవం పెంపొందించేలా ఇలాంటి విజ్ఞాన యాత్రలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.



ప్రజాభూమి
జనరల్ 11
శుక్రవారం 20 ఫిబ్రవరి 2025

# ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలి

## -జాయింట్ కలెక్టర్ అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్




ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలని జాయింట్ కలెక్టర్ , అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం



అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టిసి.వరుణ్, సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్ అహుడా వైస్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ , అహుడా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎంఐజి లేఅవుట్ లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారునికి మెరుగైన సేవలను అందించాలన్నారు. అక్రమంలో లేఅవుట్లను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం కింద అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. అథరైజ్డ్ లేఅవుట్లలో మూడేళ్ల తరువాత తక్కువ పురోగతి ఉన్న వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంఐజి పేమెంట్లు, రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్,ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనే లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఏక సభ్య కమిషన్ గా రాజీవ్ రంజన్ మిశ్రా నియామకం
- కమిషన్ నియామకంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు
- మిశ్రా కమిషన్ తో బీసీలకు మేలు : మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. దీనిలో భాగంగానే మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికే పరిమితం చేసిందన్నారు. దీనివల్ల బీసీలు ఎన్నో పదవులు కోల్పోయారన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దీనిలో భాగంగా దీనిలో భాగంగానే మాజీ ఐఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించిందన్నారు. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నామన్నారు. నా బీసీలు అంటూ వెనుకబడిన కులాలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కోత విధించి, సమాజంలో సగభాగమైన వెనుకబడి వర్గాల వారిని రాజ్యాధికారానికి దూరం చేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆది నుంచి బీసీల పక్షపాతి అని తెలిపారు. బీసీలకు జరిగిన ద్రోహాన్ని గుర్తించి, అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అందజేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ ను నియమించారన్నారు.

**రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ తో బీసీలకు మేలు :** ఏపీలో ఎస్సీ వర్గీకరణంపై నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా విజయవంతమైన పాత్ర పోషించిందని మంత్రి సవిత తెలిపారు. రాజీవ్ రంజాన్ మిశ్రా సమర్థత గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... ఆయన నేతృత్వంలో డెడికేటెట్ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిషన్ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య డెడికేటెడ్ కమిషన్ నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. డెడికేటెట్ కమిషన్ నియామకంపై బీసీ సంఘాలు సైతం హర్షం వ్యక్తంచేశాయి. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రులు లోకేశ్, సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదలు సాగు చేసుకుంటున్న భూములను కబ్జాకు యత్నిస్తున్న వైసీపీ నేతలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

- రీ-సర్వే ముసుగులో తండ్రి భూమిని కాజేసిన కుమార్తె.. చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి
- రెవెన్యూ అధికారుల రికార్డుల మాయాజాలం.. పట్టా భూమిని సర్కారు భూమిగా మార్చేశారు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు
- రవాణా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీటీడీ మెంబర్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ, ఏపీ కూరాకల, పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి: తిరుపతి జిల్లా దక్కిలి మండలం డి. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ నాయుడు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..తమ గ్రామంలో 1995వ సంవత్సరం నుండి సుమారు 40 ఎస్టీ కుటుంబాలు, 35 ఎస్సీ కుటుంబాలు సుమారు 100 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నాయి. కుటుంబానికి ఒక ఎకరం చొప్పున వర్షాధారంగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాం నుండి ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు ఈ పేద కుటుంబాలను భూముల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. మూడు దశాబ్దాలుగా సాగులో ఉన్న భూములను లాక్కోవాలని చూస్తున్నారు. ఈ సమస్యను దక్కిలి మండల తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాము. కానీ ఆయన తమకు న్యాయం చేయాల్సింది పోయి, వైసీపీ నాయకులు చెప్పినట్లుగా వింటూ తమపై ఒత్తిడి తెస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు రవాణా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీటీడీ మెంబర్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ, ఏపీ కూరాకల, పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన రెడ్డి తాతయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన భార్య చనిపోయిన తర్వాత తన పెద్ద కుమార్తె అయిన పోతల లక్ష్మి వద్ద ఉంటున్నాను. తనకు తమ గ్రామంలో సర్వే నెం. 65-1లో 1.85 ఎకరాల భూమి కలదు. ఇదే తనకు ఏకైక జీవనాధారం. ఇటీవలే ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే సమయాన్ని ఆసరాగా చేసుకున్న పెద్ద కుమార్తె, తనకు తెలియకుండా తనను నమ్మించి సంతకాలు తీసుకుని సదరు 1.85 ఎకరాల భూమిని తన పేరు మీద మార్పు చేసుకుంది. భూమి తన పేరు మీదకు మారిన వెంటనే తండ్రిని అని కనికరించకుండా ఇంటి నుండి వెళ్లగొట్టింది. ప్రస్తుతం తన చిన్న కుమార్తె వద్ద ఆశ్రయం పొందుతున్నాను. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి తనకు ఇప్పించాల్సిందిగా కోరాడు. వైఎస్ఆర్ కడప జిల్లా చెన్నూరు మండలం రుద్రభారతి పేటకు చెందిన బాపనపల్లి సాంబశివయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పరిధిలో సర్వే నెం. 125 లో గల 1.92 ఎకరాల భూమి కలదు. 2019 వరకు రికార్డులు సక్రమంగానే ఉన్నప్పటికీ, ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వ హయాంలో అడంగల్‌లో 'జాయి పట్టా' 'కోర్టు ఆర్డర్' అనే పదాలను తొలగించి ఆ భూమిని ప్రభుత్వ భూమిగా చూపిస్తూ ఆన్‌లైన్ నుండి తొలగించారు. గతంలో ఉన్న 'కొనుగోలు' అనే పదాన్ని తొలగించి, 'రీసన్ ఆన్ ఇయర్ 2013' అని మార్పు చేయడం వల్ల బ్యాంకు నుండి లోన్ పొందే అవకాశం లేకుండా పోయింది. 1/4 ఫారం, 10(1) రికార్డులలో పేర్లను తొలగించి 'సంరికార్డు' అని తప్పుగా నమోదు చేసి ఆన్‌లైన్‌లో బ్లాక్ చేశారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం ఓడూరు గ్రామానికి చెందిన దువ్వూరు కోటేశ్వర రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం. 1 లో 7.34 ఎకరాలు, సర్వే నెం. 73 లో 2.66 ఎకరాలు మొత్తం 10.00 ఎకరాల భూమిని 2004లో విక్రయ పత్రము (దస్తావేజు నెం. 2554/2004) ద్వారా కొనుగోలు చేశాను. గతంలోనే రెవిన్యూ రికార్డులలో పేరు నమోదు చేయించుకుని పట్టాదారు పాసుపుస్తకాలను కూడా పొందాను. అయితే సదరు భూమి 'ఇనాం భూమి' అనే నెపంతో అప్పట్లో చిల్లకూరు తహశీల్దారు పాసుపుస్తకాలను రద్దు చేశారు. తహశీల్దారు నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు సదరు భూమిని తిరిగి తన పేరున నమోదు చేయాలని పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ సర్వే నెం. 73 భూమిని పట్టా భూమిగా మార్చకుండా అధికారులు జాప్యం చేస్తున్నారు. దీనివల్ల రిజిస్ట్రేషన్ శాఖలోని నిషేధిత భూముల జాబితా నుండి ఈ భూమి తొలగింపునకు ఆటంకం కలుగుతోంది. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన దువ్వూరు సుధాకర్ రెడ్డి, రాజలక్ష్మి, దేవారెడ్డి మణెమ్మ, మాధవి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం, తణుకుమాల రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 123-1 లో మొత్తం 16.74 ఎకరాల పట్టా భూమిని 2008లో తాము విడివిడిగా కోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. 2012-13 కాలంలోనే తమకి తహశీల్దార్ కార్యాలయం నుండి సబ్ డివిజన్ చేయబడిన పట్టాదారు పాసుపుస్తకాలు, 1-దీ,అడంగల్ ఆన్‌లైన్ పత్రాలు జారీ అయ్యాయి. రాఘవాపురం గ్రామానికి చెందిన కనుమూరు పిచ్చయ్య, బెల్లంకొండ అంకయ్య, ఇతర 17 మంది కలిసి, తమ సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమ అగ్రిమెంట్లు సృష్టించారు. వీటి ఆధారంగా అప్పటి సబ్ కలెక్టర్ గారికి అర్జీ పెట్టుకోగా సదరు వివాదాన్ని జాయింట్ కలెక్టర్ కోర్టులో తేల్చుకోవాలని సూచించారు. దీనిపై తాము కోర్టుకు వెళ్లగా సదరు భూమిపై తమకే పూర్తి హక్కులు ఉన్నాయని "భూ యజమాన్య డిక్లరేషన్" ఇచ్చింది. కోర్టు డిక్లరేషన్ ఇచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా నేటికీ రెవెన్యూ రికార్డులలో తమ పేర్లు పునరుద్ధరించబడలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. విశాఖపట్నం జిల్లా పద్మానాభంకు చెందిన సంజీవి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గతంలో విశాఖపట్నంలోని కంచరపాలెం ప్రాంతంలో నివసించేవారం. గత ప్రభుత్వం తమకి అనకాపల్లి మండలం కుంద్రం గ్రామంలో ఇంటి పట్టా (పట్టా నెం. ఊూ=ూ 1530027) మంజూరు చేసింది. అయితే ఆర్థిక ఇబ్బందులు, కూలి పనుల నిమిత్తం తమ కుటుంబం అనకాపల్లి వెళ్లలేకపోయింది. గత కొంతకాలంగా తన జీవనోపాధి కోసం పద్మనాభం మండలం, రెడ్డికంచం గ్రామానికి వచ్చి అక్కడే నివాసం ఉంటున్నాం. అనకాపల్లిలో ఇచ్చిన పట్టా భూమికి ఇక్కడి నుండి వెళ్లి రావడం సాధ్యం కాదని అక్కడ తమకు ఎటువంటి జీవనాధారం లేదు. కావునా తమయందు దయవుంచి అక్కడ ఇచ్చిన ఇంటి పట్టాను రద్దు చేసి ప్రస్తుతం తాను నివసిస్తున్న పద్మనాభం మండలంలోనే తమకు ఇంటి పట్టా లేదా గృహాన్ని మంజూరు చేయాలని కోరారు.

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం చందోలు గ్రామానికి చెందిన రత్న ప్రసాద్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఖాజిపాలెం గ్రామంలో 'రామ రైస్ మిల్లు'ను లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నాను. మిల్లులో అవసరమైన మెషిన్ కోసం హైదరాబాద్‌కు చెందిన 'ూ ఎంటర్‌ప్రైజెస్' యజమాని సయ్యద్ సులేమాన్ ను సంప్రదించాను. సదరు యజమాని మాటలు నమ్మి తేదీ 29-12-2023న రూ. 4,00,000 (నాలుగు లక్షల రూపాయలు) బ్యాంకు ఖాతా ద్వారా బదిలీ చేశాను. డబ్బులు తీసుకున్న తర్వాత మెషిన్ పంపకుండా సయ్యద్ సులేమాన్ కాలయాపన చేస్తూ వచ్చారు. తన డబ్బులు తిరిగి ఇవ్వమని కోరగా, సదరు వ్యక్తి నిరాకరించడమే కాకుండా తనను బెదిరిస్తున్నాడు. దీనిపై పోలీసు కేసు నమోదై నెలలు గడుస్తున్నా సయ్యద్ సులేమాన్ నుండి ఎటువంటి స్పందన లేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

టితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి మహా శోభాయాత్ర

ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి సందర్భంగా సత్యన్న సేన ఆధ్వర్యంలో మహా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు వైభవంగా జరిగింది. ఈ మహా శోభాయాత్ర పట్టణంలోని చౌడమ్మ గుడి, గాంధీ నగర్ ప్రాంతం నుంచి ప్రారంభమై కాలేజీ సర్కిల్ వరకు భక్తి, ఉత్సాహం, దేశభక్తి నినాదాల మధ్య ఘనంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో యువత, మహిళలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా



మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార ప్రముఖ వివేకానంద, వీహెచ్పీ విభాగ్ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో అపూర్వమైన యోధుడు, ధర్మ పరిరక్షకుడు, ప్రజా నాయకుడని పేర్కొన్నారు. చిన్న వయసులోనే స్వరాజ్య స్థాపన లక్ష్యంగా పెట్టుకుని అనేక కోటలను స్వాధీనం చేసుకొని శక్తివంతమైన సామ్రాజ్యానికి పునాది వేసిన మహానుభావుడని వివరించారు. శివాజీ మహారాజ్ నిర్మించిన కోటలు కేవలం రక్షణ కోటలు మాత్రమే కాకుండా స్వాతంత్ర్య సంకల్పానికి ప్రతీకలని చెప్పారు. శత్రువుల కంటే తక్కువ సైన్యం ఉన్నప్పటికీ ధైర్యం, తెలివైన వ్యూహాలతో అనేక యుద్ధాల్లో విజయాలు సాధించి శక్తివంతమైన శత్రువులను ఓడించిన గొప్ప యోధుడని తెలిపారు.ఆయన గెరిల్లా యుద్ధ విధానంతో శత్రువులపై ఆకస్మిక దాడులు చేసి విజయం సాధించిన యుద్ధనిపుణుడని చెప్పారు. మహిళలను అత్యంత గౌరవంతో చూడాలని తన సైన్యానికి కఠిన ఆదేశాలు ఇచ్చిన నాయకుడిగా, మత, కుల, వర్గ భేదాలు లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసిన పరిపాలకుడిగా ఆయన ప్రత్యేక స్థానం సంపాదించారని వివరించారు. శివాజీ మహారాజ్ జీవితం ధైర్యం, స్వాభిమానం, దేశభక్తి, ధర్మ పరిరక్షణకు నిలువెత్తు ఉదాహరణ అని పేర్కొంటూ, అలాంటి మహనీయుడి జయంతిని ఘనంగా జరుపుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ జయంతి వేడుకల ద్వారా యువతలో దేశభక్తి, స్వాభిమానం, ఐక్యత భావనలు మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, మహానాయకుడి ఆశయాలను తరతరాలకు చాటడం మనందరి కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాళ్ళు, ఆర్ఎస్ఎస్, వీహెచ్పీ, మండలాల అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా చేనేత స్టాళ్లను సందర్శించిన హోం మంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల స్టాళ్లను గురువారం హోం మంత్రి అనిత సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల చేనేత కళాకారుల నైపుణ్యానికి ప్రతిరూ పాలుగా నిలిచే ఉత్పత్తులు సందర్శకులను ఎంతో ఆకట్టుకుంటున్నాయని మంత్రి అనిత పేర్కొన్నారు. పొందూరు ఖాదీ, వెంకటగిరి, ధర్మవరం పట్టు చీరల నుండి మంగళగిరి, బందరు (మచిలీపట్నం) మరియు మాధవరం చేనేత వస్త్రాల వరకు అద్భుతమైన కలెక్షన్లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడం, మన నేతన్నల శ్రమకు తగిన గుర్తింపునివ్వడం మనందరి బాధ్యత అని మంత్రి అనిత పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం మరియు ఉత్పత్తుల ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ స్టాళ్లు బడ్జెట్ సమావేశాలకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

# రైస్ మిల్లుకు వెళ్తున్న రేషన్ బియ్యం లారీ పట్టివేత

### రూ.10.8 లక్షల విలువైన 30 టన్నుల బియ్యం

### రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో..

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ వద్ద ఎస్సై జి. నరేష్ పట్టుకున్నారు. 30 టన్నుల బియ్యాన్ని లారీలో తరలిస్తున్నారు. వాటిని పట్టుకుని ఆరా తీయగా రేషన్ బియ్యంగా వెల్లడయింది. విజయవాడ సమీపం నుంచి ఈ బియ్యాన్ని తీసుకొస్తున్నారు. ఈ బియ్యం విలువ సుమారు రూ. 10.8 లక్షలు ఉంటుంది. దీనిపై ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ ఆకుల శివకృష్ణ మణికంఠ ను అరెస్టు చేశారు.కాకినాడకు చెందిన కె.చంద్రశేఖర్‌కు చెందిన లారీ గా గుర్తించారు. అయితే ఈ బియ్యం కాకినాడ వెళుతున్నట్లు వారు చెబుతున్నారు. కాని కోస్తా జిల్లాలోనే రేషన్ బియ్యం కొనుగోలు కేంద్రంగా ఉన్న ఆలమూరు మండలం మోదుకూరు రైస్ మిల్లులకు ఈ బియ్యం వస్తున్నట్లు సమాచారం.ఈ బియ్యాన్ని మండపేట మండలం వేములపల్లి గౌడౌన్ లో దిగుమతి చేసి లారీని ఆలమూరు పోలీసు స్టేషన్ కు తరలిస్తామని మండల సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

# కాకినాడ నగర సుందరీ కరణకు చర్యలు చేపడుతున్నాం

## కమిషనర్ సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ సిటీ ని మరింత సుందరీకరణ చేసేందుకు సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం ఆయన శశికాంత్ నగర్, ఫ్రెండ్స్ కాలనీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీల్లో , చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, వంటి అంశాలపై అధికారులకు కమిషనర్ సత్యనారాయణ పలు సూచనలు చేశారు. నగర సుందరీకరణలో పారిశుద్ధ్యం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి కాలనీ శుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.అలాగే త్రాగునీటి సరఫరా నాణ్యతను ప్రజల సమక్షంలోనే పరీక్షించారు. నీటి నమూనాలను



పరిశీలించి, వాటి శుద్ధి స్థాయిని వివరిస్తూ కార్పొరేషన్ సరఫరా చేస్తున్న త్రాగునీరు పూర్తిగా సురక్షితమైందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అనుమానాలు లేకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొన్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను తదితరాలను సకాలంలో చెల్లించి కార్పొరేషన్‌కు సహకరించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అన్నారు.

ఈ పర్యటనలో భాగంగా ఆయా కాలనీల్లో ఉన్న పార్కులను కూడా కమిషనర్ సందర్శించారు. పార్కుల అభివృద్ధి, పచ్చదనం పెంపు, పిల్లల ఆట పరికరాల ఏర్పాటు వంటి అంశాలపై చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. కాలనీవాసులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం నగర పాలక సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రోడ్ల మరమ్మతులు తదితర అంశాలపై వినతులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, టిపిఎస్ రామ్మోహన్, డీఈలు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయకులు, శానిటేషన్ ఇన్స్పక్టర్ దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం.. శుభాకాంక్షలు

## తెలిపిన మంత్రి కొల్లు

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం అని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అన్నారు.రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రివర్యులు మాట్లాడుతూ మక్కా మసీదు నుంచి అధికారకంగా ప్రకటించిన సందర్భంగా గురువారం తెల్లవారుజామునుంచే ముస్లిం సోదరులు తమ కఠిన ఉపవాస దీక్షలను అత్యంత నిష్టతో మొదలుపెట్టారన్నారు.పవిత్ర ఉపవాస దీక్షలతో, ప్రత్యేక ప్రార్థనలతో, దైవభక్తితో సాగే రంజాన్ మాసంలో ఆధ్యాత్మికత, భక్తి భావన వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు.ఈ ఉపవాస దీక్షల సందర్భంగా ప్రజల మధ్య శాంతి సామరస్యాలు, సౌభ్రాతృత్వ భావనలు మరింత పెంపొందాలని ఆకాంక్షించారు.

# వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా:ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ మహా నగర పరిధిలో వయోవృద్ధుల రిక్రియేషన్ కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస ను కలిసి డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ను సంప్రదించి అనువైన స్థలాన్ని నిర్ధారించి డే కేర్ సెంటర్ కు తన పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పాటు సిఎస్ఆర్ ఫండ్స్ సమీకరించి ఏర్పాటు చేస్తానని హామీని ఇచ్చారు. ఆర్గనైజేషన్ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్, సభ్యులు భమిడి శివమూర్తి, ప్రసాద్ నాయుడు, ఎం వి వీరభద్ర స్వామి, పార్థసారథి , ఆచంట రామానాయుడు, అడబాల సత్యనారాయణ, రేలంగి బాపిరాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

## లాంఛనంగా ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

పిఠాపురం నియోజకవర్గంలో నేటి నుండి ప్రారంభమైన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కాకినాడలోని ఎంపీ క్యాంపు కార్యాలయం లో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) లాంఛనంగా గురువారం ప్రారంభించారు. పార్టీ విస్తరణ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం మరియు సిద్ధాంతాల పరిరక్షణ లక్ష్యంగా ఈ సభ్యత్వ డ్రైవ్ చేపట్టినట్లు ఎంపీ తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో శక్తి వంతమైన వ్యవస్థ నిర్మాణమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. యువత, మహిళలు, సామాజిక వర్గాల ప్రతినిధులు అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకుని ఉద్యమాత్మక రాజకీయాలకు బలాన్ని చేకూర్చాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎంపీ,జనసేన పార్టీ నాయకురాలు బుర్రా దివ్య రాజ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ, సంఘటిత క్రమశిక్షణపై చర్చించారు.





# పెండింగ్ సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు

## రాజమహేంద్రవరం మహిళా ప్రత్యేక కారాగారాన్ని సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయ మూర్తి గంధం సునీత, కలెక్టర్ కీర్తి చేకూరి. జిల్లా ఎస్ పి డి. నరసింహ కిషోర్

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాజమండ్రి సెంట్రల్ జైలు, మహిళా ప్రత్యేక కారాగారాన్ని సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ తదితరులుగురువారం సాయంత్రం బోర్డ్ ఆఫ్ విజిటర్స్ బృందం రాజమండ్రి సెంట్రల్ జైలు మరియు మహిళా ప్రత్యేక కారాగారాన్ని సందర్శించింది. తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మరియు ఇతర జిల్లా స్థాయి శాఖాధికారులు పాల్గొన్నారు. అధికారులు ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, యోగక్షేమాలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.సందర్శన సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న భోజన వసతులు, బ్యారకుల పరిస్థితి, పరిశుభ్రత, జైలు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి కల్పన పరిశ్రమలు, బేకరీ విభాగం, జైలు కిచెన్, లైబ్రరీ, ఖైదీల స్కూల్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టర్ కీర్తి చేకూరి స్వయంగా ఖైదీల భోజనాన్ని రుచి చూసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. జైలు కిచెన్ పరిశుభ్రత, ఆహార నాణ్యత, బ్యారకుల నిర్వహణ, హాస్పిటల్ సేవలపై బృందం ప్రశంసలు వ్యక్తం చేసింది. ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుతున్న విధానం, బెయిల్స్ మంజూరు పరిస్థితి, షూరిటీ లేని ఖైదీలకు వ్యక్తిగత బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి మార్గదర్శకాలు ఇచ్చారు.ఖైదీలను కుల వివక్ష ఆధారంగా పనులు చేయిస్తున్నారా అనే అంశంపై విచారించగా, అలాంటి పరిస్థితులు లేవని ఖైదీలు తెలిపారు. జైలు ప్రాంగణంలోని పచ్చదనం, పరిశుభ్రత, క్రమశిక్షణ పట్ల బోర్డు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. మహిళా ప్రత్యేక కారాగార పర్యవేక్షణాధికారిణి వసంత కుమారి మరియు సిబ్బంది సమన్వయంతో జైలు సమర్థవంతంగా నిర్వహించబడుతోందని ప్రశంసించారు. పరిశుభ్రతకు సంబంధించిన జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. పి. భావన (చీఫ్ మెడికల్ ఆఫీసర్), బి. దిలీప్ కుమార్ (డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్), ఎం.డి. ఘుజుద్దీన్ (జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్), కె. రాబర్ట్ పాల్ (జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్), డా. ఇందిరా భారతి రాయ్ (మెడికల్ ఆఫీసర్), కారు సుభాషిణి (డిప్యూటీ జైలర్), బి. నాగమణి (డిప్యూటీ జైలర్) తదితరులు పాల్గొన్నారు.





# ప్రాథమిక స్థాయిలోనే ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, లెక్కలు రావాలి

## తరగతి గదిలో పిల్లలతో కలెక్టర్ గ్రేడింగ్ విధానంపై ప్రత్యేక దృష్టి


### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

విద్యార్థులు పునాది దశలోనే ప్రాథమిక అంశాలను బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (జి.ఎఫ్.ఎల్.ఎన్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరం కంబాలపేటలోని చున్నీలాల్ జాజూ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యాశాఖ అధికారులతో కలిసి జి.ఎఫ్.ఎల్.ఎన్ అమలు తీరును పరిశీలించారు. వందశాతం మంది పిల్లలకు ప్రాథమిక దశలోనే తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం, గణితంలో చిన్నపాటి లెక్కలు చేయడం వంటి బేసిక్స్ తప్పనిసరిగా రావాలని స్పష్టం చేశారు. 1వ తరగతి మరియు 5వ తరగతి విద్యార్థుల అభ్యాస స్థాయిని ప్రత్యక్షంగా పరీక్షించారు. ఒక విద్యార్థిని చక్కగా రైమ్ చదవడంతో అభినందించారు. లీప్ యాప్‌ను స్వయంగా ఓపెన్ చేసి విద్యార్థుల ప్రగతిని పరిశీలించడంతో పాటు, పాఠ్యపుస్తకంలోని పదాలతో పాటు మొబైల్‌లో తెరిచిన ఇతర పదాలను కూడా చదివించి వారి స్పందనను అంచనా వేశారు. విద్యార్థుల ప్రతిభపై సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో ఇద్దరు విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు ఆర్థికంగా బలహీనులని ప్రధానోపాధ్యాయులు గోపి అప్పారావు తెలియజేయగా, తక్షణమే స్పందించి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కి ఫోన్ చేసి అవసరమైన వైద్య సహాయం అందించాలంటూ ఆదేశించారు. గ్రేడింగ్ విధానం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థుల వ్యక్తిగత పురోగతిని ఆధారంగా తీసుకుని అంచనాలు చేయాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (జి.ఎఫ్.ఎల్.ఎన్) కార్యక్రమం ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులలో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం మరియు గణితంలో ప్రాథమిక లెక్కలు చేయగల సామర్థ్యాన్ని నిర్ధారించడం ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు పునాది దశలోనే భాషా నైపుణ్యాలు మరియు సంఖ్యాజ్ఞానం బలోపేతం చేసుకునేలా ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌లు, దినచర్యా ఆధారిత బోధన విధానాలు, లెర్నింగ్ అవుట్‌కమ్‌ల ఆధారిత అంచనాలు అమలు చేస్తారు. ప్రతి విద్యార్థి కనీస అభ్యాస ప్రమాణాలను తప్పనిసరిగా సాధించేలా నిరంతర మూల్యాంకనం, రిమీడియల్ టీచింగ్, సాంకేతిక వనరుల వినియోగం ద్వారా అభ్యాస లోటును తగ్గించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు మాట్లాడుతూ 1-2 తరగతులు మరియు 3-5 తరగతుల విద్యార్థులకు వేర్వేరు యాక్షన్ ప్లాన్‌లు రూపొందించి డిసెంబర్ 8 నుండి మార్చి 24 వరకు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఎస్. సుభాషిణి, గౌరీ శంకరరావు, అర్బన్ రేంజ్ డీఐబీ దిలీప్ కుమార్, ప్రధానోపాధ్యాయులు గోపి అప్పారావు, ఉపాధ్యాయులు వి. మౌళిక, ఎస్. సోమశేఖర్, సి.హెచ్.ఎల్.ఎన్. పద్మావతి, కె. వనజాక్షి, ఎ. ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యమే ప్రజలకు కష్టాలు



## అసెంబ్లీ సమావేశంలో ప్రజా సమస్యలను లేవనెత్తిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

అసెంబ్లీ సమావేశంలో గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి వలన ఏర్పడిన సమస్యలను లేవనెత్తాలని ప్రజలు తన కూటమి నాయకుల తలుపు తడుతున్నారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు.

గురువారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో కాకినాడ రూరల్, కాకినాడ సిటీ పరిధిలో గత ప్రభుత్వ కాలంలో డ్రైనేజీలపై జరిగిన కబ్జాలు మరియు అక్రమ నిర్మాణాల కారణంగా వాకలపూడి, వలసపాకల, రమణయ్యపేట, తిమ్మాపురం గ్రామాలు, అదేవిదంగా గోడారిగుంట, పల్లంరాజు నగర్ ప్రాంతాలు వరద ముంపుకు గురవుతున్నాయని ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ ప్రస్తావించారు.

ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సభాధ్యక్షులను కోరారు. నాలుగున్నర కిలోమీటర్ల పొడవున్న ఈ కెనాల్ ను అవుట్ లెట్ గా వాడాలన్న విషయాన్ని ప్రస్తావించారు గత ప్రభుత్వంలో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ఫైల్





కాకినాడ కలెక్టరేట్ ఎక్కడ వెతికిన కనిపించడం లేదని దీనిపై విచారణ జరిపి తగులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
శుక్రవారం 20, ఫిబ్రవరి 2026

# డ్రగ్స్ వద్దు బ్రో..దేశాన్ని ప్రేమించేవారు డ్రగ్స్‌ను ముట్టుకోరు

## అమలాపురంలో అంగన్వాడి టీచర్లకు ఈగల్ టీం అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు ఉండి ఆరోగ్యవంతమైన సమాజాన్నినిర్మించాలని బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈగల్ టీం కాకినాడ జిల్లా ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు, అమలాపురం సిడిపిఓ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడి టీచర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కోవిడ్ కంటే ప్రమాదకరం.. కోవిడ్ సోకిన వారు చికిత్సతో కోలుకుంటారు కానీ మరియు గంజాయికి బానిస అయిన వారు సాధారణ స్థితికి రావడం చాలా కష్టం మత్తు పదార్థాల వినియోగం దేశద్రోహంతో సమానం అని సిఐహెచ్చరించారు. కుటుంబాల విచ్ఛినం.. డ్రగ్స్ వల్ల తమ భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా తల్లితండ్రుల పరువు తీస్తూ ఆర్థికంగా సామాజికంగా దిగజారుస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల అప్రమత్తత.. పిల్లలు కాలేజీ నుండి ఇంటికి వచ్చే సమయం వారి స్నేహితులు లేట్ నైట్ పార్టీల పట్ల తల్లి తండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. కఠిన శిక్షలు.. గంజాయి నేరాల్లో పట్టుబడితే 10 నుండి 20,ఏళ్ల కఠిన కారాగార శిక్ష పడు తుందని భవిష్యత్తులో ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలు రావు అని స్పష్టం చేశారు. అంగన్వాడి టీచర్ల పాత్ర.. అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు ప్రజలకు చేరువగా ఉంటారని గ్రామాల్లో గంజాయి రవాణా లేదా విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలియచేయాలని కోరారు, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతా యని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా ద్వారా ప్రచారం.. ప్రజలు ఈగల్ ఆంధ్ర ప్రదేశ్ సామాజిక మాధ్యమాలను అనుసరించాలని కోరారు. గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ మరియు డ్రగ్స్ రహిత భారతాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ముగించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం పి సిడిపిఓ సూపర్వైజర్లు అమలాపురం అల్లవరం అంగన్వాడీ టీచర్లు మరియు ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

జిల్లాలో ఈ నెల 21న ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రభావవంతంగా పటిష్టమైన రీతిలో నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈ నెల 21 వతేదీన జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల "జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్" అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు.స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సంబంధించి ముందు రోజు శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం, మైక్ అనౌన్స్మెంట్లు ద్వారా ప్రచారం చేయించి, శనివారం రోజున జరిగే కార్యక్రమాల, ప్రదేశాల వివరాలు ప్రజలందరూ అందరికీ తెలిసేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో శుభ్రపరచడం చేయాలని, వేస్టుకు సంబంధించిన వస్తువులను సేకరించి ఒక చోట ఉంచాలన్నారు. అన్ని మేజర్ మరియు హెడ్ క్వార్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలు, సంస్థలు మరియు ప్రజల నుండి వేస్టును సేకరించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, సంస్థలు ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో చైతన్యంతో పాల్గొని ప్రజా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. వ్యర్థాల నియంత్రణపై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు, మానవహారాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ఫిబ్రవరి నెల థీమ్ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలన్నారు. కాలుష్యాల కారణంగా దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కృషిలో ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యలను చేయాలని కోరారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల ద్వారా నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలు, వీడియోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోండి - ప్రభుత్వ రాయితీలు పొందండి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల రైతులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకుని 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని మండల వ్యవసాయాధికారి జె. భవాని తెలిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే ఈ గుర్తింపు సంఖ్య అవసరమని స్పష్టం చేశారు. పిఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ, పంట భీమా, పరికరాలపై రాయితీలు, పంట నష్టపరిహారం వంటి పథకాలు అందాలంటే నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులు సమీప రైతు సేవా కేంద్రంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. మల్లిబోయినపల్లి గ్రామంలో నిర్వహించిన నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో పార్టీ బలోపేతం, మండల వారిగా యువ మోర్చా కార్యకలాపాల విస్తరణ

**జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ**



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

జిల్లా స్థాయి మండల పర్యటనలో భాగంగా జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పత్స గోపాల కృష్ణ పాలకొల్లు విచ్చేశారు.జిల్లాలో పార్టీ బలోపేతం, మండల వారిగా యువ మోర్చా కార్యకలాపాల విస్తరణ,రాబోయే కార్యక్రమాల రూపకల్పన తదితర అంశాలపై పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన ఆయన నివాసం లో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువ మోర్చా అధ్యక్షుడు గా పులఖండం కీర్తి చంద్,ప్రధాన కార్యదర్శులు గా రౌతు దుర్గ సాయికుమార్, పరటాలా సతీష్ లను నియమించారు. అనంతరం జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉన్నమట్ల కబర్ధి,అల్లూరి పద్మవర్మ,జక్కంపూడి కుమార్,చెరుకూరి శ్రీనివాస్,కొల్లి నరసింహమూర్తి,నాళం బాబీ, బోడ కనకరాజు,గవర పవన్ నాయుడు, వేరుకొండ దుర్గాప్రసాద్, బైల శ్రీధర్,కోరాడ సూరిబాబు,వెంపటపు సతీష్,మీసాల చక్రి తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ యందు చత్రపతి శివాజీ 397 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ సంగినీడి వెంకట రంగారావు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ధైర్యము సాహసి . దేశ గౌరవాన్ని కాపాడేందుకు ఆయన చూపిన పరాక్రమము యుగయుగాలపాటు ప్రేరణ గా నిలుస్తుందని ప్రజల సంక్షేమాన్ని రాజ్య ధర్మంగా భావించిన ఆదర్శ పాలకుడు అని . రాజ్య పరిపాలనలో న్యాయము. సమానత్వం. మహిళలకు గౌరవం. సైనిక శక్తి . ఆయన నిర్మించిన స్వరాజ్యం భారతదేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యయమని చెప్పారు ఛత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్ (స్వయం పాలన) కోసం పోరాటాన్ని రగిలించి 'గెరిల్లా యుద్ధ మార్గదర్శకుడు' అనే బిరుదును సంపాదించాడు. కోటలను నిర్మించడంలో ప్రసిద్ధి చెందిన ఆయన, విభజించబడిన భూమిలో మత సహనానికి ప్రసిద్ధి చెందిన రాజ్యాన్ని స్థాపించారు. ఆయన శక్తివంతమైన నావికాదళం విదేశీ ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ ఆయన సముద్ర సరిహద్దులను భద్రపరిచింది. ప్రతి సంవత్సరం ఆయన జన్మదినోత్సవం సందర్భంగా జరుపుకునే ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఆయన శాశ్వత వారసత్వాన్ని జరుపుకుంటుంది. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతర విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేయడమైనది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. ఉపాధ్యాయులు. జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. లీల కుమారి. రోజా. కోటిపల్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు

# ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టండి రైతులను ఆదుకోండి - సీపీఐ



ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

పెద్దవాగు ప్రాజెక్ట్ తెగిపోవడం వలన సకాలంలో నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ 2024లో వచ్చిన అధిక వర్షాలు కారణంగా ప్రాజెక్ట్ తెగ్గిపోవడం ఆపై దాన్ని మరమ్మత్తులు చేపట్టకపోవడం వలన విలీన మండలాల్లోని రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలో 30శాతం, ఆంధ్ర రాష్ట్రంలో 70 శాతం రైతులకు ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగటంతోనే ప్రాజెక్టు మరమ్మత్తులు పూర్తవుతాయన్నారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. పంట చివరి దశలో నీరు అందక రైతులు నష్టపోతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించాలన్నారు. అనంతరం పెద్ద వాగు ప్రాజెక్టు వలన మండలంలో సాగునీరు తాగు నీరు అందక పడుతున్న ఇబ్బందులు తెలియజేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము, సిపిఐ నాయకులు కారం ధారయ్య, తొర్లపాటి బాబు, సన్నేపల్లి సాయిబాబు, పిట్టా ప్రసాద్, రమాదేవి, బంధం నాగేశ్వరావు, కురిమెల్ల వెంకటేశ్వర్లు కరటం వెంకటేశ్వరరావు కాకా ముత్యాలరావు మచ్చ చంద్రావు సోడే సత్తిబాబు గంగరాజు మహేష్ సోడే సీతారాముడు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చత్రపతి శివాజీ వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

స్థానిక విద్యా రోహిణి డిజిటల్ స్కూల్ నందు శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. పాఠశాల ప్రిన్సిపాల్ కొండేపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ భారతమాత ముద్దు బిడ్డ చత్రపతి శివాజీ 1630 ఫిబ్రవరి 19వ తేదీన జన్మించినట్లు చెప్పారు. శివాజీ తన 14 సంవత్సరాల వయసులోనే ఈ దేశాన్ని విదేశీ శక్తుల నుంచి కాపాడడం కోసం తన యొక్క సంపూర్ణ జీవితాన్ని దేశానికి అంకితం చేశారని చెప్పారు. చత్రపతి శివాజీ మహారాజ్ ను దేశభక్తునిగా, మహావీరునిగా తీర్చిదిద్దడంలో ఆయన తల్లి జిజియా భాయి పాత్ర అసామాన్యమైనదన్నారు. శివాజీ లాంటి మహావీరుడు అఖండ హైందవ సామ్రాజ్యాన్ని ప్రతిష్టించడం, అది ఈనాడు దేశం యొక్క సగర్వంగా తలుచుకునే చరిత్రకి పునాది అయ్యిందన్నారు. ప్రతి ఇంటిలో ఒక చత్రపతి శివాజీ జన్మించాలని, వీరుల యొక్క పురిటిటిగడ్డ భరతభూమి రుణం తీర్చుకుంటూ భరతమాత సేవలో ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించే నవ సమాజ నిర్మాణాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి, మాతృభక్తి కలిగి ఉండాలని, స్త్రీ మూర్తులు అందరూ జిజియా మాతను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## గొల్లపాలెంలో కొనసాగిన సహకార ఉద్యోగుల సమ్మె!

**తెరుచుకోని సొసైటీలు.**




ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జేఏసీ పిలుపుమేరకు గొల్లపాలెం బ్రాంచ్ నందు సహకార సంఘాల ఉద్యోగుల ఆందోళన కార్యక్రమం చేపట్టారు . ఈమేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సహకార ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం కూడా కొన సాగడంతో నాల్గవ రోజుకు చేరింది.దీంతో గొల్లపాలెం సహకార బ్యాంకు పరిధిలో సహకారం సంఘాల ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొన్న సందర్భంగా ఆయా సొసైటీలు మూత పడ్డాయి. సహకార ఉద్యోగులు, సిబ్బంది సీఈఓ లు గొల్లపాలెం బ్రాంచి ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలియజేసి రిలే దీక్ష చేపట్టారు. సహకార శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల తమ న్యాయ పరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్, సహకార శాఖ మంత్రి సహకార ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు స్పందించాలని ఈశమసందర్భంగా తమ నిరసన వ్యక్తం చేశారు.కాజులూరు మండల పరిధిలో అన్ని సొసైటీలు స్వచ్ఛందంగా మూసివేసి బందు పాటించారు. ఈ కార్యక్రమంలోయూనియన్ డైరెక్టర్ జి .అప్పలరాజు సంఘ సీఈఓ లు వి.వెంకటసుబ్బారావు,సి హెచ్. మూలరెడ్డి, కొండమూరి వెంకటనరేష్, జి. శ్రీరాములు, వి. శ్రీరామచంద్రరావు, కె. త్రిమూర్తులు, కె. వెంకటేశ్వరావు,పి. శ్రీనివాస్, సి హెచ్. స్వాతికుమార్,సంఘ సిబ్బంది. రామనాయుడు, శ్రీను, కాశీ, సిద్దు, సతీష్, సురేష్, మణికంఠ, కుమారి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, శ్రీనివాస్, కొండ, తదితరులు పాల్గొన్నారు.

## వాగులో మునిగి వ్యక్తి మృతి

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



వాగులో స్నానానికి దిగి, ప్రమాదవశాత్తు మునిగిపోవడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని దండిపూడి వద్ద బయనేరు వాగు దేవరగుండంలో గుర్తు తెలియని వ్యక్తి మునిగి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం మృతుడు బుధవారం వాగులో ప్రమాదకరమైన చోట స్నానానికి దిగి, ప్రమాదవశాత్తు మృతి చెంది ఉంటాడని చెబుతున్నారు. గురువారం ఉదయం మృతదేహం నీటిపై తేలడంతో గ్రామస్తులు బుట్టాయగూడెం పోలీసులకు సమాచారం అందించారు. బుట్టాయగూడెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతునిదిగా భావిస్తున్న స్కూటీనెం. ఎ పి 40 హెచ్, ఇ 3292 సంఘటన స్థలంలో కనుగొ న్నారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెదపాడు లో నల్ల బ్యాడ్జీలు ధరించి వీఆర్వోలు నిరసన.



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా ఏలూరు డివిజన్ పెదపాడు మండలంలో నాల్గవ రోజు తహశీల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి భోజన విరామం సమయములో నిరసయ కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమం లో ఏలూరు జిల్లా అధ్యక్షులు సాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఓ లపై అధిక పని భారం మోపిందని, సెలవులు సమయంలో కూడా వీఆర్వోలు విధులు నిర్వహించడం తో తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని అన్నారు.ప్రభుత్వం విఆర్ఓ ల న్యాయమైన కోరికలను తీర్చి తక్షణం సమస్య పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యకులు ఎన్.నటరాజన్ దాసు.మండలములో వి.ఆర్. ఓ లు, సర్వేరుల సంఘం మండల అధ్యక్షులు బి.హేమత్ కుమార్,మండలం లోని సర్వేరులు,మండలం లోని వి.ఆర్. ఏ లు సదరు నిరసన కార్యక్రమం లో పాల్గొనటం జరిగినది.

## మోటార్ సైకిల్ నడిపేవారు హెల్మెట్ ధరించాలి

**ఎస్సై క్రాంతి కుమార్**




ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. హైవే మీద ప్రయాణం చేసేటప్పుడు కుటుంబ సభ్యులతో వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ హెల్మెట్ ధరించడం వల్ల కలిగే దుష్పరిమాణాలు, ఫలితాలను వివరించారు. జంగారెడ్డిగూడెం హైదరాబాద్ హైవే మీద పలువురు వ్యక్తులను హెల్మెట్ కొనుగోలు చేయించి ధరింపజేశారు. హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలని ఆయన కోరారు. హైవే మీద జరిగే ప్రమాదాలు అతివేగం, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం చేతనే అనేక ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు ప్రాంతాలలో అవగాహన ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు.

## ఉపాధ్యాయ నేత మొడియంకు ఘన నివాళులు..



**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.**

మండలంలోని మెట్టగూడెంకు చెందిన ఉపాధ్యాయుల సంఘ నేత మొడియం గంగరాజు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా మెట్టగూడెంలోని గంగరాజు మాస్టారు స్వగృహంలో గురువారం జరిగిన దశదిన కర్మలకు రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు హాజరై, గంగరాజు చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. బొరగం శ్రీనివాసులు వెంట ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు,పరిమి రాంబాబు, కొనే శ్రీను,సాధనల బూసిబాబు, బచ్చుల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గాంగేశ్వర్ ఆలయ వద్ద మహా అన్న సమారాధన



**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఉన్న అతి పురాతనమైన శివాలయం వద్ద గత కొద్ది రోజులుగా శివరాత్రి మహోత్సవాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మాక వీర వసంతరావు చెప్పారు. తిరునాళ్ల అనంతరం ఈరోజు శ్రీ గంగా పార్వతీ సమేత గాంగేశ్వర స్వామి ఆలయమునందు మహా అన్న సమారాధన నిర్వహించారు. వందలాదిమందిగా భక్తులు వచ్చి అన్న సమారాధనను కార్యక్రమంలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అసౌకర్యాలు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి మహిళలకు పురుషులకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతిలో మహా అన్న సమారాధన చేశారు.వచ్చిన భక్తులందరూ కూడా ముందుగా శివాలయంలోని శివుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకుని మహా అన్న సమారాధనలో పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించండి
### - ఎస్సై రమేష్



**ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు**

రహదారి భద్రత నియమాలు పాటించి, ప్రమాదాలను నివారించాలని చింతూరు ఎస్సై రమేష్ ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ మేరకు చింతూరు పోలీస్ స్టేషన్ ఎదుట వాహన యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే పట్టుపడితే జైలు కి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అలాగే లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం చట్టరీత్య నేరమన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని కోరారు. 18 సంవత్సరాలు లోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు, ఫోర్ నాలుగు చక్రాల బళ్ళు ఇచ్చుట చట్టరీత్య నేరమని అలా ఇస్తే తల్లిదండ్రులే శిక్ష అర్హులవుతారు అన్నారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదన్నారు. ఆటో, జీపు మరే ఇతర వాహనాల్లోనైనా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ఘాట్ రోడ్ లో మలుపుల వద్ద నెమ్మదిగా వెళుతూ హారన్ మోగించి నడిపించాలని తెలిపారు. వాహనాలు అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురికా వద్దని ఉద్బోధ చేశారు. సిగ్నల్ లైట్లను గమనించి డ్రైవ్ చేయాలన్నారు. ఈ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని లేనిచో కేసులు తప్పవని సున్ని సితంగా హెచ్చరించారు

## పిఠాపురంలో జనసేన సభ్యత్వ నమోదు కు శ్రీకారం
### -జనసేన సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ : తంగెళ్ల

**ప్రజాభూమి బ్యూరో-కాకినాడ**



పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కాకినాడలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పార్టీ విస్తరణ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం మరియు సిద్ధాంతాల పరిరక్షణ లక్ష్యంగా ఈ సభ్యత్వ డ్రైవ్ చేపట్టినట్లు ఎంపీ తంగెళ్ల తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో శక్తివంతమైన వ్యవస్థ నిర్మాణమే లక్ష్యమని స్పష్టం చేశారు. యువత, మహిళలు, సామాజిక వర్గాల ప్రతినిధు లు అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకుని ఉద్యమాత్మక రాజకీయాలకు బలాన్ని చేకూర్చాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎంపీ జనసేన పార్టీ నాయకురాలు బుర్రా దివ్య రాజ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ, సంఘటిత క్రమశిక్షణపై చర్చించారు.

# చేనేత వస్త్రాలను ప్రోత్సహించవలసిన బాధ్యత అందరిపై ఉంది
## పోలవరం శాసనసభ్యులు బాలరాజు



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర దుకాణ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో చేనేత కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర దుకాణ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగం మన సంప్రదాయం, సంస్కృతి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభమని తెలిపారు. చేనేత కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు రావాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి ఆర్థిక భరోసా కల్పిస్తాయని అన్నారు.చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా కళాకారుల జీవనోపాధి మెరుగుపడటమే కాకుండా, మన సాంప్రదాయ వృత్తులు సజీవంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు స్వయంగా చేనేత వస్త్రాలను వినియోగించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలో ఇలాంటి దుకాణాల ఏర్పాటు ద్వారా ప్రజల్లో చేనేతపై మరింత అవగాహన పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఏఐటియుసిలో చేరిన.... 42 మంది ఆటో డ్రైవర్లు

**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**



మండలంలోని 42 మంది ఆటో డ్రైవర్లు గురువారం ఏఐటీయూసీలు చేరారు. గతంలో సిఐటియులో ఉన్నవారు నూతనంగా ఏఐటీయూసీ అనుబంధంగా అమరావతి ఆటో యూనియన్ ను భూదేవిపేటలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూదేవిపేటలో ఏర్పాటు చేసిన అమరావతి ఆటో యూనియన్ షెల్టర్ను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తొర్లపాటి బాబు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటియుసి జిల్లా నాయకులు కారం ధారయ్యలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన ఏఐటీయూసీ స్థూపాన్ని, పతాకాన్ని ఏ ఐ టి యు సి రాష్ట్ర నాయకులు బండి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా కే రమేష్, ఎస్.కె.పాష అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులకు ఏఐటీయూసి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన అమరావతి ఆటో యూనియన్ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆ యూనియన్ నుండి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని సూచించారు. కార్మిక సమస్యలపై ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లకు పలు సూచనలు చేశారు. చట్ట వ్యతిరేక పనులు చేపట్టవద్దన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం రవాణాసదుపాయం అందించడం ఎంతో సంతోషకరమైన విషయం అని అదే తరుణంలో భద్రత కూడా చాలా ముఖ్యమన్నారు. అధిక జనాభాతో ప్రయాణించవద్దని వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ నూతన ఆటో యూనియన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ షెల్టర్ వద్ద ప్రతిరోజు మంచినీటి సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం అమరావతి ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 21 మందితో ఏర్పడిన ఆ కమిటీ నుండి అధ్యక్షుడిగా కమ్మచిచ్చు రమేష్, ఉపాధ్యక్షుడిగా ఎస్ కే పాషా, కార్యదర్శి పర్సిక బజారు, సహాయ కార్యదర్శి బంధం చంటి, కోశాధికారి కాకాని శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో వారి అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, తొర్లకుంట హనుమంత్, రమాదేవి,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్‌జీఎస్ నిధులతో ఆగిరిపల్లిలో 20 రహదారులు
## మంత్రి కొలుసు పార్థసారథికి గ్రామస్తుల కృతజ్ఞతలు

**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



మంత్రి కొలుసు పార్థసారథి కృషితో ఎన్ఆర్‌జీఎస్ నిధుల కింద ఆగిరిపల్లి గ్రామంలో మొత్తం 20 రహదారులు మంజూరు కాగా, వాటి అంచనా వ్యయం రూ.148.30 లక్షలు అని పి.ఆర్.ఏ.ఈ వాసుదేవరావు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, మంజూరైన పనులు దశల వారీగా చేపట్టబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈ క్రమంలో గురువారం యాదవుల బజారులో మూడు సిమెంట్ రహదారుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ మూడు రహదారుల మొత్తం వ్యయం రూ.30.30 లక్షలు కాగా, 593 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పుతో నిర్మించబడనున్నట్లు వివరించారు. రహదారుల నిర్మాణంతో ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు.ప్రారంభ కార్యక్రమంలో ఇంజినీరింగ్ సహాయకులు దుర్గాప్రసాద్, శంకర్ బాబు,సర్పంచ్ లక్ష్మీ విక్టర్ బాబు, పంచాయతీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నందుకు మంత్రి కొలుసు పార్థసారథికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ సమగ్ర అభివృద్ధి దిశగా మరిన్ని పనులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో లింగంపర్తి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

ఏలేశ్వరం మండలం లింగంపర్తి జెడ్ పి హైస్కూల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలు మేరకు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షలకు విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వరుపుల వెంకటేశ్వరరావు. ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు. వడ్డీ నాగ దుర్గ ఎండిఓ వర్మ. ఎంఈఓ అబ్బాయి. హై స్కూల్ సిబ్బంది. పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



గతంలో ఎన్నడూలేని విధంగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతోన్న బాధితులం దర్నీ పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇది కూటమి ప్రభుత్వ ప్రజారంజక పాలనకు గీటురాయి వంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడ్తోన్న 30 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 16లక్షల 8వేల 10 రూపాయల విలువైన చెక్కులను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పంపిణీ చేశారు. వారికి భరోసా కల్పించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మీడియాతో మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పరంపర కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకూ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 505 మంది బాధితులకు సుమారు 4కోట్ల, 69లక్షల, 59వేల 441 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసి, వారికి భరోసా కల్పించామన్నారు. ఇన్నేళ్ళలో నియోజకవర్గంలో ఇన్ని కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన దాఖలాలే లేవన్న ఆయన, ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు సదాలోచనకు దర్పణమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్రమంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే చంటి, ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ, వారితో సత్సంబంధాలు కొనసాగిస్తూ వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. కార్యక్రమంలో ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, మాజీ డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, పలువురు క్లస్టర్ ఇంచార్జిలు ,డివిజన్ ఇన్చార్జులు, పాల్గొన్నారు.

## భారత మాత ముద్దు బిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి తాళ్లపూడి బస్టాండ్ వద్ద గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత దేశం పై దండెత్తి, దేశాన్ని ఆక్రమించిన మొఘలను ధీటుగా ఎదుర్కొన్న భారత మాత ముద్దు బిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్. స్త్రీ మూర్తులను అపారంగా గౌరవిస్తూ, పరాయి మతస్తుల పట్ల గౌరవంగా ఉంటూ దేశ రక్షణ కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఛత్రపతి శివాజీ స్ఫూర్తిదాయక పోరాటం చేసి, అదే పోరాటాన్ని తన వారసులలైన యావత్తు భారతీయులకు వారసత్వంగా అందించారని అన్నారు. మన దేశంలోనే పుట్టి ఇక్కడ గాలి, నీరు, ప్రభుత్వ పథకాలను అనుభవిస్తున్న కొంత మంది.. పరాయి దేశాలను ప్రేమిస్తూ, పుట్టిన దేశానికి ద్రోహం చేస్తూ, దేశ ఐక్యతకు ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నారని. అది సబబు కాదని అలాంటివారు తీరు మార్చుకుని, పుట్టిన దేశం పట్ల అమ్మలాంటి ప్రేమను భక్తిని కలిగి ఉండాలని ఈ కార్యక్రమంలో ఇందుగుల రామకృష్ణ, కడలి కిరణ్, కేపీ, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీకి ఘన నివాళులు
### -కాకినాడ బిజెపి పూర్వ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

భారత దేశ చరిత్రలో హిందూ సామ్రాట్ గా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం ఏలేశ్వరం మండలం సిరిపురం లో బీజేపీ కాకినాడ జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ ఛత్రపతి చిత్ర పటానికి పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొఘలులను గడగడలాడించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప మహనీయుడని,1630 లో మహారాష్ట్రలో జన్మించిన శివాజీకి చిన్ననాటి నుండి తల్లి జీజాబాయి రామాయణ,మహాభారత గాథలను తెలిపి, యుద్ధ నైపుణ్యాలను నేర్పించిందని,దేశ భక్తి, పోరాట పటిమతో తక్కువ సైన్యంతో పెద్ద శత్రువులను జయించిన విజేయుడని తెలిపారు. నేటితరం యువత ఛత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకుని ఆయన ఆదర్శాలను,ధైర్య సాహసాలను స్మరించుకోవాలని శ్రీనివాస్ కోరారు.

## అడవి లో ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బంది.

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోని దర్భ లంక గ్రామంలోని ముచ్చిక లక్ష్మి వైఫ్ ఆఫ్ రాముడు అనే మహిళకు పురిటి నొప్పులు రావడం తో 108 కి ఫోన్ చెయ్యగా విఆర్ పురం 108 సిబ్బంది హుటా హుటైన సుమారుగా 15 కిలోమీటర్లు దూరం రోడ్డు మార్గం లేని అడవిలో ఉన్న ఆ గ్రామానికి వెళ్ళేరు. అక్కడి నుండి లక్ష్మి ఇంటికి దారి లేకపోవడం తో సుమారు 3 కిలోమీటర్లు కాలి నడకకన లక్ష్మి ఇంటికి చేరుకొని ఆమెను జెట్టి మీద అంబులెన్స్ వరకు నడక దారిలో మోసుకొని వచ్చేరు.